24-11Pg1exHMNWJQE.qxd:24-11Pg1exHMNWJQE.qxd 01/01/01 10:52 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

26న 'మహా' సిఎం ప్రమాణ స్వీకారం 9

15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా 11

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 296 పేజీలు: 12 వెల: 8.00

# ఎవరిది వారికే

## అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

వయనాడ్‌లో 4.08 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు



**వాయనాడు, నవంబరు 23:** ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించి అరంగేట్రంలోనే అపూర్వ విజయం సాధించి ప్రియాంక గాంధీ వాద్రా పార్లమెంటులోకి అడుగుపెడుతున్నారు. గాంధీనెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసి ఘనవిజయం సాధించారు. నానమ్మ ఇందిరాగాంధీ పోలికలతో నేత చీరల్లోప్రచారకర్తగా ప్రారంభించిన ఆమె రాజకీయ ప్రయాణం >>2



## ఏక్‌హైతో సేఫ్‌హై

అదే ఇపుడు దేశంలో మహామంత్రం

బిజెపి నేతల సంబురాల సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 23:** దేశవ్యాప్తంగా ఇపుడు మహామంత్రంగా ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహారాష్ట్రలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆనందోత్సాహాల సభకు మోడీ హాజరయ్యారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సభలోమోడీ మాట్లాడుతూ మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలన, నిజమైనసామాజిక న్యాయమే >>2



## మహాయుతికే మళ్లీ 'మహా' పట్టం

మూడింట రెండు వంతుల మెజారిటీతో ఎన్డీయే కూటమి మహా ప్రభంజనం

బిజెపికి అత్యధికంగా 132 సీట్లు, రెండు, మూడు స్థానాల్లో షిండే శివసేన, అజిత్ ఎన్సీపి.. కాంగ్రెస్ 10 సీట్లకే పరిమితం

| మహారాష్ట్ర | 288 |
|---|---|
| మహాయుతి | 235 |
| మహావికాస్ అఘాడి | 49 |
| ఇతరులు | 4 |

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో అందరి ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అనుగుణంగానే మహాయుతి హవా చాటిచెప్పింది. కూటమిలోని అన్ని పార్టీలకంటే బిజెపిఅత్యధిక స్థానాలు గెలిచింది.మొత్తం 288 స్థానాల కుగాను మహారాష్ట్రలో బిజెపి ఆద్వర్యంలోని >>2



## గిరిజన కోట సోరెన్‌దే

56 స్థానాలతో మెజార్టీ మార్కు దాటిన జెఎంఎం కూటమి.. బిజెపి 24 సీట్లకే పరిమితం

ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారు చేసిన ఫలితాలు

**రాంచి, నవంబరు 23:** గిరిజన కోటలో మళ్లీ జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత జయకేతనం ఎగురవేసారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్న జార్ఖండ్ రాష్ట్రంలో రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో జెఎంఎం కూటమి 56 స్థానాల్లో గెలిచి మ్యాజిక్‌మార్కునుసైతం దాటేసింది. బిజెపి కేవలం 24 స్థానాలకే పరిమితం కాగా ఇతరులు ఒక్కస్థానంలో మాత్రమే గెలిచారు. ఎన్నికలకుముందు ఈడీకేసులతో అరెస్టు అయి తర్వాత బెయిల్‌పై వచ్చి మళ్లీ సీఎం పగ్గాలుచేపట్టిన జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ రాష్ట్రంపై తన పట్టును మరోసారి నిరూపించారు. ఈడీ కేసులు అరెస్టులు తిరుగుబాట్లు, ప్రత్యర్థుల వ్యూహాలు వంటి అనేక సవాళ్లు ఎదుర్కొన్న జెఎంఎం ఎగ్జిట్‌పోల్ అంచనాలను తల్లకిందులుచేసూనత సూపర్‌హిట్‌కొట్టింది. హేమంత్, కల్పనాల జోడీ అనూహ్య విజయం సాధించింది. భాగస్వామ్య ప్రధాన పార్టీ కాంగ్రెస్ ఆశించిన మద్దతు ఇవ్వకున్నా సంక్షేమపథకాలు, ఆదివాసి సెంటిమెంట్‌పైనే విశ్వాసం పెంచుకున్న సోరెన్‌ప్రభుత్వం అనుకూల ఫలితాలుసాధించింది. హేమంత్‌అరెస్టును రాజకీయ ప్రేరేపితచర్యగా ఆరోపించి విజయం సాధించింది. ఆదివాసి సెంటిమెంట్ తనవైపునకు తిప్పుకోవడంతోపాటు మహిళలకు నెలనెలా వెయ్యిరూపాయలు ఇచ్చే ముఖ్యమంత్రి మైయ్యాసమ్మాన్‌యోజన భారీ లాభం చేకూర్చింది. ఈ మొత్తం 2500కు పెంచుతామని సోరెన్‌ప్రకటించింది. సర్నాను ప్రత్యేక మతంగా గుర్తించాలని కేంద్రానికి లేఖరాయడం కూడా కలిసొచ్చింది. >>2

| జార్ఖండ్ | 81 |
|---|---|
| జెఎంఎం + కాంగ్రెస్ | 56 |
| బిజెపి కూటమి | 24 |
| ఇతరులు | 1 |

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

- రాష్ట్రాన్ని పేదరిక రహితం చేస్తాం
- సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం
- కొత్త విజన్‌తో ప్రజలను ముందుకు నడిపిస్తాం
- రైతు సంక్షేమమే లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్రప్రదేశ్-2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సిఎం చంద్రబాబు తెలిపారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సిఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితోపాటు అగ్రిటెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. "ఎక్స్" వేదికగా పేదరికం లేని రాష్ట్రం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. డీప్ టెక్, స్వచ్ఛ్ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సిఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలను దూరదృష్టితో ఆలోచిస్తుంది. ఇప్పటి వరకు 5 సార్లు ఈ విజన్ డాక్యుమెంట్‌పై పారిశ్రామిక వేత్తలు, ప్రజలతో మాట్లాడాం. త్వరలోనే దీన్ని ప్రారంభిస్తాం. 464 మండలాలు, 106 మున్సిపాలిటీలు, 1.18 కోట్ల మంది ప్రజలతోమాట్లాడి, 10,078 సమావేశాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, విద్యార్థులను అందరినీ భాగస్వాములను చేశాం. మొత్తంగా 17 లక్షల మంది విజన్‌కు వారి అభిప్రాయాలు తెలిపారు. అందులో 56 శాతం మంది మహిళలు స్పందించారు. 28 శాతం మంది విద్యార్థులు, యువత, 17 శాతం రైతులు, 5 శాతం సీనియర్ సిటిజన్స్ సూచనలు ఇచ్చారు. దేశంలో ఎన్నో విజన్లు తయారు చేశారు గానీ 17 లక్షల మంది భాగస్వాములు కావడం ఇదేప్రథమం. 10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. దీనిపైనే మన ఆర్థికవ్యవస్థ, భవిష్యత్ ఆధారపడి ఉంది. పేదరిక నిర్మూలన, ఉద్యోగాలు, స్కిల్స్ మానవ వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ, వ్యవసాయంలో టెక్నాలజీ, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, విద్యుత్‌ఇంధనాల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తిని పెంచడం, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్నాలజీ సూత్రాలతో ముందుకెళ్తున్నాం. పేదరిక నిర్మూలనకు ఏంచేయాలో ఆలోచిస్తున్నాం. 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ఈ విజన్ ప్రకారం బాధ్యత తీసుకుంటాం. మానవ వనరుల అభి వృద్ధి జరగాలి. అందరికీ తిండి పెట్టే రైతులు కష్టాల్లో ఉన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం తగ్గిస్తాం. అందరిలో గౌరవంగా ఉండేలా చేస్తాం. టెక్నాలజీ ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్‌లో మన దేశం చేసే వ్యయం 14 శాతంగా ఉంది. భవిష్యత్తులో పెట్రోల్, డీజల్ వాడకం తగ్గుతుంది. ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగం పెరుగుతుంది. మన ఉత్పత్తులకు బ్రాండ్ లేకపోవడం వల్ల అదనపు అదాయం రావడం లేదు. ఏపీలో తయారయ్యే ప్రతి వస్తువుకు బ్రాండ్ తీసుకొస్తాం. డిసెంబరు 1 నుంచి నేను కూడా గేర్ మార్చుతా. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని చరిత్ర సృష్టించాలి. మనం స్వర్ణాంధ్ర 2047 నినాదంతో ముందుకెళ్లాలని అన్నారు. ఎమ్మెల్యేలపై బాధ్యత ఉందని, నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలని తెలిపారు. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారని చంద్రబాబు తెలిపారు.

మాజీ సిఎం జగన్ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు చేయనన్ని తప్పులు చేసారని చంద్రబాబు మండిపడ్డారు. వ్యవస్థలన్నీ పూర్తిగా విధ్వంసం అయ్యాయన్నారు. గతంలోనే విజన్ 2020 అని



తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తుచేశారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికికూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామనిచెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు >>2

## ఘోర ప్రమాదం

# బస్సు, ఆటో ఢీకొని ఏడుగురు దుర్మరణం

ఆరుగురికి తీవ్ర గాయాలు

గార్లదిన్నె మండలంలో ఘటన

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

**గార్లదిన్నె, నవంబరు 23 ప్రభాతవార్త:** వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలిలో ఇద్దరు మృతి చెందగా హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగా మరో ఇద్దరు, చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసుపల్లె వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లాలోని కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వచ్చారు. పని ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందగా ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.మృతులు తాతయ్య (55), చిననాగమ్మ (48), రామాంజనమ్మ (48), పెదనాగమ్మ (60), కొండమ్మ, జయరాముడు, చిననాగన్నగా గుర్తించారు. ఘటనాస్థలిని జిల్లా ఎస్పీ, డిఎస్పీ వెంకటేశ్వరులు పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు >>2

## 'సత్యసాయి' సేవా ప్రస్థానం మానవాళికి ఆదర్శం

గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసలు



వేదికపై మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ పుట్టపర్తి సత్యసాయి మానవీయ సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. శనివారం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి సమాధిని దర్శించుకున్నారు. అనంతరం సాయి కుల్వంత్ హాలులో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. తొలుత సత్యసాయి మహాసమాధిని రాష్ట్ర గవర్నర్ సందర్శించి, సాయి కుల్వంత్ హాలులో వైభవోపేతంగా నిర్వహించిన బాబా 99వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు మడకశిర ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవఅని సత్యసాయి ఉద్బోధించారని, మన దేశం బహుళ విశ్వాసాలు గల గొప్ప సాంస్కృతి, సాంప్రదాయాలను కలిగి ఉందన్నారు. మానవాళిని సన్మార్గంలో నడిపించిన ఎందరో ఋషులు, మునులు, సూఫీలు, ఆచార్యులు సాధువులు ఉన్నారని, మన కాలంలో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సుసంపన్నమైన భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ, లక్షలాది మందిని సేవా మార్గంలో చైతన్యపరుస్తూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపిన ఒక అద్భుతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. బాబా ఎప్పుడూ ఆధ్యాత్మికతను బోధించినా, ఏ కొత్త మతాన్ని బోధించలేదని, కానీ మతాల శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహించారన్నారు. సత్యసాయి ప్రేమధారు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయినట్లు తెలిపారని, మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పుపై బాధ్యతాయుతమైన సంస్థగా సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్, సేవా ఆర్గనైజేషన్,'శ్రీ సత్య >>2

## మరాఠా గడ్డపై 'పవన్ తుఫాన్'!

ప్రచారం చేసిన అన్ని సీట్లలో ఎన్డీయె అభ్యర్థులు గెలుపు

మహారాష్ట్రలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన డిప్యూటీ సిఎం



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల్లోనూ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సత్తా చాటారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బిజెపి తరుపున 5 నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేశారు. పవన్ ప్రచారం చేసిన ప్రతి నియోజకవర్గంలోనూ బిజెపి విజయం సాధించింది. దీంతో పాటు రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల్లోనూ పవన్ భుజానికెత్తుకున్న సనాతన ధర్మ ప్రచారం ప్రభావం కనిపించింది. దీన్నిబట్టి ఆయన కేవలం తెలుగు ప్రజలకే పరిమితం కాదని తేలిపోయింది. పవన్ కళ్యాణ్ సనాతన వాదిగా యావత్భారతం ఆయన్ను గుండెల్లో పెట్టుకుందని చెప్పాలి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల ప్రభావాన్ని బట్టి నార్త్‌లోనూ పవన్ హవా నడుస్తోందని.. శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా జాతీయ మీడియా ఛానెళ్లల్లో చర్చించడం గమనార్హం. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం వేళ బిజెపి ఏఒక్క అవకాశం వదులుకోలేదు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ప్రచారం చేయించింది. ఆయన ప్రచారం చేసిన పూణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్ లలో బీజేపీ మహాయుతి అభ్యర్థులు విజయం సాధించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించడంవెనుక పవన్ కల్యాణ్ ప్రభావం ఉన్నట్లు జాతీయ మీడియాలో శనివారం రోజంతా కథనాలు, చర్చలు, విశ్లేషణలు జరిగాయి. పవన్ కల్యాణ్ ప్రచారం చేయడం ద్వారా 70 శాతం కాంగ్రెస్ బలమైన స్థానాలను ఎన్డీఏ ఖాతాలో పడేట్లు చేసారని విశ్లేషకులు చెప్పుకొచ్చారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే దశ ఎన్నికల పోలింగ్ జరుగగా అధికార మహాయుతి కూటమి బీజేపీ, శివసేన, >>2

## వైఎస్సార్సీకి ఎమ్మెల్సీ వెంకట రమణ రాజీనామా

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీకి మరోషాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు ఆ పార్టీని వీడగా తాజాగా కైకలూరుకు చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవితో పాటు ఆ పార్టీక గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా లేఖను శాసన మండలి చైర్మన్ మోసేనురాజుకు పంపించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగిన జయమంగళ వెంకరమణ, ఎన్నికలకు కొద్దిరోజు ముందు వైకాపాలో చేరారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘోర పరాజయం తర్వాత పార్టీకి ఆయన అంటీ ముట్టనట్లు ఉన్నారు. ఈ క్రమంలో జయమంగళ వెంకటరమణ రాజీనామ చేశారు. గతంలో టిడిపి తరపున జయమంగళ వెంకటరమణ ఎంఎల్ఏగా గెలుపొందారు. ఈ ఏడాది సార్వత్రిన ఎన్నికలకు ముందు ఆయన వైకాంగ్రెస్‌పార్టీలో చేరి ఎంఎల్‌సీగా గెలిచారు.ఇప్పుడా పదవికి రాజీనామా చేసి.సొంత గూడి టిడిపిలో చేరారు.

## రెవెన్యూ, దేవాదాయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరిక

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ, పంచాయతీ, దేవాదాయ శాఖల పరిదిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలతోపాటు బలవంతపు భూసేకరణ ఘటనలపై తనకు చాలా ఫిర్యాదులు అందుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. బాధితులు, సంబంధిత శాఖలనుంచి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ఎక్స్(ట్విటరు)లో ఓ పోస్ట్ చేశారు. తనకు వచ్చిన ఫిర్యాదుల్లో గణనీయమైన సంఖ్యలో కాకినాడతో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చాయని అన్నారు. అన్నిజిల్లాలకలెక్టర్లు, కాకినాడ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరారు. ఈ నివేదికలకు ప్రాధాన్యమిచ్చి కఠినచర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లు, ఎస్పీలను కోరారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలన నాలుగు దశాబ్దాల నాటి ఫ్రేమ్‌వర్క్‌ను సమగ్రంగా మార్చేలా ఉంటుందని పవన్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధం) చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. ఈ కొత్త చట్టంలో కఠినమైన జరిమానాలు, బాధితులకు పరిహారం, ప్రభుత్వ భూములరక్షణ, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు, నివారణ చర్యలు, మెరుగైన భూ రికార్డులు, టైటిల్ వెరిఫికేషన్, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ ఉంటాయని అన్నారు.

24-11pg2exHMNWJQE.qxd:24-11pg2exHMNWJQE.qxd 01/01/01 10:48 AM Page 1





బిజెపి కూటమి విజయానంతరం శనివారం థానేలో విజయకేతనం చూపుతున్న సీఎం ఏక్‌నాథ్ షిండే

# మళ్లీ 'మహా' పట్టం

>> మహాయుతి కూటమి 234 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసే మ్యాజిక్‌మార్కు 145 స్థానాలను దాటేసింది. వాటిలో 132 స్థానాల్లో బిజెపి గెలుపుసాధించింది. షిండే శివసేన 57 స్థానాల్లో గెలిస్తే అజిత్‌పవార్ ఎన్సీపీ 41స్థానాల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటుదిశగా కదులుతున్నాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి ఎంవిఎకు అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మరాఠా ప్రజలు ఈసారి ఆదరించలేదు. అదేవిధంగా శివసేన ఠాక్రేకు కూడా మొండిచెయ్యిచూపించారు. ఉద్ధవ్‌ఠాక్రే సేన కేవలం 20 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీకి 16 స్థానాలు మాత్రమే లభించాయి. శరద్‌పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీకి 10స్థానాలు లభించాయి. సమాజ్‌వాదిపార్టీకి రెండు,జనసురాజ్యశక్తిజెఎస్ఎస్ పార్టీకి రెండు, రాష్ట్రీయ యువ స్వాభిమాన్ పార్టీకి ఒకస్థానం చొప్పున లభించాయి. ఇవన్నీ కూడా బిజెపి మహాయుతికి మద్దతు పలికే పార్టీలుగానే గెలిచాయి. అలాగే మజ్లిస్ పార్టీ ఒకస్థానం, సిపిఐ ఒకస్థానం, రాజర్షి షాహువికాస్ అఘాడి ఒకస్థానంలో గెలిస్తే స్వతంత్రులు నాలుగుస్థానాలకే పరిమితం అయ్యారు. మొత్తం 288 స్థానాల్లో బిజెపి కూటమి 234 స్థానాలు సాధించింది. ఇక శివసేన ఠాక్రే ఆధ్వర్యంలోనిమహా వికాస్ అఘాడి 52 స్థానాలకే పరిమితం అయింది. రాజ్‌ఠాక్రే స్థాపించిన ఎంఎన్ఎస్ ఒక్కస్థానంలో కూడా గెలవలేకపోయింది. స్వతంత్రులు నలుగురు గెలిచారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంవిఎ కూటమికి అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మహారాష్ట్ర ఓటర్లు ఈసారి దేవేంద్రఫడ్నవీస్ ఆధ్వర్యంలోని మహాయుతికే పట్టం కట్టారు.

అయితే శివసేనను చీల్చి మరోసారి తన పట్టునునిరూపించుకున్న షిండే మెజార్టీస్థానాలు దక్కించుకోగలిగారు. అలాగే అజిత్‌పవార్‌సైతం తాను అనుకున్న లక్ష్యాలు సాధించడంతో ఇపుడు మహారాష్ట్ర సీఎం రేసులో ఈ ముగ్గురునేతలున్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ రానురాను పతనావస్థకు చేరుకుంటున్నది. రాష్ట్రం ఆవిర్భవించినప్పటినుంచి ఇప్పటివరకూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేకపోయింది. శరద్‌పవార్ సాయంతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తూ వచ్చింది. ఇపుడు పవార్ ప్రాభవం కూడా మహారాష్ట్రలోమసకబారుతోంది.

# గిరిజన కోట సోరెన్‌దే

>> సోరెన్ దంపతులిద్దరూ రాష్ట్రంలోసుమారు 200కిపైగా సభల్లో ప్రచారంచేసారు. బంటీ ఔర్ బబ్లీగా పేరుపొందిన వీరి జోడీ రాష్ట్రరాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. 81స్థానాల్లో 43 చోట్లపోటీ చేసిన జెఎంఎం 33 స్థానాల్లో విజయం సాధించింది. 30చోట్ల పోటీచేసిన కాంగ్రెస్ 16 స్థానా లకే పరిమితం అయింది. ఆర్జెడి,సిపిఐఎంఎల్ పార్టీలు అంతగానెగ్గుకు రాలేకపోయాయి. సోరెన్ అరెస్టు తర్వాత బెయిల్‌పై విడుదలయి వచ్చినతర్వాత సీఎంగా ఉన్న చంపయిసోరెన్ రాజీనామాచేయడంతో తీవ్ర అసంతృప్తికి లోనయి బిజెపిలో చేరారు. హేమంత్ వదిన సీతా సోరెన్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం జెఎంఎంకు ఎదురుదెబ్బగా మిగిలింది. ఆదివాసీ ప్రాంతాల్లో చంపయికి ఉన్న ప్రజాదరణ ఆవర్గం ఓట్లను చీలుస్తుందని జెఎంఎం కాంగ్రెస్‌కూటమికి విఘాతం కలుగుతుందని భావించినా ఫలితాలు ప్రతికూలంగా రావడం విశేషం. మొత్తం రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి రాజకీయ అస్థిరతకు కేరాఫ్‌గా నిలిచిన జార్ఖండ్‌లోమరోసారి స్పష్టమైన మెజార్టీసాధించి సుస్థిర పాలన అందించేది మేమే అని జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత ప్రజలకు చాటిచెప్పారు.

# ఏక్‌హైతో సేఫ్‌హై

>> గెలిచాయని అబద్ధాలు మోసం ఘోరంగా ఓడిపోయాయన్నారు. మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్‌చేసిందన్న ప్రధానిమోదీ గత 50 ఏళ్లలో ఏపార్టీకానీ ఎన్నికల ముందు ఏర్పాటయిన కూటమిగాని ఇంతటిఘన విజయం సాధించలేదన్నారు. వరుసగామూడుసార్లు బిజెపి అధికారం అందించిన ఆరోరాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిందని తెలిపారు. హర్యానా ఎన్నికల తర్వాత మహారాష్ట్ర నుంచి వచ్చిన అతిపెద్ద సందేశం ఐక్యతేనని పేర్కొన్నారు. ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం అనేదే ఇపుడు దేశానికి మహామంత్రంగా పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాలుగా మారిందని, దాని రిమోట్ కంట్రోల్ దేశం వెలుపల ఉందని విమర్శించారు. అధికారం కోసం దురాశతో కులతత్వం అనే విషాన్ని వ్యాపింపచేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో అస్థిరతను సృష్టించేందుకు యత్నించిన ద్రోహులకు ప్రజలు కొందరిని ఓటర్లే శిక్షించారని ప్రధాని అన్నారు. దేశానికి ప్రథమ స్థానం ఇవ్వడానికే తప్ప కుర్చీకి ప్రాధాన్యం ఇచ్చే వాళ్లకు ఓటర్లు ఉండరని గుర్తుచేశారు. దేశ ప్రజల ఆకాంక్షలు ఇండియా కూటమికి అర్థం కాలేదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ మాత్రమేప్రజలకు ఆమోదనీయమైందని, ప్రపంచంలోని ఏశక్తి 370వ అధికరణం పునరుద్ధరించలేదని వక్కాణించారు. కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోతోందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేని స్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు వక్ఫ్‌బోర్డ్ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.

## అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

>> ఆద్యంతహంగా కొనసాగింది. వాయనాడులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆమె తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64 లక్షల మెజారిటీనిసైతం అధిగమించి రికార్డుసాధించారు. వాయనాడు ఉప ఎన్నికల్లో ఎంతో ధృఢవిశ్వాసంతోముందుకు దూసుకుపోయారు. తన నానమ్మ ఇందిరాగాంధీ లాగానే అట్టడుగు ప్రజలతో సంభాషిస్తూ వారితో మమేకం అయ్యారు. అందుకే వాయనాడుప్రజలు ఆమెకు అపూర్వ విజయం అందించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థి సత్యన్ మొకేరిపై 4,08,036 ఓట్ల ఆధిక్యంతో ఆమె భారీ విజయం సొంతంచేసుకున్నారు. అతిక్లిష్టమైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంలా వెలుగులు పంచారు. పార్టీ కార్యకర్తలకు దిక్సూచిలా నిలిచారు. తల్లిసోనియా సోదరుడు రాహుల్‌తోపాటు పార్టీ దిగ్గజాలకు అండగా నిలిచారు. భారత్‌జోడోయాత్ర, వివిధ రాష్ట్రాల పార్లమెంటు ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పాత్ర కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందని చెప్పాలి. ఇపుడు ఇక పార్లమెంటులో వాయనాడు ప్రజల గొంతుకగా ఉంటానని ప్రియాంక ప్రకటించారు. తల్లి సోనియా గాంధీకిలాగానే తమిళనాడులోని ఎన్నికల ప్రచారంలోనూ తన రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆనాడు తమిళంలో అందరూ కాంగ్రెస్‌కు ఓటేయండి అంటూ తమిళంలో చెప్పి అందరినీ ఆకర్షించారు.

# 'మహా'ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు హర్షం

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఘనవిజయం దిశగా దూసుకెళ్తున్న మహా యుతి కూటమికి ఆయన శుభాకాం క్షలు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మహా రాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయన ఫోన్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు అపూర్వవిజయం కట్టబెడు తున్నారంటూ శుభాకాంక్షలు చెప్పారు. మహాయుతి కూటమి అధికారంలోకి రావడం ఖాయం కావడంతో చంద్రబాబు శుభాకాం క్షలు తెలిపారు.

## భారీ వర్షసూచన

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ వర్షాలు పొంచి ఉన్నాయి, తాజాగా రాష్ట్రానికి మరోసారి వర్ష సూచన వెలువడింది. తూర్పు హిందూ మహాసము ద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇదిపశ్చిమవాయవ్య దిశగా పయనిస్తూ... దక్షిణ బంగాళా ఖాతంలోకి ప్రవేశించి ఈ నెల 25న వాయు గుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడిం చింది. అనంతరం.. వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు, శ్రీలంక తీరాలకు చేరువగా వెళుతుందని వివరించింది. దీని ప్రభావంతో ఈ నెల 27, 28, 29 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎపిఎస్డీఎంఎ వివరించింది.



శనివారం బాబా మహాసమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఘనంగా భగవాన్ సత్యసాయి
# 99వ జయంతి ఉత్సవాలు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికతను మానవీయత వైపు మళ్ళించి.. సామాజిక సేవలతో అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా 99వ జయంతి ఉత్సవాలు సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలులో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు బాబా సమాధిని దర్శించుకున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులతో పుట్టపర్తి వీధులు కిక్కిరిసిపోయాయి. ప్రశాంతి నిలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలుతో పాటు సత్యసాయి విద్యాలయ భవనాలను, ప్రశాంతి నిలయంలో వెళ్లే రహదారులను రంగు రంగుల విద్యుత్ దీపాలు, రంగవల్లులతో అందంగా అలంకరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాదళ్ వాలంటీర్లు భక్తులకు వారం రోజులుగా అన్నదానం, ప్రసాద వితరణ మొదలైన సేవలు అందించారు.

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

>>చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు

**సిఎం చంద్రబాబు నేతృత్వంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం**

సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాత్రి చంద్రబాబు తన నివాసంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. అదానీలపై అమెరికా కోర్టులో కేసులు నమోదైన నేపథ్యంలో పార్లమెంటు సమావేశాల్లో టిడిపి వైఖరి ఎలా ఉండాలో వారికి ఆయన సూచనలు చేశారు. జగన్ అవినీతిని, ముడుపుల వ్యవహారాన్ని బలంగా ఎండగట్టాలి. అదే సమయంలో బిజెపి ఇబ్బంది పడకుండా చూడాలి. పార్లమెంటులో తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించండి అని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుపై ముస్లిం వర్గాల మనోభావాలను తాను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వివరించానని, వాళ్లు కూడా తొందరపడే ఉద్దేశంలో లేరనే అనుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. ఒకవేళ బిల్లు పార్లమెంటు ముందుకు వస్తే ఏం చేయాలో అప్పుడు ఆలోచించుకుందామని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో ఎంపీలు సమన్వయం చేసుకుని వెళ్లాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలని ఆయన ఎంపీలకు సూచించారు. కేంద్రం నుంచి నిధుల సాధనలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలను దృష్టిలో ఉంచుకోవాలని.. ప్రతి శాఖ పరిధిలో రాష్ట్రానికి తేగలిగే ప్రాజెక్టులపై అధ్యయనం చేసి పని చేయాలని చెప్పారు.

## ఏడుగురు దుర్మరణం

>>చేస్తున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ వినోద్ కుమార్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం ప్రకటించారు.

**సిఎం చంద్రబాబు విచారం**

ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన సిఎం ఒక్కో మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# మరాఠా గడ్డపై 'పవన్ తుఫాన్'!

>> ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) మధ్యాహ్నానికే మ్యాజిక్ ఫిగర్ దాటి 215 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (లీజుతి) కాంగ్రెస్, శివసేన(గీతీగి), విదిశి (శరద్ పవార్ వర్గం) కేవలం 58 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచి.. సాయంత్రానికి తుది ఫలితాల వెల్లడిలో ఎన్డీఏ కూటమి 224 స్థానాలతో అధికార పగ్గాలు చేజిక్కించుకుంది. కాగా 2019 ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు 105 విజయం సాధించగా ఇప్పుడు 2024లో ఆ సంఖ్య 224కి చేరింది. ఇది ఖచ్చితంగా పవన్ కల్యాణ్ ప్రభావం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సనాతనవాదిగా పవన్ అందరివాడని నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి విజయం తరువాత ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్కసారిగా సనాతన ధర్మాన్ని భుజానికెత్తుకున్నారు. సనాతనవాదిగా పవన్ కళ్యాణ్ తన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కూడా అవే అంశాలు వల్లెవేశారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు ఏం మాట్లాడాలనేది ఎవరూ సూచన చేయకుండానే.. ఆయన దేశంలోని పలు కీలక అంశాల్ని తన ఎన్నికల ప్రచారంలో వాడారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, సనాతన ధర్మం, అయోధ్య రామాలయం వంటి అంశాల్ని బీజేపీ నేతలు ప్రస్తావించకున్నా.. వాళ్ళకు మించి పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు. పవన్ కళ్యాణ్ తన ప్రచారంలో ప్రధానంగా మహారాష్ట్ర గడ్డ ఛత్రపతి శివాజీ నేలగా అభివర్ణించారు. మరాఠా ప్రజల భవిష్యత్ కావాలంటే బీజేపీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తనకు బాలా సాహెబ్ థాక్రే పైన ఉన్న అభిమానం చాటుకున్నారు. శివసేన, జనసేన మధ్య సారూప్యత వివరించారు. పోలీసులు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు తామేంటో చూపిస్తామని హైదరాబాద్‌లో కొందరు నేతలు అంటున్నారని ఎంఐఎం నేతలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అలాంటి ప్రభుత్వాలు వద్దని తెలిపారు. ఈ ఎన్నికల్లో విడిపోయి బలహీనపడదామా.. కలిసి బలంగా నిలబడదామా అని ప్రశ్నించారు. విడిపోయి హిందువుల అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టేద్దామా.. కలిసి బంగారు భవిష్యత్తు నిర్మించుకుందామా అంటూ పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఎన్నికల వాతావరణంలో సర్వత్రా చర్చకు తెరలేపాయి. మోదీ అన్నట్లుగా సూపర్ ఆంధీ పవన్ ప్రధానమంత్రి మోదీ అన్నట్లుగానే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూపర్ తుఫాన్ ప్రభంజనం మహారాష్ట్రలోనూ పనిచేసింది. ఈక్రమంలో పవన్ కళ్యాణ్ , మోదీ ఒకే ఎజెండాతో ముందుకెళ్లాల్సిన పరిస్థితుల్లో ఎన్డీఏ కూటమికి బ్రాండ్ అంబాసిడర్ లభించినట్టేనని..ఏపీ, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ పవన్ కళ్యాణ్‌ను కీలకస్థానంలో నిలబెడతారని జాతీతస్థాయిలో విశ్లేషకులు చర్చిస్తున్నారు.

# మానవాళికి ఆదర్శం

>>సాయి ప్రేమ తరు' పేరుతో చెట్ల పెంపకం ద్వారా సాయి భక్తులందరూ 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడానికి మరియు పెంచడానికి కట్టుబడి ఉన్నారని, రాబోయే రెండు సంవత్సరాలలో ఈ కార్యక్రమం అంతా విజయవంతం కావాలనికోరుకుంటున్నానన్నారు. సుమారు 44,000 పాఠశాలల్లో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారం సమృద్ధిగా ఉండే రాగి మాల్ట్‌ను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో ట్రస్ట్ భాగస్వామ్యం గురించి ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా భగవాన్ సత్యసాయి బాబా మార్గదర్శకత్వంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపట్టిన విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు ఇతర ఉచిత సేవలను ప్రపంచ వ్యాప్తంగా బాబా తన దూరదృష్టితో చేపట్టారని, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని దీర్ఘకాలిక కరువు పీడిత ప్రాంతాలలో కూడా ఏడాది పొడవునా వేలాది గ్రామాలకు ఉచిత తాగునీరు అందేలా చూశారు. 1600 గ్రామాలకు సురక్షితమైన తాగునీటిని అందించడం వల్ల మూడు మిలియన్ల జనాభాకు దాదాపు రూ. 550 కోట్లు. తమిళనాడు రాష్ట్రంలో, ట్రస్ట్ ద్వారా తెలుగు గంగ కాలువ ఆధునికీకరణ రూ. 250 కోట్లతో చెన్నై నగరానికి తాగునీరు అందేలా చేసిందన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఒడిశా రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాల పునరావాసం కోసం 1000 ఇళ్లను కూడా నిర్మించిందని, ట్రస్ట్ అనేక విపత్తు సహాయక చర్యలను కూడా చేపట్టిందన్నారు. సత్యసాయి మిత్ర సోలార్ పవర్ ప్రాజెక్ట్ 6100 కెడబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్, సత్యసాయి అనుబంధ సంస్థల యొక్క విద్యుత్ అవసరాలను తీర్చడానికి భారతదేశంలో ఒక ఎన్‌జిఓ ద్వారా అటువంటి అతిపెద్ద ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరిగిందన్నారు. సత్యసాయి బాబా స్థాపించిన శ్రీ సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ 120 కంటే ఎక్కువ దేశాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని, "శ్రీ సత్యసాయి జిల్లా పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా భగవాన్ సత్యసాయి యొక్క గొప్ప కృషికి స్పష్టమైన గుర్తింపని,భగవాన్ సత్యసాయిబాబా జన్మ శతజయంతి ఉత్సవాలు ఏడాది పొడవునా ప్రారంభం కావడం మన జీవితంలో ఒక అరుదైన సందర్భమన్నారు. నవంబరు 2025 వరకు జరిగే గొప్ప ఉత్సవాలు విజయవంతం కావాలని బాబా భక్తులందరితో ప్రార్థిస్తున్నాన్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ 1990 చివరిలో తాను సత్య సాయి బాబా ఆశీస్సులు కోరుతూ ప్రశాంతి నిలయానికి వచ్చిన ఏకైక పర్యటనను గుర్తు చేసుకున్నారు. భగవాన్ సేవా సాధనా విధానాన్ని స్మృశిస్తూ, మంత్రి సత్య సాయి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి నాగానంద్, నిమిష్ పాండ్యా, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
నవమి రా.10.20
పుబ్బ రా.10.16
వర్జ్యం : లేదు
దు.సా.4.05-4.50
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. సహనానికి పరీక్షలు.

**వృషభం:** క్రయ విక్రయాలను సాగిస్తారు. స్థిరాస్తులను కొనుగోలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**మిథునం:** సోదర వర్గం వలన లబ్ధి పొందుతారు. ఎక్కువగా ఇతరుల నుండి సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం తీసుకోవడం రెండూ అనుకూలంగా పరిణమించవు. పనులు నిదానంగా పూర్తి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కన్య :** పనులలో పురోగతి ప్రయత్న కార్యసిద్ధి లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఋణబాధలు చాలా వరకు తీరుతాయి.

**వృశ్చికం:** కొత్త బాంధవ్యాలు ఏర్పడతాయి. శత్రువులు ప్రయోజనాలను ఆశించి మీతో తాత్కాలికంగా రాజీయత్నాలను సాగిస్తారు.

**ధనుస్సు:** వ్యాపారస్తులకు రొటేషన్లు బాగుంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి సహాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మీనం :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 090835
2nd Prize Rs.7000/- 35400
3rd Prize Rs.3500/-
12997 24545 57738 59707 64916
82804 95331 95596 97541 97998
4th Prize Rs.200/-
1229 1346 2995 3144 4861
5809 7557 7583 8094 8303
5th Prize Rs.100/-
0612 0679 0789 3057 4347
5130 5378 9635 9689 9864
6th Prize Rs.50/-
0048 1685 3464 5036 6584 8542
0147 1710 3776 5041 6736 8620
0193 1736 3978 5079 6867 8700
0300 1775 4014 5251 6966 8963
0327 1829 4066 5282 7114 9000
0519 2064 4156 5385 7301 9089
0680 2354 4222 5454 7440 9113
0859 2374 4240 5496 7487 9160
0942 2457 4403 5698 7523 9332
0969 2565 4456 5735 7527 9393
1120 2673 4608 5757 7681 9489
1369 2682 4642 5872 8078 9522
1437 2916 4673 5999 8233 9593
1443 3026 4927 6156 8247 9734
1446 3042 4944 6339 8405 9947
1491 3099 4979 6360 8429
1652 3234 4987 6550 8535

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 705784
2nd Prize Rs.7000/- 33624
3rd Prize Rs.3500/-
05724 13265 14911 19998 29226
42737 45586 68776 69376 86438
4th Prize Rs.200/-
1160 2177 4582 4616 6004
7162 7649 9471 9607 9773
5th Prize Rs.100/-
0526 1560 2735 4236 4499
5896 6193 6473 9534 9860
6th Prize Rs.50/-
0081 1534 3330 4766 6960 8792
0110 1661 3464 4830 6982 8867
0327 1697 3474 5007 7188 8895
0362 1725 3570 5154 7388 8898
0440 1735 3781 5208 7566 9030
0471 1955 3817 5615 7567 9095
0473 2207 3857 5746 7712 9127
0530 2284 4059 5768 7839 9151
0823 2298 4117 5769 7875 9164
0838 2466 4150 5779 7906 9240
0850 2480 4206 5867 7983 9302
1005 2602 4344 5988 8106 9319
1021 2915 4349 6132 8115 9475
1110 2939 4363 6412 8251 9854
1282 3124 4566 6425 8376 9896
1366 3286 4653 6774 8551
1422 3308 4713 6811 8565

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 574663
2nd Prize Rs.7000/- 78973
3rd Prize Rs.3500/-
00619 02545 08073 21988 48094
48760 51135 71311 79056 90109
4th Prize Rs.200/-
0054 1450 2397 5331 6208
6418 7473 7671 9529 9891
5th Prize Rs.100/-
0778 0862 1226 1919 2336
2522 4389 5238 6316 6410
6th Prize Rs.50/-
0047 1442 3197 5337 7303 8550
0104 1625 3641 5629 7357 8592
0133 1662 3650 5711 7383 8708
0182 1809 3740 5816 7494 8775
0348 1869 3817 5827 7563 8837
0506 1907 3930 6080 7763 8870
0630 2022 4160 6110 7827 8958
0648 2475 4200 6164 7937 9204
0740 2705 4362 6372 7986 9399
0752 2735 4469 6476 8091 9419
0797 2768 4483 6493 8100 9558
0870 2828 4537 6504 8180 9612
1084 2836 4717 6541 8184 9703
1087 2888 4719 6589 8211 9780
1169 2902 4867 6660 8441 9867
1222 3055 4990 6798 8460
1429 3140 5068 6822 8518

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 738119
2nd Prize Rs.7000/- 92601
3rd Prize Rs.3500/-
01655 02178 12804 15181 20204
23023 29093 31459 36402 48789
4th Prize Rs.200/-
0146 0331 1075 1749 1798
1916 6177 7041 8567 9167
5th Prize Rs.100/-
0475 1119 1811 4036 4179
4474 5135 5798 5906 6800
6th Prize Rs.50/-
0046 1619 3469 5414 6557 8583
0167 1801 3556 5584 6649 8672
0327 1892 3563 5615 6654 8710
0494 1975 3564 5618 6714 8797
0685 2010 3580 5779 7104 9183
0897 2011 3581 5785 7240 9244
0933 2056 3706 5789 7315 9253
0934 2118 3735 5924 7399 9360
1111 2148 3816 6101 7446 9391
1116 2250 4229 6178 7548 9705
1188 2293 4271 6321 7639 9744
1250 2626 4465 6355 7906 9860
1335 2670 4821 6363 8043 9939
1416 2953 5081 6387 8230 9956
1429 3047 5224 6441 8353 9975
1438 3156 5282 6458 8471
1606 3267 5310 6492 8572

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 325992
2nd Prize Rs.7000/- 53345
3rd Prize Rs.3500/-
21745 21770 31355 34983 38166
44480 55891 65204 65368 68926
4th Prize Rs.200/-
0274 3522 3732 5172 5778
6058 8118 8584 8979 9620
5th Prize Rs.100/-
0438 2068 2993 3409 4323
5997 6925 7832 9514 9579
6th Prize Rs.50/-
0046 1710 3483 5664 7037 8518
0125 1800 4001 5722 7053 8613
0196 2146 4041 5737 7125 8620
0215 2221 4130 5777 7170 8772
0253 2409 4147 5839 7221 8809
0288 2520 4486 6167 7260 8917
0519 2561 4616 6240 7383 9144
0587 2620 4686 6303 7738 9179
0589 2683 4850 6429 7831 9250
0592 2954 4889 6437 7864 9332
0691 3148 4924 6544 8066 9575
0815 3243 4974 6578 8223 9621
0876 3279 5028 6626 8306 9748
0888 3297 5082 6688 8414 9822
0931 3306 5283 6869 8430 9998
1086 3329 5417 6953 8492
1255 3461 5613 7006 8506

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 253304
2nd Prize Rs.7000/- 37179
3rd Prize Rs.3500/-
00213 09156 26081 35471 37589
40943 59934 71072 87209 88742
4th Prize Rs.200/-
0317 0759 3124 3474 6016
6507 7623 7826 7955 9691
5th Prize Rs.100/-
0642 1803 2028 3734 4994
5005 5360 7615 9017 9109
6th Prize Rs.50/-
0080 1521 2957 4652 7262 8835
0120 1821 3003 5029 7377 8884
0130 1845 3158 5244 7384 9020
0260 1857 3309 5419 7518 9032
0314 1889 3500 5424 7526 9052
0330 1934 3518 5504 7560 9116
0355 1989 3703 5513 7664 9147
0397 2112 3841 5660 7856 9192
0400 2163 3863 5989 7935 9428
0420 2199 3910 6220 8191 9568
0441 2338 3911 6228 8209 9590
0501 2395 3924 7031 8489 9741
0585 2404 4039 7043 8553 9767
0971 2475 4297 7072 8561 9928
1121 2723 4331 7107 8579 9964
1129 2805 4338 7122 8635
1461 2933 4628 7135 8799

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 295247
2nd Prize Rs.7000/- 07205
3rd Prize Rs.3500/-
24491 32013 44132 46092 59766
77334 79425 86290 93115 98690
4th Prize Rs.200/-
0601 2116 2543 4071 4146
5229 5877 7086 8782 9803
5th Prize Rs.100/-
0825 4085 5917 6052 7967
8074 8110 8113 8988 9011
6th Prize Rs.50/-
0062 1715 3220 5351 6718 8370
0346 1726 3291 5374 6769 8407
0394 1850 3679 5529 6839 8547
0414 2040 3798 5639 6871 8820
0680 2118 3936 5738 6910 8892
0728 2126 4002 5785 6987 9140
0752 2260 4044 5837 7210 9145
0902 2289 4078 5854 7214 9189
0911 2300 4165 5866 7279 9245
0948 2340 4436 5882 7292 9370
1093 2594 4488 5949 7325 9395
1270 2652 4853 6064 7340 9411
1278 2681 4905 6225 7410 9560
1447 2832 4913 6265 7417 9923
1521 3051 5058 6315 7432 9980
1576 3081 5142 6425 7521
1594 3177 5332 6528 8149

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 854843
2nd Prize Rs.7000/- 68762
3rd Prize Rs.3500/-
06710 08394 15608 42714 49098
57806 72774 86589 90670 99138
4th Prize Rs.200/-
0142 0877 0943 2847 3699
3918 4649 7016 7270 8294
5th Prize Rs.100/-
0250 1038 1477 2142 2456
3126 7231 7536 8502 8712
6th Prize Rs.50/-
0020 1454 2867 5101 6336 8137
0049 1468 2907 5233 6363 8189
0131 1485 2999 5439 6524 8220
0224 1516 3080 5630 6544 8700
0281 1601 3222 5660 6547 8701
0304 1616 3595 5665 6683 8742
0314 1802 3696 5715 6853 8760
0396 1995 3736 5725 6987 8814
0403 2246 4028 5736 7305 9249
0489 2266 4054 5905 7326 9311
0499 2473 4219 5973 7409 9428
0723 2543 4322 6042 7601 9461
0735 2551 4337 6067 7662 9466
0836 2640 4564 6071 7725 9597
1026 2679 4695 6072 7882 9604
1134 2693 4958 6206 7981
1177 2778 4997 6300 8026

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 962409
2nd Prize Rs.7000/- 17277
3rd Prize Rs.3500/-
05440 06954 09873 31533 39042
40542 49839 55172 56741 85221
4th Prize Rs.200/-
0018 0508 2181 2338 3043
3184 4177 6586 7454 8405
5th Prize Rs.100/-
0524 0730 1214 1232 1419
2564 4527 5610 6067 8685
6th Prize Rs.50/-
0038 2252 4447 5722 6809 8342
0068 2303 4470 5754 6814 8506
0118 2304 4474 5823 6922 8531
0146 2389 4536 5930 6936 8555
0262 2525 4592 5943 6942 8878
0301 2701 4603 5953 6949 9221
0354 2819 4610 6153 7059 9285
0368 2876 4694 6163 7064 9473
0605 2922 4696 6164 7116 9654
0724 3303 4763 6191 7209 9739
0793 3472 4814 6298 7236 9786
1117 3568 4930 6318 7321 9815
1168 3612 4946 6347 7466 9821
1625 3627 5038 6379 7545 9916
1648 3698 5159 6721 7577 9940
2202 4168 5277 6769 7669
2240 4334 5387 6798 7995

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 374351
2nd Prize Rs.7000/- 65264
3rd Prize Rs.3500/-
23211 39528 41358 43056 54630
61389 70741 71142 87055 88010
4th Prize Rs.200/-
2982 2988 4436 5213 6981
7684 7799 8124 8942 9289
5th Prize Rs.100/-
0412 0854 4557 4851 7381
7621 7726 7746 8493 8845
6th Prize Rs.50/-
0279 2210 3807 4968 7012 8076
0280 2529 3868 5039 7043 8081
0329 2616 3873 5116 7223 8094
0431 2653 3879 5380 7330 8098
0472 2707 3971 5475 7555 8329
0534 2809 4000 5496 7620 8336
0538 2817 4096 5587 7685 8726
0760 2836 4104 5963 7751 8899
1243 2860 4130 6023 7844 9252
1359 3046 4132 6472 7850 9256
1610 3069 4361 6669 7853 9585
1685 3152 4439 6674 7899 9611
1816 3179 4542 6781 7920 9659
1856 3189 4634 6800 7974 9923
1894 3394 4698 6908 7975 9945
1969 3395 4780 6944 8048
2139 3703 4788 6999 8063

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 742942
2nd Prize Rs.7000/- 86131
3rd Prize Rs.3500/-
18513 29160 29766 31210 42216
53793 64512 75269 86604 97248
4th Prize Rs.200/-
0683 0873 1707 2151 7011
7418 7697 8960 8982 9392
5th Prize Rs.100/-
0247 0867 1460 2029 2938
3001 4178 4467 4542 5320
6th Prize Rs.50/-
0033 1454 2902 4278 5961 8420
0112 1559 2985 4555 6013 8433
0254 1625 3202 4592 6188 8434
0309 1653 3368 4626 6323 8521
0636 1885 3396 4649 6548 8525
0671 1891 3495 4680 6562 8620
0699 2271 3709 4779 6785 8656
0700 2292 3763 4917 7079 8908
0714 2406 3794 4932 7110 8919
0869 2449 3938 4988 7198 9167
1038 2486 4024 5046 7304 9187
1072 2518 4077 5406 7509 9285
1105 2534 4114 5606 7600 9376
1227 2562 4121 5627 7981 9405
1253 2573 4164 5706 8336 9973
1301 2789 4173 5716 8351
1347 2887 4190 5771 8371

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 139225
2nd Prize Rs.7000/- 41359
3rd Prize Rs.3500/-
17502 28333 39970 41999 52449
63221 74549 85298 85679 96409
4th Prize Rs.200/-
0155 1948 2593 3513 3745
3774 5028 6451 8702 9381
5th Prize Rs.100/-
0291 3204 3722 3814 4012
4301 4374 4650 9125 9717
6th Prize Rs.50/-
0087 2691 4071 5916 7154 8608
0158 2769 4141 5967 7210 8622
0464 2857 4147 6079 7233 8732
0580 2898 4305 6112 7249 8788
0993 2997 4315 6141 7330 9136
1249 3115 4380 6183 7451 9201
1380 3241 4383 6358 7480 9278
1704 3269 4993 6422 7501 9353
1789 3304 5021 6428 7513 9487
1896 3377 5051 6430 7581 9490
1927 3408 5071 6554 7589 9581
1961 3619 5263 6567 7633 9606
2205 3698 5308 6595 7996 9780
2234 3770 5464 6607 8157 9841
2307 3812 5619 6609 8184 9888
2508 3916 5793 6806 8342
2572 4019 5822 7131 8448

24-11Pg3exHMNWJQE.qxd:24-11Pg3exHMNWJQE.qxd 01/01/01 9:09 AM Page 1



## చంద్రబాబు పై రాళ్ల దాడి కేసు

### పోలీసుల అదుపులో ముగ్గురు

**విజయవాడ నవంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు పై ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన రాళ్ల దాడి కేసులో పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. 2022 నవంబర్ 5న చంద్రబాబు నందిగామలో పర్యటించారు. వాహనంపూ అభివాదం చేస్తూ చంద్రబాబు వస్తుండగా వీధి లైట్లు ఆర్పివేసి రాళ్ల దాడి చేశారు. స్థానిక రైతు బజార్ వద్ద చందర్లపాడు రోడ్డులో ఈ ఘటన జరిగింది. ఇందులో చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదనరావుకు గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదైనా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా పోలీసులు ఈ కేసులో పురోగతి సాధించారు. నందిగామకు చెందిన సజ్జన్ రావు, బెజవాడ కార్తీక్ పరిమి కిశోర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## నేటి నుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

### - ఎఎల్‌పి ఖాళీలు 1,863
### - హాజరయ్యే అభ్యర్థులు 1,69,818

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో ఖాళీగా ఉన్న రైల్వే ఏఎల్‌పి(సహాయ లోకో పైలట్) పోస్టుల భర్తీకి వ్రాత పరీక్షలు నిర్వహించేందుకు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు అన్ని ఏరా ్వట్లు పూర్తి చేసింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 1,863 పోస్టులు ఖాళీలు ఉండగా 1,69,818మంది అభ్యర్థులు వ్రాత పరీక్షలకు అర్హత పొందారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 27కేంద్రాలలో ఈ నెల 25నుంచి 29వ తేదీ వరకు రోజుకు మూడు షిఫ్ట ులలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఇప్పటికే మహారాష్ట్ర,కర్ణాటక,తెలంగాణ,ఏపి రాష్ట్రాలలో ఆర్ఆర్‌బి పరీక్షలు జరిగే కేంద్రాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే.

### ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతలు విరాళం

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబును కలసి దాతలు చెక్కులు అందించారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, సభ్యులు కలిసి రూ.75 లక్షలు, ఏపీ హోటల్స్ అసోసియేషన్ సభ్యులు రూ.25 లక్షలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.సీఎంకు చెక్కు అందిస్తున్న నరెడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, జనరల్ సెక్రటరీ సీతారామయ్య, కోశాధికారి చావా రమేష్ బాబు, పట్టాభిరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తిరుపతిలోనే 'సిబిఐ సిట్' అధికారులు కూపీ

### కార్యాలయంలో ఫైళ్లు పరిశీలన ముఖ్యసమాచారం సేకరణ

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి పవిత్రమైన లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలతో నియామకమైన సిబిఐ సిట్ అధికారులు తిరుపతికి చేరారు. శనివారం ఉదయం సిబిఐసిట్‌కోసం కేటాయించిన తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయంలోనే నలుగురు డిఎస్పీల బృందం పలు అంశాలపై కూపీ లాగింది. ఇదివరకు కల్తీనెయ్యి వివాదం, బాగోతంపై రాష్ట్రప్రభుత్వ సిట్ విచారణ, తిరుమల లడ్డూపోటు అధికారులు, మార్కెటింగ్ విభాగం అధికారులు ఇచ్చిన సమాచారం. టిటిడి మార్కెటింగ్ ప్రొక్యూర్‌మెంట్ జిఎం మురళీకృష్ణ ఈస్టు పోలీసులకుచేసిన ఫిర్యాదు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు.తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు గతంలో సిట్ బృందంలో సభ్యుడు కావడంతో ఆయన వద్ద కొంత సమాచారం ఉంది. అయినా సిబిఐ సిట్ అధికారుల బృందం పూర్తిస్థాయిలో ఏర్పాటు కావలసి ఉండటంతో శనివారం కేవలం అవగాహన కలిగించుకునే పనిలో ఉన్నారు. కల్తీనెయ్యి వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీనెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు మూడు నెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచికరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి ,నాసిరకం ముడి సరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవబ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుక ువ చ్చారు. దీనిపై ఆవు నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేప నూనెతో బాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియ ుజేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యాప్తంగానేగాక ప్రపంచంలోని హిందు భక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యి కల్తీ విషయం భక్తుల్లోనూ సంచలనంగా మారింది. భక్తుల విశ్వాసాలతో ముడిపడిన అంశం కావడంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా దర్యాప్తుచేయాలని ఆదేశించింది. సిబిఐ సిట్‌ఏర్పాటులోని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేకుమార్ ఉన్నారు. అయితే శనివారం వరకు నలుగురు డిఎస్పీలు మాత్రమే తిరుపతికి చేరారు. సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ప్రత్యేక కార్యాలయంలో లడ్డూల తయారీ, కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి కొనుగోలుకమిటీలో సభ్యులు సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా పరిశీలిస్తున్నారు. తమిళనాడులోని ఏఆర్ పుడ్స్ డైరీని తనిఖీ చేయనున్నారు.

## మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబచు23,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా ఇస్తామని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పవన్ కళా సమావేశమయ్యారు. మత్స్యకార ప్రతినిధులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రవన్ కళ్యాణ్ పలు అంశాలపై సమీక్షించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొంటూనే పారిశ్రామిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ క్రమంలో మత్స్యకారుల జీవనోపాధులకు ఇబ్బందులకు లేకుండా చూస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. సముద్ర తీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేసి, నిర్దేశిత ప్రాంతంలోనే వాటిని వదిలేలా చూడటం ద్వారా మత్స్య సంపదకు విఘాతం కలగకుండా చర్యలు చేపడతామన్నారు. శుక్రవారం సాయంత్రం . మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చమురు సంస్థలు సహజ వాయు నిక్షేపాల కోసం సాగిస్తున్న తవ్వకాల మూలంగా చేపల వేటకు ఇబ్బందులు వస్తున్నాయని, మత్స్య సంపద దెబ్బ తింటుందనీ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిహారం ఇచ్చారని... మరికొన్ని చోట్ల ఇవ్వలేదని ఉప ముఖ్య మంత్రివర్యుల దృష్టికి తీసుకు వచ్చారు. మత్స్య కారులకు గత ప్రభుత్వంలో సబ్సిడీలు కూడా సక్రమంగా అందలేదని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మత్స్యకార ప్రతినిధులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు. చమురు కంపెనీలు నుంచి ప్రభావిత ప్రాంతాలు అన్నింటా పరిహారం అందేలా చూస్తామని, అధికారులతో సమీక్ష చేపడతామని తెలిపారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని ఓషనోగ్రఫీ ప్రొఫెసర్లు, మత్స్యశాస్త్ర నిపుణులు, సంబంధిత అధికారులతో అధ్యయనం చేయించడంతోపాటు, ఫిషరీష్, ఇండస్ట్రీస్, పీసీబీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.



ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులులతో పవన్ కళ్యాణ్

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ శ్రీ బొమ్మిడి నాయకర్, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, దాట్ల బుచ్చిబాబు, పంతం నానాజీ, ఎమ్మెల్సీ పిడుగు హరిప్ర సాద్, మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు

## కోటి మొక్కలు పెంపకం లక్ష్యం : అనుమతులు లేని క్వారీలపై ప్రత్యేక దృష్టి : సిసిఎఫ్‌ఒ బి.బి.ఎన్.మూర్తి



చెరుకుంపాలెంలో టేకుప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న సిసిఎఫ్ఓ

**రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త** కోటి మొక్కలు పెంపక లక్ష్యంగా పనులు జరుగుతున్నట్లు రాజమండ్రి (సర్కిల్) సిసిఎఫ్ఒ బి.బి. ఎన్.మూర్తి అన్నారు. శనివారం రాజ వొమ్మంగి అటవీశాఖ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ ఎనిమిది జిల్లాలపరిధిలో 35 అటవీ నర్సరీలు ఉన్నాయన్నారు. ఈఏడాది అన్ని ప్రభుత్వ సంస్థలు,రైతులకు కలిపి కోటి మొక్కలను అందించి పర్యావరణ అభివృద్ధికికృషి చేస్తున్నామన్నారు. అటవీశాఖ అనుమతులు లేకుండా కొనసాగుతున్న మూడు క్వారీలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఐదు క్వారీలు అనుమతులుతో కొనసాగుతున్నాయని అన్నారు. 8జిల్లాలు పరిధిలో 21 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న అడవుల సంరక్షణకు సిబ్బంది కొరత వెంటాడుతోందన్నారు. 400 మంది ఫ్రంట్‌లైన్ వర్కర్ల భర్తీపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికను పంపామన్నారు. 350 హెక్టార్లలో అడవుల అభివృద్ధికి వనాలు పెంచుతున్నట్లుఆయన వివరించారు. అడవుల్లో భూసార పరిరక్షణకు చెక్‌డ్యామ్‌లు, నీటిగుంటలు వంటి పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు బారిన అడవులు గురికాకుండా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసామన్నారు. మండలంలో జరుగుతున్న 516 ఈజాతీయ రహదారి పనుల్లో అడవులకు ప్రత్యామ్నాయ అడవులను ఇవ్వని కారణంగా పనులు ఆగాయన్నారు. చెరుకుంపాలెం టేకు ప్లాంటేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో రంప చోడవరం డిఎఫ్ఒ రవీంద్రధామా, సబ్‌డిఎఫ్ఏ జె.వి.సుబ్బారెడ్డి, రాజవొమ్మంగి రేంజర్ జి.ఉషారాణి, అడ్డతీగల రేంజర్ షెహన్‌షా, సెక్షన్ ఆఫీసర్లు రాము, సుబ్బయ్యమ్మ, అర్జున్, మధు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## వలస కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

### - కూలీ మృతి.. 8 మందికి గాయాలు


**కోవూరు,(నెల్లూరు )నవంబం23 ప్రభాతవార్త :** సుదూర తీర ప్రాంతాల నుంచి పొట్ట కూటి కోసం బెంగాల్ నుంచి వచ్చిన వలస కూలీల్లో ఉపాధి కోసం వెళ్తూ అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఉత్తరప్రదేశ్‌లో పిలివి ప్రాంతానికి చెందిన సుసిన్ సర్దార్ (30) మృతిచెందగా.. ఆ ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 18 మంది కూలీల్లో మరో 8 మందికి గాయాలయ్యాయి. ఈ మేరకు ప్రమాద సంఘటనను తెలుసుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, కాన్పూర్, వెస్ట్ బెంగాల్, తదితర ప్రాంతాల నుంచి వలస కూలీలు కోవూరు ప్రాంతంలో వరినాట్లు వేసేందుకు వచ్చారు. ఈ ప్రాంతంలో ఓ రైతుకు చెందిన పొలంలో వరి నాట్లు వేసేందుకు శనివారం ఉదయం 18 కూలీలతో ట్రాక్టర్ కోవూరు నుంచి కొత్తూరు వైపుకు బయలుదేరింది. ఈ నేపథ్యంలో రహదారి టర్నింగ్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే ఉన్న కాలువలో ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో సుసిన్ సర్దార్ అక్కడిక్కడే మరణించగా.. ఉత్తరామ్ , తపస్‌డాలీ, రబియా, నారాయణ మెండల్, విక్రమ్ మెండల్, ఆసీ మెండల్, గురుదాస్, నేపాల్, దీపాంకర్‌లకు గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఉత్తరప్రదేశ్‌కు తరలించేందుకు ఏర్పాటు చేశారు.

## ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా సంస్కరణలు

### ఆలయ పరిసరాల్లో పలు మార్పులు చేర్పులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** పురాణ ప్రసిద్ది చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. అలాంటి దివ్యక్షేత్రానికి వచ్చిన వారు 'ఇదేమి వ్యాపార రంగంగా ఉంది అనే భావం' లేకుండా ఆధ్యాత్మిక వాతావరణం కల్పించటమే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతున్నామని ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి వివరించారు.శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన వారు ఆధ్యాత్మిక చింతనతో తన్మయత్వం పొందేలా పరిసరాలను తీర్చి దిద్దటమే లక్ష్యంగా పరిసరాలను మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇవో వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన వారు మళ్ళీ మళ్లీ వచ్చే విధంగా దళారి వ్యవస్త లేకుండా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఒ తెలిపారు.

**ఆక్రమణల తొలగింపుతో శ్రీకారం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి గతంలో మాస్టర్‌ప్లాన్ కోసం రూ.వంద కోట్లు వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే ఆలయానికి చుట్టు ఉన్న నివాసాలను కొనుగోలు చేసామని అయితే సన్నిధి వీధిలో కొందరు వ్యాపారులు రోడ్డును కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆలయ వాతావరణానికి విఘాతం కల్పిస్తున్నారు. ఈ వాతావరణంలో మార్పు తీసుకురావటానికి మొదటి దశగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. జలవినాయక ఆలయం వరకు 56 అడుగుల రోడ్డు,మధ్యలో డివైడర్లు అందమైన లైటింగ్ ఉందన్నారు. అక్కడ నుంచి లోబావి వరకు ఆలయ 4వ గేటు వద్ద దుకాణదారులు రోడ్డు మీదకు విస్తరించి వ్యాపార రంగంగా మారిందన్నారు.అందుకే మొదటి దశగా ఆక్రమణలను తొలగించామన్నారు. ఇక్కడ కనీసం 40 అడుగుల రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించామన్నారు. ప్రస్తుతం తొలగించిన రోడ్డు హద్దుల్లో ఇనుప రాడ్‌లు నాటుతున్నట్లు ఇఒ వివరించారు.



సన్నిధివీధిలో ఆక్రమణలను తొలగింపును పరిశీలిస్తున్న ఇఒ బాపిరెడ్డి

**నాల్గవ గేట్ నుంచి వాహనాలే రాకుండా చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే విఐపిల వాహనాలు కూడా నాల్గవ గేట్ నుంచి లోపలకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు.

## తిరుమల సమాచారం

### ఆధ్యాత్మికభావం నింపిన శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చన


**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణ, ఆధ్యాత్మిక భావన ప్రజలకు ఎంతో అవసరమని, మానసిక దృఢత్వం కూడా ముఖ్యమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. భక్తితో కూడిన అఖండ పారాయణాలు, సహస్రగళార్చన వంటి సామూహిక పారాయణం వల్ల మానవులకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. కలియుగవైకుంఠం తిరుమలలో ఆస్థానమండపం వేదికగా శ్రీమన్నారాయణభక్తబృందం ఆధ్వర్యంలో తెలుగురాష్ట్రాల్లోనే



తొలిసారిగా శ్రీమన్నారాయణీయం సహస్రగళార్చన నిర్వహించారు. గళార్చనతో సప్తగిరులు పులకించాయి. శనివారం ఉదయం 10.30గంటలకు మొదలైన ఈ కార్యక్రమం సాయంత్రం 6గంటలవరకు నిరాటంకంగా కొనసాగింది. 1,036 శ్లోకాలతో ఉన్న శ్రీమన్నారాయణీయం కేరళ రాష్ట్రంలో సుప్రభాత పారాయణంగా ప్రాచుర్యంలోఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తున్న భక్తులు అనేకమంది ఉన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో తెలుగురాష్ట్రాల్లోనే తొలిసారిగా ఈ పారాయణం ఏర్పాటు చేశారు. సుమారు 1,200మందికి పైగా సాధకులు స్తోత్రసమర్పణ చేశారు. అగ్రేపశ్యామి, సాంద్రాయనం బృందాలు గత రెండేళ్ళుగా పారాయణంపై సాధకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చాయి. శ్రీమన్నారాయణీయ పారాయణం అభ్యసించిన వారంతా తిరుమలక్షేత్రంలో గళార్చనలో పాల్గొని నృసింహ భజన, హనుమాన్‌ఛాలీసా,జయజనార్ధన భజన గోవిందనామాలు ,రాధేభజన ,పంచరత్నస్తోత్రాలను పారాయణం చేశారు.ఈ కార్యక్రమానికి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చనలో పాల్గొనడం ఎంతో అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సాధారణమైన విషయం కాదని, ఇందుకు కృషి చేసిన అరుణ, టిటిడి డిఇ చంద్రశేఖర్‌లను ఆయన అభినందించారు.

### టిటిడి పథకాలకు రూ.2.02కోట్లు విరాళం

**తిరుమల,నవంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం విద్యవైద్య రంగాల్లో విశేషసేవలకు అవసరమైన పథకాలను నిర్వహిస్తోంది. ఈ పథకాలకు దాతలు విరాళాలను అందిస్తున్నారు. శనివారం ఉదయం చెన్నైకు చెందిన వర్ధమాన్‌జైన్ టిటిడి ఎస్వీ అన్నప్రసాదంకు 1.01కోట్లు, ప్రాణదానట్రస్ట్‌కు 1.01కోట్లు రూపాయలు డిడిలను విరాళాల



రూపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి పాల్గొన్నారు.

### శ్రీవారి ఆశీస్సులతో ఆనందం: సినీ నిర్మాత

**తిరుమల,నవంబర్ 23ప్రభాత వార ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని సినీనిర్మాత, ఆదిత్యరామ్‌గ్రూప్ ఛైర్మన్ ఆదిత్యారామ్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు



చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

### భగవన్నామస్మరణతోనే ముక్తి

#### - వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రజలు భక్తిభావంతో భగవన్నామస్మరణతోనే మక్తికలుగుతుందని వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి హితవు చేశారు. కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే లోకక్షేమం ఉంటుందని విద్యాశ్రీశతీర్థస్వామి తెలిపారు. శనివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ



చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయసాంప్రదాయంగా పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విద్యాశ్రీశతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రదాయాలకు పెద్దపీట

### -30న స్వర్ణముఖి హారతుల సంబరాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాతన సంప్రదాయ పద్దతులకు యువకులైన ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇఓ బాపిరెడ్డి సంస్కరణలతో పలు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక చింతన ధార్మికతకు పెద్ద పీట వేస్తున్నారు. దళారులకు చెక్ పెడుతూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కోరుకకుంటున్న పరిపాలనలో మార్పులు చేర్పులకు శ్రీకారం చుడుతున్నారు.ఈ నెల 30న కార్తీక 'మాస శివరాత్రి' సందర్భంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆచార వ్యవహారాలకు సంబంధించి ఇఓ బాపిరెడ్డి స్థానికంగా అనుభవం ఉన్న డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ లోకేష్‌రెడ్డి,టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్, సుదర్శనంలతోచర్చించుకకుంటూ నదీ హారతులకు ఏర్పాట్లు చేపట్టారు. పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని సని ్నధిలో ఎన్నో పురాతన సంప్రదాయాలక స్వస్తి చెప్పారని అందులో పూర్వ విజయయాత్రంలో భాగంగా రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు విచే ్చసినపుడు ఇక్కడి స్వర్ణముఖి నదిలో 'కార్తీక మాసంలో గంగమ్మ తల్లికి హారతులిచ్చారని' ప్రస్తుతం ఆ మహోన్నత కార్యక్రమాల్ని చేపట్టారు. ఇదో మహా ఉత్స వంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్వర్ణముఖి నదికి నీళ్ళు కూడా వస్తున్నాయి. ఈ నెల 30న స్వర్ణముఖి నదిలో నిర్వహించే 'హారతులకు' సంబంధించిన ఏర్పాట్లను పనులకు సంబందించి ఆలయ ఇఓ బాపిరెడ్డి ఆలయ అర్చకుతోనూ,అధికారులతో సమీక్షించారు. నదిలోకి దిగే మెట్లు ఏర్పాటు ను ఆయనే స్వయంగా పరిశీలించారు. అలాగే నదిలో శుభ్రం చేయటం వల్ల అక్కడక్కడా ముళ్ళ కంపలుండటంతో వాటిని తొలగించాలని ఆదేశించారు.



స్వర్ణమ్మకు హారతులిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

ఆర్థిక మంత్రి సమావేశంలో కీలకంగా ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఖరారు చేసిన లెక్కలు ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను రెవెన్యూలోటు రూ. 43,488కోట్లు ,ద్రవ్యలోటు రూ.52,509 కోట్లుగా చెప్పడం జరిగింది. రెవెన్యూలోటు, ద్రవ్యలోటు వరుసగా3.3శాతంగాను, 3.98 శాతంగాను ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, రూ.2,94,427.25కోట్లు కి ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,35,916 రెట్లుగా, మూల ధన వ్యయం అంచనా 32,712,84 కోట్లు గాను, రెవెన్యూలోటు రూ.34,743,38 కోట్లు, ద్రవ్యలోటు 68,742.65 కోట్లుగా ప్రతిపాదించారు, ఈ క్రమంలో ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉందని, అయినా ఏ అభి వృద్ధిపని ఆగదని స్పష్టంచేసారు.సీఎం చంద్ర బాబు తన దగ్గర దబ్బులేదని,సంపద సృష్టిం చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రహ దారుల అభివృద్ధి,అమరావతి,పోలవరం నిర్మా ణం కేంద్ర సహాయంతో నిర్మిస్తామన్నారు. అభివృద్ధిపనుల్లో ప్రజాభాగస్వామ్యం పెరుగు తుందన్నారు.ఆర్థికంగా గత ప్రభుత్వంఎంతగా రాష్ట్రాన్ని విధ్వంసంచేసింది సభలో వివరించా రు.మొత్తమ్మీద 16వ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం సంకల్పబలాన్ని స్పష్టం చేసింది. మెగా డీఎస్సీ నిర్వహణ,అమరావతి పునర్ నిర్మాణానికి కట్టుబడి ఉంటామన్నారు. 10 రోజుల సభానిర్వహణా నేపథ్యంలో డిప్యూటీ స్పీకరుగా కనుమూరు రామకృష్ణంరాజు ఎన్ని కయ్యారు.చీఫ్ విప్,విప్‌లు ఎన్నికలు జరిగా యి.చివరి రోజున ఈ పర్యాయం తొలిసారిగా పీఏసీ సభ్యులకు ఎన్నిక జరిగింది.అధికార పక్షానికే పద్దుల కమిటీ ఛైర్మన్ పదవి దక్కిం ది.శాసనసభా నిర్వహణలోసభా సమయాన్ని వృధాకాకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరిం చారు.ఉభయ సభల్లోనూ ఉపముఖ్యమంత్రి పవన్ తనదైన శైలికిభిన్నంగా హుందగావ్యవ హరించారు. గ్రామీణాభివృద్ధి,ఇంటింటికిమంచి నీరు తదితరంశాలపై ఆయన వివరించారు.

# సంపద సృష్టిపైనే 'బడ్జెట్‌సభ'లో కీలక చర్చ

ఘంటా విజయకుమార్

ఏపీ 16వ అసెంబ్లీ రెండవ సమావేశాలు అత్యంత రస వత్తరంగా జరిగాయి, 2024-25ఆర్థిక ప్రణాళిక (నాలుగునెలలు)కు ఆమోదం,వివిధ కీలకమైన బిల్లుల సవరణ,సూపర్ సిక్స్ హామీలపై చర్చ.సంబంధిత బిల్లుల ఆమోదం లక్ష్యంగా ఈ సమావేశాలు జరిగాయి.ఈ నెల 11 నుంచి ఈ నెల22 వరకు మధ్యలో నూత ఎంఎల్ఏలకు శిక్షణా తరగతుల నిర్వహణ కోసం ఇచ్చిన సెలవు మినహా శాసనసభ నిరాటంకంగా జరిగింది.అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేది లేదని సమావేశాలకు ముందే వైకాంగ్రెస్ పార్టీ నేత వైస్‌జగన్ ప్రకటించారు.తమకు ప్రతిపక్షనేత హోదా,తమ సభ్యులకు మాట్లాడే సమయం అధికంగా ఇవ్వడం తదితర అంశాలకు సంబంధించి ఆయన సభకు రావడానికి డిమాండ్ పెట్టారు.దీంతో ఎన్డీఏకుచెందిన 164మంది సభ్యులుమాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంలో ప్రభుత్వంపై చేస్తున్న విమ ర్శలపై చర్చించేందుకైనా దమ్ముంటే ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రావాలంటూ ఆ పార్టీ నేతలు సవాల్‌చేశారు. ఇదే సందర్భం లో సంఖ్యాబలపరంగా అధికంగా ఉన్న శాసనమండలిలో వై కాంగ్రెస్ పార్టీ అధికారపక్షంపై విరుచుకుని పడింది.పీడీఎఫ్ ఎంఎల్సీలు కొన్ని సందర్భాల్లో వారికి సహకరించడంతో అధి కార పక్షం కొద్దిగా ఇబ్బంది పడినా,విపక్షాలను దీటుగానే ఎదు ర్కొంది.అధికార పక్షం మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ,కింజరపు అచ్చెన్ననాయుడు దాదాపు విపక్షాలపై యుద్ధమే చేసారు.అచ్చెన్ననాయుడు,నారా లోకేష్‌ల నడుమ ఒక దశలో వాడి,వేడి చర్చలు జరిగాయి. ఎవ్వరు తగ్గని పరిస్థితి. ఈదశలో మండలి చైర్మన్ మోషేన్ రాజు సమ యస్ఫూర్తిగానే వ్యవహరించారు. ఒక్కవైపు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనే అధికార పక్షం ఆరోపణల నడుమ ఆయన చాలా సమన్వయంతో వ్యహరించి కౌన్సిల్‌ను నడిపించారు. రెండు అంశాల విషయంలో మండలి నుంచి వైకాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేసారు. సాధారణంగా శాసనసభలో ఆమో దితమైన బిల్లులను విపక్ష సభ్యులు అధికంగా ఉన్న కౌన్సిల్ లో మోదించడం అరుదు. అయితే శాసనమండలిలో బిల్లు విషయంలోకాక పెట్టించే చర్చ జరిగినా ప్రభుత్వం పెట్టినఅన్ని బిల్లులను ఆమోదించారు. ఒక సభ కీలకంగా బడ్జెట్‌పై జరి గింది.24-25 ఆర్థిక సంవత్సరం రెండు ఓటాన్ అకౌంట్‌లను ప్రభుత్వం కొనసాగించింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్స రం నాలుగు నెలలే ఉన్నా, పూర్తి స్థాయి ఏపీ వార్షిక ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే సందర్భం గా మంత్రిపయ్యావుల దేవుని చిత్రపటం ముందు ఆ దస్త్రాన్ని ఉంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తరువాత సీఎం చంద్రబాబును కలిసారు. మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్




మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావల కేశవ్ పేర్కొన్నారు.అసెంబ్లీలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగిస్తూ ఈ విషయం స్పష్టం చేసారు. మహిళల ఉచితబస్సు ప్రయాణానికి ప్రభు త్వం కట్టుబడిఉంది.త్వరలోనే ఈ సదుపాయాన్ని కల్పిస్తామ న్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధు లు కేటాయిస్తామని మంత్రి చెప్పారు. పేదరికం కారణంగా రాష్ట్రంలో ఏఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడ దనేదే తమ ప్రభుత్వఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికసాయం అందజేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. అదేవిధంగా, దీపం-2పథకం ద్వారా గృహిణులకు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు.ఈపథకం కింద ఇప్పటికే 5లక్షల మంది గృహిణులు లబ్ధిపొందుతున్నారని అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కార్యక్రమాలపై అమలుపై సీఎం చంద్రబాబు స్పష్టతతో ఉన్నారన్నారు. మాజీ ముఖ్య మంత్రి అసెంబ్లీ సమావేశాలకు రాకుంటే చట్టాలను అనుసరిం చి చర్యలుంటాయని ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టంచేసారు.అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని, మైక్ఇస్తే కట్‌చేస్తారని, ఎమ్మెల్యేలాగా రెండు నిమిషాలు మాట్లాడేందుకు అసెంబ్లీకివెళ్లడం ఎందుకని ఎమ్మెల్యే జగన్ అన్న విషయం తెలిసిందే. ఈ అంశంపైబీఏసీ మీటింగ్‌లో శాసనసభ స్పీకర్‌చింతకాయల అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు.జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యా నించారు. ఈ నెల 22వరకూ అసెంబ్లీ సమావేశాలు జరుగు తాయని, అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. 8 బిల్లులతో పాటు ప్రభుత్వ పాలసీలకు ఆమోదం తెలపాలని నిర్ణయించినట్లు స్పీకర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలని 39 శాఖలకు సంబంధించిన ప్రతిపాదనల గురించి తెలుసు కోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అధ్యయనంచేసి సభలో చర్చించాలన్నారు. ఎమ్మెల్యే లు తమ వెంట అనుచరుల్ని అసెంబ్లీకి తీసుకుని రావటం మానుకోవాలని?అసెంబ్లీ భోజనంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఎమ్మెల్యే అయినాభోజనం బాగుందని అంటున్నారా అంటూ అధికారులపై మండిపడ్డారు. సభ్యులకు వేరుగా, ఇతరులకు వేరుగా భోజనం పెట్టారా అంటూ నిలదీశారు. అందరికీ ఒకేలా భోజనం పెట్టామన్న అధికారులు తెలిపారు. ఒకేలా భోజనం పెడితే తానెందుకు నిలదీస్తానన్న సభాపతి ప్రశ్నించారు.తనకు ఫిర్యాదులు ఎందు కొచ్చాయో సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. అసెంబ్లీ అంటే తమాషా అనుకుంటున్నారా అంటూ అధికారులు, కాం ట్రాక్టర్‌పై సభాపతి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరికోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ప్రజా సమస్యల పై బాధ్యతాయుతమైన చర్చజరపడం సభ్యుల బాధ్యతని అన్నారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరై సీరియస్‌గా తీసు కోవాలని సూచించారు. చీఫ్ విప్,విప్‌లను రేపు ఖరారుచేస్తామని చంద్రబాబుతెలిపారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో సభలో చంద్రబాబు హుందాతనం చూశానని జన సేన పక్షనేత నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. కనీసం15 రోజులైనా అసెంబ్లీ జరగాలని బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్ రాజు ఆకాంక్షించారు.ఏపీ అసెంబ్లీలో రూ. 43,402కోట్లతో అగ్రికల్చర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినవ్యవసాయ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు రూ.43,402 కోట్లతో ఏపీ వ్యవసాయబడ్జెట్,రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు. భూసార పరీక్షలకు రూ.38.88కోట్లు విత్తనాల పంపిణీకి రూ.240కోట్లు,ఎరువుల సరఫరాకు రూ.40 కోట్లు, పొలం పిలుస్తోంది రూ.11.31 కోట్లు. డిజిటల్ వ్యవసాయం రూ. 44.77కోట్లు,-వ్యవసాయ యాంత్రీకరణ 187.68 కోట్లు, వడ్డీలేని రుణాలు రూ.628 కోట్లు -అన్నదాత సుఖీభవ రూ. 4,500కోట్లురైతు సేవాకేంద్రాలురూ.26.92కోట్లు వాటిద్వారా ఎరువుల పంపిణీ ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్ రూ.44.03 కోట్లు పంటలబీమా రూ.1,023 కోట్లు వ్యవసాయ శాఖ రూ. 8,564.37 కోట్లు.ఉద్యానశాఖ రూ.3,469.47 కోట్లుపట్టు పరిశ్రమ రూ.108.44 కోట్లువ్యవసాయ మార్కెటింగ్ రూ. 314.8 కోట్లు సహకారశాఖ రూ.308.26 కోట్లుప్రకృతి వ్యవ సాయం రూ.422.96 కోట్లు ఉచిత వ్యవసాయ విద్యుత్ రూ.7,241.3కోట్లు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ రూ. 14,637.03 కోట్లు తదితర కేటాయింపులు జరిపారు. ●

---

తమిళనాడు

# 'తెలుగు' రగడ!

ఎ.వి.వి ప్రసాద్

సినిమా రంగంలో పేరుసాధించిన నటీనటులు గాని, ఇతర విభా గాలకు చెందిన వారుగాని యథే చ్ఛగా ఏదైనా మాట్లాడవచ్చునా? ఇతర ఏరంగంలోకైనా ప్రవేశించి అక్కడ కూడా రాజ్యమేలేప్రయత్నం చేయవచ్చునా? చాలా కాలం నుంచే చర్చనీయాంశమవుతున్న విషయం ఇది. ఇటీవల నటి కస్తూరివ్యాఖ్యలు వివాదంతో ఈచర్చ మరో సారి తెరపైకి వచ్చింది. నటీనటులు సినిమా రం గంలో పాపులరైన తర్వాత వ్యాపారరంగంలోకో, రాజకీయ రంగంలోకో ప్రవేశించడం, అక్కడ కూడా కొందరు రాణించడం సాధారణమైపోయిం ది. దక్షిణాదిలో తమిళనాట ఈధోరణి ఎక్కువగా కనిపిస్తుంది.దక్షిణాదిలోని నాలుగు ప్రధాన భాషల చలన చిత్రరంగాలు మద్రాసు (చెన్నై) లోనే మొదటి నుంచి వర్ధిల్లడంతో ప్రభావం పరస్పరం పడి తమిళుల తర్వాత తెలుగు నటీ నటులు రాజకీయాలలో రాణిస్తూవచ్చారు. కొంద రు వ్యాపార రంగంలోను ప్రముఖులయ్యారు. మరికొందరు సాహిత్య, ఆధ్యాత్మిక రంగాల్లోను రాణించిన వారున్నారు. అయితే కొందరు మిడి మిడిజ్ఞానంతో 'వాక్ స్వాతంత్ర్యం' ఉన్నది కదా అని యథేచ్ఛగా ప్రకటనలు చేస్తేనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవలి కస్తూరి వివా దం అటువంటిదే. తమిళనాడులోనితెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు ఆమె అరెస్టయ్యేవరకు తీసుకు వెళ్లాయి.గత శనివారం (16,నవంబరు) కస్తూరిని హైదరాబాద్‌లో అరెస్టు చేసి చెన్నైలోని ఎగ్మూర్ కోర్టులో హాజరు పరచగా ఆమెకు 14 రోజుల రిమాండ్‌విధించి జైలుకు పంపించారు. అయితే తాను 'సింగిల్ మదర్'ననీ 'స్పెషల్లీ ఏబుల్డ్ చెల్డ్' ఉన్నదనీ చెప్పడంతో, కోర్టు సానుభూతితో కేసు ను విచారించి ఐదురోజులలోపునే బెయిలు మం జూరు చేసింది.అయితే అసలు వివాదం అక్కడి తో ముగియలేదనే చెప్పాలి.అది మరికొన్ని మలు పులు తిరుగుతూ కొత్తవివాదాలను సృష్టిస్తున్నట్లు గా కనిపిస్తోంది.నవంబరు 4న తమిళ బ్రాహ్మణ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కస్తూరి శంకర్ మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వచ్చినవారే తెలుగువారని వ్యాఖ్యా నించారు. అదే తర్వాత సంచలనంగా దుమారం రేపింది. అటు తమిళులు, తెలుగువారు కూడా తీవ్రంగానే స్పందించారు. అప్పట్లో అలా వచ్చిన తెలుగువారందరు ఇప్పుడు తమది తమిళజాతి అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని కూడా ఆ సమావేశంలో కస్తూరి వ్యాఖ్యానించ డం మరింత వివాదాస్పదమైంది. ఈ వివాదం ఎక్కడిదాకా వెళ్లిందంటే తమిళులు, తెలుగువారి పుట్టుపూర్వోత్తరాలను సైతం బయటకు లాగింది. మళ్లీ వాటిపై వివాదాలు. అఖిల భారత తెలుగు సమ్మేళనం తరపునఎగ్మూ ర్ పోలీసు స్టేషన్‌లోకేసు నమోదవడంతో సమన్లు తీసుకొని పోలీసులు వెళ్లా రు కానీ ఆమె చెన్నైలో లేకపోవడంతోపరారైనట్లు ప్రకటించారు. తర్వాత హైదరాబాద్‌లోపట్టుబడిన కస్తూరిని పోలీసులు చెన్నై కి తరలించారు. తాను తెలుగువారికి వ్యతిరేకంగా మాట్లాడలేదనీ,తనవ్యాఖ్య


నటి కస్తూరి

లను కొందరు వక్రీకరించారనీ అంటున్నా సోషల్ మీడియాలో ఆమె విడియోలు హల్‌చల్ చేస్తూ వాస్తవమేమిటో వెల్లడిస్తున్నాయి. డిఎంకె పార్టీని విమర్శించినట్లుగా ఉన్నా,ఆమెవ్యాఖ్యలు తెలుగు వారిని కించపరిచేవిగా కూడా ఉన్నాయన్నదే పలువురి అభిప్రాయం.నిజానికి ఏడుకోట్ల తమిళ నాడు జనాభాలో రెండు కోట్లుపైగా తెలుగువారు న్నారు.ప్రభుత్వ ఖజానా లెక్కలప్రకారం చూసినా చెన్నైలో తెలుగువారు 48శాతం ఉన్నారు. మిగి లిన భాషలవారు 15శాతంఉంటే తమిళులు 37 శాతం వరకుఉన్నారు. అంటే మెజారిటీ తెలుగు వారిదే. తెలుగువారంటే కొన్ని వందల యేళ్లుగా తమిళనాడులో స్థిరపడిన తెలుగువారి సంతతి. చరిత్రలోకి వెళ్తేచాలా ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. తమిళనాడులోని మెజారిటీ ప్రాం తాలలో తెలుగువారిదే ఇప్పటికీ ఆధిక్యం.తెలుగు ఓట్లను కాదనుకునే ఏ రాజకీయ పార్టీ అక్కడ లేదనే చెప్పాలి. ప్రస్తుతం స్టాలిన్ ప్రభుత్వంలో కూడా ఐదుగురు మంత్రులు తెలుగువారే. అన్నా డిఎంకె, డిఎంకె పార్టీలలోని ముఖ్యులలో చాలా మంది తెలుగువారే. డిఎంకె అధినేత అయిన స్వర్గీయ కరుణానిధిగాని,అన్నా డిఎంకె అధినేత్రి అయిన స్వర్గీయ జయలలితగాని తెలుగుమూలా లున్నవారే. కొచ్చిన్‌లోనో, త్రివేంద్రంలోనో విని పించని తెలుగు చెన్నైలో వినిపిస్తుంది. భాషా వాదం, ద్రవిడవాదం ప్రబలిన తర్వాత అక్కడి తెలుగువారు కూడా తమమూలాలను మరుగుప రుచుకొంటున్నారు గాని తమిళనాడులోని అధిక శాతం ప్రాంతాలలో ఎవరిని కదిలించినా తెలుగే వినిపిస్తుంది.ఇంకా ఆశ్చర్యం కలిగించే మరో విష యం చెన్నైనగర నిర్మాణానికి ఆద్యులు తెలుగు వారే.చరిత్రపుటలు తిప్పితే ఈవిషయంతెలుస్తుం ది. వీటిలో ఎన్నివిషయాలు కస్తూరికితెలుసునో, లేదో కానీ అనవసరమైన వ్యాఖ్యలుచేసి వివాదం లో చిక్కుకొన్నారు. తాను డిఎంకెను విమర్శించే నేపథ్యంలో తెలుగువారికీ అన్యాయం జరిగిందని చెప్పాను కానీ తూలనాడలేదని సమర్థించుకోవడా నికి ఆమె ప్రయత్నించారు కానీ దానికి తగిన పబ్లిసిటీ లభించకపోవడంతో వివాదం రాజుకొం టూనే ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనకు ముందు తమిళనాడులో స్థిరపడిన తెలుగువారిని 'స్థానికులు'గానే పరిగణిస్తూ బ్రాహ్మణులను మా త్రం పరాయివాళ్లుగా భావించడమేమిటంటూఆమె మరోప్రశ్న కూడావేశారు.ఇది కూడా చాలా వివా దాస్పదమైంది.కులాల పేరుచెప్పి ఆమె పాపులర్ అవుదామనుకొంటున్నారంటూ కొందరు ఆగ్రహిం చడంతో తన అభిప్రాయం అది కాదంటూ మళ్లీ ఆమె నాలుక్కరుచుకున్నారు.ఆమె ఇలాఏదోఒకటి అనడం, అది వివాదాస్పదమైతేతాను అలా అన లేదనడం ఇటీవల చాలాసార్లు జరిగింది. కేవలం వివాదాలతోనే పాపులర్ కావాలనుకుంటే అది ఎంతమాత్రం మంచిదికాదనే చెప్పాలి. కస్తూరి వ్యాఖ్యలతో తమిళనాడులోని తెలుగు సంఘాలే గాక హైదరాబాద్‌లోని తెలుగు ప్రముఖులుకూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేశారు. ఆమె ఇప్పటికైనా తన పొరబాటును గ్రహించి దానికి తగిన విధంగా వివరణ ఇస్తే బాగుంటుంది. ●

---

ఇజ్రాయెల్

# అధినేతలకు అరెస్టు వారంట్లు!

గన్ని మోహన్

సరిహద్దుదేశాల్లో కొనసాగుతున్న యుద్ధకాండ ఆదేశాల్లోనిసామా న్య పౌరులకు జీవించడం కష్టంగా మారిపోతోంది. ఆధిపత్య ధోరణులు, సామ్రాజ్యవిస్తరణ కాంక్షలు పెరిగిపో తున్న నేటి తరుణంలో అధినేతలపై అంతర్జాతీయ కోర్టు జారీచేసిన అరెస్టు వారంట్లు ఈవారంలో ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసా యి. తాజాగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజ మిన్ నెతన్యాహు, ఆయన రక్షణశాఖలో పని చేసిన యోవ్ గ్యాలంట్‌లపై అంతర్జాతీయ కోర్టు అరెస్టువారంట్లు జారీచేసింది. హేగ్‌లోని అంత ర్జాతీయ న్యాయస్థానం పబ్లిక్‌ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ ఇందుకు సంబంధించిన ఆధారాలను నివే దించి నెతన్యాహుపై అరెస్టువారంట్లు జారీచేయా లని కోరారు. మొత్తం 124 మంది సభ్యదేశాల ఆమోదం ఉన్న ఈ అంతర్జాతీయ న్యాయస్థానం లో వాస్తవానికి ఇజ్రాయెల్, అమెరికాల ప్రాతి నిధ్యం లేదు. అదేవిధంగా రష్యాకూడా లేదని పుతిన్ వాదన వినిపిస్తున్నారు. నెతన్యాహుకు ముందే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై సాగించిన దండయాత్రలో యుద్ధనేరాలకు పాల్ప డ్డారంటూ ఆయనపైనా అరెస్టు వారంట్ అయిం ది. అయితే ఇప్పుడు గమనించాల్సింది ఏం టంటే ఈ ఇరువురు అధినేతలు కూడా ఈ వారంట్లను ఖాతరు చేయడంలేదు. నెతన్యాహు అయితే తనను ఏశక్తి కూడా అడ్డుకోలేదని, ఇజ్రాయెల్ ప్రజల రక్షణకోసం తాను చేస్తున్న ప్రతి చర్యను అడ్డుకునే శక్తి ఏదీ లేదంటూ బహిరంగంగానే వ్యాఖ్యలు చేసారు.అలాగే రష్యా అధినేత పుతిన్ కూడా అంతర్జాతీయ కోర్టు పరిధిలోకి తాము రామంటూ తనపై జారీచేసిన అరెస్టు వారంట్ కేవలం అవాస్తవాలను ఆధా రంగా చేసుకుని జారీ చేసిందేనని అన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ కోర్టు ఒక అధినేతపై వారంట్ జారీ చేసిందంటే ఇకపై ఆ నేత ఏ దేశానికి వెళ్లినా అంటే కోర్టు ఏర్పాటు కోసం రోమ్‌లో జరిగిన ఒప్పందంపై సంతకాలు చేసిన 124 దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు చేయవచ్చు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయ కుడు, మంత్రి లేదా ప్రధాని అధ్యక్షుడు ఇలా ఎవరైనా సరే వారిని ఆ దేశం అరెస్టుచేసి అంత ర్జాతీయ న్యాయస్థానం ముందు నిలబెట్టే వెసులుబాటు ఉంది. నెతన్యాహు యుద్ధంతో పాటు మానవతా తప్పిదాలు కూడా చేసారని అవన్నీ యుద్ధనేరాల కిందకే వస్తాయంటూ చీఫ్ పిపి కరీమ్‌ఖాన్ పేర్కొంటున్నారు.వాటిలో పౌరు లకు మందులు, నిత్యావసరాలంటే ఆహారం, విద్యుత్, మంచినీరు, వంటివి అందకుండా చేయడం, చివరకు అంతర్జాతీయ మానవతా సాయాన్ని కూడా నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టారని అభియోగాలు నమోదయ్యాయి. ఇప్పటికే ఐక్యరాజ్యసమి తిలోని మానవహక్కుల కమిటీ అటు ఉక్రెయిన్ లోను, ఇటు గాజాస్ట్రిప్‌లో ను కూడా రష్యా, ఇజ్రా యెల్‌లు యుద్ధనేరాలకు పాల్పడినట్లు నివేదికలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తా జాగా ఈవారంట్లపై సభ్య దేశాలు స్పందించాయి.


బెంజమిన్


ప్రత్యేకించి నాటోదేశాల్లో ఇజ్రాయెల్ అధినేత కనుక పర్యటిస్తే ఏ క్షణంలోనైనా అరెస్టు చేయ వచ్చు. అయితే మిత్ర దేశాలైన అమెరికా, ఉత్తర కొరియా వంటిదేశాలు ఈ వారంట్లను ఖండించా యి. ఇజ్రాయెల్ నేతకు భద్రత అనివార్యం అవుతుందని కూడా భరోసా ఇచ్చాయి. ఇక ఫ్రాన్స్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాల్లో కనుక పర్యటనకు వెళితే ఇజ్రా యెల్ ప్రధాని నెతన్యాహును ఆ దేశాలు అరెస్టు చేసే ప్రమాదం లేకపోలేదు. అయితే ఆదేశాల ధోరణులను బట్టి ఈ అరెస్టులు ఉంటాయి. గతంలో ఉక్రెయిన్ యుద్ధనేరాలపై అరెస్టువారం ట్లు జారీ అయిన రష్యా అధ్యక్షుడు పుతిన్ మంగోలియాలో పర్యటించారు. ఆ దేశం కూడా ఐసిసిలో సభ్యదేశమే. అయితే ఎలాంటి అరెస్టు లు చేయ బోమనిముందే తెగేసి చెప్పింది. దీని తో ఆనాడు పుతిన్ అరెస్టు అంశం తెరపైకి రాలేదు. అలాగే పుతిన్ చైనా, ఉత్తరకొరియా ఇతర నాటో వ్యతిరేక కూటమి దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు కాబోరన్న ధీమా ఉంది. ఇప్పుడు అదేవిధంగా ఇజ్రాయెల్ ప్రధానికి సైతం అమెరికా మిత్రదేశాలన్నీ కూడా భద్రత కల్పించే అవకాశాలు కూడా లేకపోలేదు.ఇప్పటికే అమెరికా ఈ వారంట్ల జారీని తీవ్రంగా ఖండించింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఏర్పాటుకు 1998 లో రోమ్‌లో జరిగిన అంతర్జాతీయ ఒప్పందంలో 124 దేశాలు సంతకాలు చేసాయి. అందులో యుకె కూడా ఉంది. ఐసిసి చట్టాన్ని 2001లో యుకె కూడా ఆమోదం తెలిపింది. ఈ చట్టం ప్రకారం ఎవ్వరైనా సరే ఐసిసి అరెస్టు వారెంట్ జారీ అయి తమ దేశంలోకి వస్తే వాటి ఆధారం గా అదుపులోకి తీసుకుని ఆదేశ కోర్టులో హాజ రు పరిచి ఆ తర్వాత హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. అప్పుడు ఆ కోర్టు విచారణ ప్రారంభిస్తుంది. ఇప్పుడు ఇజ్రా యెల్ మిత్రదేశాలు అమెరికాతోపాటే అగ్రరాజ్యం మిత్రదేశాలు కూడా అమెరికా నిర్ణయాన్ని గౌర వించాల్సి ఉంటుంది. అలాగే అర్జెంటీనా కూడా అరెస్టు వారంట్లు జారీ చేయడాన్ని ఖండించింది. యూరోపియన్ యూనియన్ మాత్రం అంతర్జా తీయ చట్టం జారీచేసిన వారెంట్లను గౌరవించా ల్సి ఉంటుందని, న్యాయసూత్రాలకు అనుగుణం గా నడుచుకోవాల్సిందేనని చెపుతూ యూరోపి యన్ యూనియన్‌లోని దేశాల్లో ఎక్కడ పర్య టించినా అరెస్టు అవకాశం లేకపోలేదన్న సంకే తాలిచ్చింది. అందువల్లనే ఇప్పుడు రష్యా అధ్య క్షుడు పుతిన్‌కానీ, ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కానీ తమ మిత్రదేశాలు మినహా మరెక్కడా పర్యటనకు వెళ్లకపోవచ్చు. అయితే పుతిన్‌లాంటి మొండిధైర్యం నెతన్యాహులోకూడా అంతకుమించే ఉన్నాయి. అందువల్ల ఇద్దరూ కూడా ఇప్పుడు ఐసిసి వారెంట్లను బేఖాతర్ చేసిన నేతలుగా ప్రస్తుతం చరిత్రకెక్కారు.అయితే ఐసిసి ఏవిధంగా స్పందిస్తుందన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్న. ఐసిసి భవిష్యత్ కార్యాచరణ ఆధారంగానే ఈ నేతల భవిష్యత్తు ఉంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

---

# దేశంలో ఈ కీచకపర్వం ఇంకెన్నాళ్లు?

యేచన్ చంద్ర శేఖర్

డిసెంబర్ 2012లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ అ(హ)త్యాచార సంఘటన యావత్ దేశాన్ని కుదిపేసిన నేప థ్యంలో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నేరస్థులను ఉక్కుపాదంతో నలిపివేసేందుకు లోక్‌సభలో మార్చి19, రాజ్యసభలో మార్చి 21,2013 నిర్భయ చట్టం" ఆమోదం పొంది అమలులోకి వచ్చినప్పటికీ పరిస్థితిలో వీస మెత్తు మార్పుకూడా రాకపోవడం అత్యంత శోచనీయం. దేశంలో సగటున ప్రతి 16.6 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోందన్న విషయం మనలో ఎందరికి తెలుసు? నేష నల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) అధ్యయనం ప్రకా రం రాజస్థాన్‌లో ప్రతి గంట37 నిమిషాలకు, ఉత్తరప్రదేశ్ 2 గంటల 22 నిమిషాలకు అత్యాచారాలు జరుగుతుండగా తరువాత స్థానాల్లో మధ్యప్రదేశ్, మహారాష్ట్రలున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ప్రతి 14 గంటల 6 నిమిషాలకు,తెలంగాణలో 10 గంటల 45 నిమిషాలకు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నట్లు ఎన్‌సి ఆర్ బి నివేదిక ద్వారా తెలుస్తోంది. మన దేశంలో కొన్ని కఠినమైన చట్టాలున్నప్పటికీ అవి అత్యాచారాలను అరికట్టడంలో నిస్సహాయంగా మిగిలిపో తున్నాయి. కోల్కతాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసు దావానలంలా వ్యాపించి దేశవ్యాప్తంగా వైద్యుల నిరసనల కు, ప్రజాందోళనలకు దారితీసింది. ఈ సంఘటన వెలుగు లోకి వచ్చినప్పటి నుండి విభిన్న కథనాలు,దిగ్భ్రాంతికరమైన నివేదికలు బయటకు వస్తుండడంతో పోలీస్‌శాఖ మాత్రం వాటిని నిరాధారమైన నివేదికలుగా కొట్టిపారేస్తూ, నిర్ధారణ లేకుండా నకిలీ సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ప్రతి ఒక్క రినీ కోరింది. బాధితురాలి ఎముకలు విరగడం లాంటి వార్త లను, ఇతర కోణాలను ఆశాఖ ఇప్పటికే తోసిపుచ్చింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి, హోం మంత్రి స్వయంగా తానే అయినప్పటికీ, మమతా బెనర్జీ ఈ కేసులో పరోక్షంగా నిందితులను కాపాడేందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తు న్నారని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కోల్కతా హై కోర్టు కేసును సిబిఐకి అప్పగించింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు నేరాన్ని ఉదయమే గుర్తించినప్పటికీ కళాశాల ప్రిన్సిపాల్ అది ఆత్మహత్య అన్న ట్లు సమాచారం అందించే ప్రయత్నంచేయడం, మృతదేహం బాధితురాలి బంధువులకు అప్పగించిన మూడు గంటల తరువాత రాత్రి 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుశాఖ, కళాశాల అధికారుల వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ దర్యాప్తు నివేదికను 24గంటల్లో సమర్పించాలని ఆదేశించింది. ఇది లా ఉండగా ఇటీవల మహారాష్ట్ర, బద్లాపూర్‌లోని ఓ పాఠశా లలో నాలుగేళ్ల బాలిక టాయిలెట్లో ఉండగా శుభ్రం చేసే నెపంతో లోపలికెళ్ళిన స్వీపర్ వారిపై లైంగిక వేధింపులకు పాల్పడడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దేశ వ్యాప్తంగా ఇలాంటి ఉదంతాలు ప్రతిరోజు చోటుచేసుకుంటూనే ఉన్నప్ప టికీ కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. 2012లోనే లైంగిక వేధింపులనుండి బాలలను రక్షించడానికి భారత ప్రభుత్వం లైంగిక నేరాల నుండి పిల్లలరక్షణ చట్టాన్నిఆమో దించినప్పటికీ 2016 నుండి 2022 నాటికి బాలికలపై అత్యాచారాలు 96.8శాతం అధికంకాగా కేవలం 2022 లోనే 38,911 కేసులు నమోదుకావడం మానవత్వం ఉన్న ఎవరివెన్నులోనైనా వణుకు పుట్టించకమానదు. ఇలాంటి నేరాలలో కనీసశిక్షను 10సంవత్సరాల నుండి జీవిత ఖైదు గా పొడిగించే అవకాశంతోపాటు బాధితవ్యక్తి 12ఏళ్ల లోపు ఉంటే మరణశిక్ష విధించడం, నేరస్తుడు 16ఏళ్ల వయస్సు దాటితే బాలనేరస్థుడిగా పరిగణించకపోవడం లాంటి మార్పులు చేసినప్పటికీ కేసుల సంఖ్యలో తగ్గుదల ఉండ డం లేదు. కారణం 2019నాటి ఎన్సీఆర్బీసమాచారం ప్రకారం, దేశంలో ప్రతిరోజూ సగటున 88 అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ 27.80 శాతం కంటే తక్కువ కేసులలో మాత్రమే నేరం నిరూపించబడి నేరస్తులు శిక్షింపబడుతున్నా రు. నేర నిరూపణ శాతం తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, 90శాతం కేసులలో నేరస్థులు నిర్దోషులుగా శిక్ష నుండి తప్పించుకుంటున్నారని సుప్రీంకోర్టు కూడా అభి ప్రాయపడింది. అత్యాచారం ఒక క్రిమినల్ నేరం కావడం,



దీని విచారణకు నిర్దిష్టమైన కాల పరిమితి లేకపోవడంతో కీలకమైన సాక్ష్యాలను సులభంగా తారుమారు చేయగలగడం వల్ల తగినంత సమయం గడిచిపోతే అత్యాచారం నేరం జరి గిందని నిరూపించడం కష్టమవుతుంది.అత్యాచారం నేరాన్ని నిర్ధారిస్తున్నప్పుడు రుజువు చేయవలసిన బాధ్యత ఎల్ల ప్పు డూ ప్రాసిక్యూషన్‌పై ఉంటుంది. శిక్ష కూడా దాదాపు పూర్తి గా ప్రాసిక్యూట్రిక్స్ సాక్ష్యంపై ఆధారపడి ఉంటుంది. దీనితో పాటు చట్టంపట్ల నేరస్థులలో భయం లేకపోవడం, అందు బాటులో ఉన్న చట్టాల అమలులో అలసత్వం, పేలవమైన పోలీస్ న్యాయ వ్యవస్థలు, నేరస్థుడు(లు) పలుకుబడి వర్గా నికి చెందినవారైతే బాధిత వ్యక్తి వారి బంధువులు చట్టపర మైన చర్యలకు వెనుకంజ వేయడం, ఒకవేళ వారు ధైర్యం చేసి అందుకు ఉపక్రమించినప్పటికీ కేసులో పురోగతి ఉండ కపోవడం నేరస్థులు పెట్రేగిపోవడానికి కారణమవుతున్నా యి. దేశంలో ఇలాంటి అమానవీయ సంఘటనలు జరిగిన ప్పుడు సాధారణ ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, స్త్రీ అభ్యుదయ సంఘాలు అత్యంత ఆవేశకావేశాలతో పాలపొంగులా అట్టుడికి పోయి కొవ్వొత్తు ల ర్యాలీలు, బంద్‌లు,రాస్తారోకోలు, జిందాబాద్,ముర్దా బాద్ నినాదాలతో హోరెత్తిస్తారు. కొన్ని టీవీ ఛానెళ్లు తమ టీఆర్పీ పెంచుకోవడం కోసం బ్రేకింగ్‌లు, వరుస కథనాలను ప్రసారం చేస్తూ స్వీయ లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తుంటా యి. అంతేతప్ప సమస్య మూల కారణాలను తెలుసుకుని దానిని పరిష్కరించేందుకు నడుం బిగించరు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కూడా కేవలం చట్టాలు రూపొందించి చేతులు దులుపుకుంటాయి తప్పనిర్దిష్టమైన కార్యాచరణతో సమస్య పూర్వాపరాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి పరిస్థితిని మెరుగుపరచే ప్రయత్నం చేయవు.దీనికితోడు పోలీసుశాఖ,మనన్యాయ వ్యవస్థ ఉదాసీన వైఖరి కూడా పరిస్థితి నానాటికీ మరింత దిగజారేందుకు దోహదపడుతు న్నాయి. ఇలాంటి సంఘటనలో సాధారణంగా పరువుకు భయపడి కొందరు బాధితులు ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోగా,మరికొన్ని సందర్భాలలో పోలీసులు త్వరితగతిన నిందితులను గుర్తించి కేసులు నమోదుచేసి నేరారోపణను రుజువు చేసే సాక్ష్యాలను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టకపోవడం, న్యాయస్థానాలు ఇలాంటి కేసులను కూడా సాధారణ కేసుల మాదిరిగా వాయిదా వేయడంతో నేరస్థులలో పరివర్తనరాకపోగా మరిన్ని అఘాయిత్యాలకు కారణమవుతోంది. 16 డిసెంబర్ 2012 నాటి నిర్భయ నేరం ఋజువు కావడంతో 13మంది నేరస్థులలో నలుగురికి ఢిల్లీన్యాయస్థానం సెప్టెంబర్ 2013 లో ఉరిశిక్ష విధించగా మార్చి 2014 హైకోర్టు ఆ తరువాత మే 2017లో సుప్రీం కోర్టు ఉరిశిక్షను ఖరారుచేసాయి. నేరస్థుల క్షమాభిక్ష అభ్యర్థ నను జనవరి 2020రాష్ట్రపతి తోసి పుచ్చడంతో, ఎట్టకేలకు న్యాయమూర్తి జస్టిస్ ధర్మేందర్ రాణా ఉత్తర్వుల మేరకు ఫిబ్రవరి 1, 2020న తీహార్ జైలులో ఉరితీసారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు ఉపాధ్యాయులు పాఠ శాల స్థాయి నుండి విద్యార్థులకు ఈ విషయంపై అవగా హన కల్పించడం, ఇలాంటి చర్యలకు పాల్పడడం అపరా ధం అన్న భావన వారి మదిలో బలంగా నాటుకు నేలా చెయ్యడంతోపాటు తల్లిదండ్రులు ఖచ్చితంగా తమ సంతా నం కోసం కొంత సమయం కేటాయించి ప్రత్యేకంగాహార్మోన్ల ప్రభావం అధికంగా ఉండే యుక్తవయసులో వారి ప్రవర్త నను నిశితంగా గమనిస్తూ వారు సత్ప్రవర్తన దిశలో పయ నించేలా చేయూతనందించాలి. అత్యాచార సంఘటనలలో నేరస్థు లను కఠినాతికఠినంగా శిక్షించాలి. ఈ శిక్ష కొన్ని నెలలు/ యేళ్లు జైలుశిక్ష, జరిమానాతో సరిపెట్ట కూడదు. భారత రాజ్యాంగం ద్వారా సిద్ధించే అన్ని హక్కులను, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌం ట్లను కనీసం పదేళ్లపాటు రద్దు చేయాలి. అవసరమైతే చట్ట సవరణ చేసేందుకు అన్ని రాజకీయపార్టీలుఏకతాటిపైకి రావాలి. ప్రగతిశీల భావాలు గల సాధారణ పౌరులు, స్వ చ్ఛంద సంఘాలు ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలపై వత్తిడి పెంచే బాధ్యతను తమ భుజస్కంధాలపైవేసుకోవాలి. భారత న్యాయ వ్యవస్థ ఈ సమస్య తీవ్రత దృష్ట్యా, కేసు లను విచారించడానికి ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు విచారణప్రక్రియ పూర్తి చేయడానికి నిర్దిష్టమైన కాలపరిమితి విధించాలి. ●

## ఇండియా కూటమి కుట్రలకు ప్రజలు గుణపాఠం

**- ఒంగోలు ఇంచార్జి యోగయ్య - ఒంగోలులో బిజెపి శ్రేణులు సంబరాలు**



**ఒంగోలు టౌన్, నవంబర్ 23, (ప్రభాతవార్త)**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో బిజెపి శ్రేణులు స్థానిక చర్చి సెంటర్లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు అసెంబ్లీ ఇన్చార్జ్ వై.సిహెచ్. యోగయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా కూటమి ఎన్ని కుట్రలు చేసినా మహారాష్ట్ర ప్రజలు ఓటుతో గుణపాఠం నేర్పారని, బిజెపి ఇచ్చిన ఏక్ హై తో సేఫ్ హై నినాదంతో ఏకతాటిన మహాయుతి కూటమికి జై కొట్టారన్నారు. సుడో సెక్యులర్ పార్టీల ఓటు బ్యాంక్ రాజకీయాలకు కాలం చెల్లిందని తేలిపోయిందని, ఎన్డీఏ కూటమితోనే దేశ అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఫలితాలు జాతీయ వాదానికి అనుకూలముగా వచ్చాయని. రాహుల్ గాంధీ దేశ ప్రజలను కులాలవారీగా విభజించాలని చూస్తూ ప్రపంచ దేశాలలో భారత దేశ పరువు తీస్తున్నాడని. ఈ ఫలితాలు చూసిన తరువాతైనా కాంగ్రెస్ పార్టీ కుహనా లౌకిక వాదులకు గుణపాఠం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిద్దలూరి ఆంజనేయులు. ı.సీతారామయ్య. రాయపాటి అజయ్. మాకినేని అమరసింహ, అనిల్, విజయ్ మోదీ, ఆంజనేయులు, రవి యాదవ్, మధు యాదవ్, కటారి సుధాకర్ యాదవ్, రాజు యాదవ్, ప్రసాదరావు, గుజ్జల సత్యనారాయణ, గుజ్జు రంగనాథ్. శివ తదితరులు పాల్గొన్నారు .



## స్మార్ట్ మీటర్లు ఆపాలి

**- అదానీని అరెస్టు చేయాలి - సిపిఎం డిమాండ్**



**ఒంగోలు టౌన్, నవంబర్ 23, (ప్రభాతవార్త)**
స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని, అవినీతికి పాల్పడ్డ అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ సెకి నుండి రాష్ట్ర డిస్క్ లు విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు అదానీ గ్రూప్ ముడుపులు చెల్లించినట్లు అమెరికా కోర్టులో వ్యాజ్యం నేపథ్యంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. విద్యుత్ భారాలు మోపడంలో భాగంగానే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, తక్షణమే విరమించుకోకుంటే ప్రజా వ్యతిరేకత చవిచూడక తప్పదన్నారు. కార్యక్రమానికి నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షత వహించగా నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కె.రమాదేవి, వి.బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ సమస్యలపై కాలనీవాసులు ధర్నా

**ఒంగోలుటౌన్, (ప్రభాతవార్త)**




ఒంగోలు త్రోవగుంట వద్ద ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆటోనగర్ సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎన్నో సంవత్సరాల నుంచి పరిష్కరించని ప్రధాన రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు సమస్యలు నేటికీ పరిష్కారం కాకుండా ఉండటంతో సమస్యల పరిష్కారం కొరకు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆదం షరీఫ్ కార్యదర్శి సత్యన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా.. పాలకులు మారుతున్నా.. అధికారులు మారుతున్నారు కానీ మా సమస్యలు మాత్రం తీరటం లేదని వాపోయారు. ఏపీఐఎస్సీ అధికారులు కూడా పట్టించుకోవట్లేదని ప్రధానంగా ఆటోనగర్లో వందల మంది కార్మికులు జీవనం సాగిస్తుండగా రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు లేక ఎన్నో సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతూ వాటి పరిష్కారం కొరకు నేటికీ ప్రయత్నించిన తీరకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ధర్నా చేయటం జరిగిందని సంబంధిత అధికారులు వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని ఈ ధర్నా నిర్వహించడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు ఆదం షరీఫ్ కార్యదర్శి సత్యన్ తెలియజేశారు

## మద్యం షాపు యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి

**- డీఎస్పీ శ్రీనివాసరావు**

**నాగులుప్పలపాడు, నవంబర్ 23, (ప్రభాతవార్త)**



మద్యం షాపు యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒంగోలు సబ్ డివిజన్ పోలీసు అధికారి రాయపాటి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లోని వైన్ షాపు ఓనర్స్‌తో సమావేశాన్ని ఒంగోలు రూరల్ సర్కిల్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈ సమావేశం నందు బెల్టు షాపులు, ఎమ్మార్పీ రేట్లకు మించి మద్యం అమ్మకం చేపట్టరాదన్నారు. టైమింగ్స్ పాటించాలన్నారు. బెల్టు షాపులు ఉంటే దానికి సంబంధిత వైన్ షాపు ఓనర్లని ఇక నుంచి కేసులు బుక్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి షాపులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

**పలు వాహనాలకు జరిమానాలు..**

ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్. శ్రీకాంత్ బాబు గారి ఆధ్వర్యంలో సంతనూతలపాడు మెయిన్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు జరిగినవి. ఈ తనిఖీల్లో భాగంగా మొత్తం 21 వాహనాలకు అనగా లైసెన్స్ లేని టిప్పర్లు, అధిక లోడుతో వెళ్తున్న ఆటోలకి, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న మోటార్‌సైకిళ్ళకు రూ.34,270/- రూపాయల అపరాధ రుసుము వసూలు చేయడమైనది. ఈ తనిఖీల నందు రూరల్ సీఐతో పాటు తన ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం ధ్వంసం

**టంగుటూరు, నవంబర్ 23, (ప్రభాతవార్త)**



టంగుటూరు పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన అక్రమ మద్యం కేసుల్లో 380 క్వార్టర్ బాటిల్స్, 16 ఫుల్ బాటిల్స్, మూడు బీరు బాటిళ్లను ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఎక్సైజ్ డీఎస్పీ పీఈ వెంకట్, సింగరాయకొండ సీఐ హజ రత్తయ్య, ఎక్సైజ్ సీఐ ఈశ్వరరావు, టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, టంగుటూరు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో 30 కేసుల్లోని 399 బాటిళ్లను, నాటుసారా సంబంధించిన కేసులలోని 15 లీటర్ల నాటుసారాయిని టంగుటూరులోని కొండపి ఫ్లైఓవర్ వద్ద శనివారం ధ్వంసం చేశారు.

## చందలూరు పాఠశాలలో జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ సెలక్షన్స్

**దర్శి, నవంబర్ 23, (ప్రభాతవార్త)**



దర్శి మండలం జడ్పీహెచ్ఎస్ చందులూరు పాఠశాల నంద జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీల్లో ముండ్లమూరు మండలం జడ్పీహెచ్ఎస్ వేముల పాఠశాలకు చెందిన ఈ.భవాని, కే.లలిత, ఎం.దుర్గాలక్ష్మీ, జి.దివ్య అను నలుగురు విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.




## సియం నారా చంద్రబాబుతో ఎమ్మెల్యే దామచర్ల భేటీ..

**ఒంగోలు, (ప్రభాతవార్త)**



ఒంగోలు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు చర్చించారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబుతో వారిద్దరు సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు గురించి ప్రధానంగా చర్చించారు.

# మహిళా లైంగిక వేధింపుల చట్టం పటిష్టతకు చర్యలు







**- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**
**- షీబాక్స్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, సీనియర్ సివిల్ జడ్జిలు**

**ఒంగోలు, (ప్రభాతవార్త)**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం పరిష్కార) చట్టం, 2013 పటిష్టంగా అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో "పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం2013" కు సంబందించి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సీనియర్ సివిల్ జడ్జి జి. దీనా పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం పరిష్కార) చట్టం, 2013 పటిష్టంగా అమలు జరిగేలా ప్రతిమహిళ ఈ చట్టంపై పూర్తి అవగాహన కలిగివుండాలన్నారు. ఈ చట్టం 2013లో రావడం జరిగిందని, ఈ చట్టం కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 41 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం పై అవగాహన లేకపోవడం, అవగాహన వుండి కూడా ధైర్యంగా వచ్చి పిర్యాదు చేయకపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ కేసులు నమోదు అయివుండవచ్చన్నారు. ఈ చట్టం ననుసరించి మహిళలు పనిచేసే ప్రతి చోట అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి ఉండాలని, అలా చేయనివారు తక్షణమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి జి. దీనా మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగపరంగా ఇచ్చిన హక్కులను పరిరక్షించడం, పనిచేస్తున్న ప్రదేశాల్లో ఉద్యోగ భద్రతా కల్పించడం, ఉద్యోగ విధులు నిర్వర్తించడానికి సంతోషకరమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు చట్టం, 2013 యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వ, స్వచ్ఛంద, క్రీడా, సహకార, విద్యా తదితర సంస్థలతో పాటు నర్సింగ్ హోమ్‌లు, పరిశ్రమలు, ఆసుపత్రులు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధులు, బ్యాంకులు, మరే ఇతర పనిచేసే చోటనైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరిపై ఈ చట్టం వర్తిస్తుందని తెలిపారు. ఈ చట్టం పటిష్టంగా అమలుకు అంతర్గత కమిటీల ఏర్పాటు ముఖ్యమన్నారు. ఈ చట్టంపై ప్రతి మహిళా పూర్తిగా అవగాహన కలిగివుండాలన్నారు. ఐసిడిఎస్ పిడి మాధురి మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లల భద్రతకు, సంరక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. పనిచేస్తున్న ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధకానికి తీసుకొచ్చిన చట్టం ఆవశ్యకతను చట్టం అమలు గురించి వివరించారు. తొలుత లైంగిక వేదింపుల నిరోధక చట్టం అములో భాగంగా ఏపిజేఏసి అమరావతి జిల్లా మహిళా విభాగం ఛైర్‌పర్సన్ ఎన్ జయలక్ష్మీ, సభ్యులు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన షీబాక్స్‌ను కలెక్టర్, జడ్జిలు ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో డిఆర్డిఏ పిడి వసుంధర, జిల్లా దివ్యాంగుల శాఖ ఎడి అర్చన, వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## పర్చూరు అభయాంజనేయస్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి, అనగాని, ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, నవంబర్ 23, (ప్రభాతవార్త)**



పర్చూరు వైంజక్షన్ కపిస్తలిలో గల అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దంపతులు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావులు శనివారం దర్శించుకున్నారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు అప్పటి స్థానిక ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు పర్చూరులో వేంచేసి యున్న అభయాంజనేయస్వామిని దర్శించుకోవడం జరిగింది. తదనంతరం ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయఢంకా మోగించడం గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు అధికారంలోకి వచ్చాక తొలిసారి స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యే ఏలూరికి ఆలయకమిటీ మేళతాళాలతో భజాభజంత్రీలతో పూర్ణ



కుంభంతో ఘనస్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే, ఏలూరి సాంబశివరావు, మంత్రులు, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌లకు దేవాలయ కమిటీసభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి, రాష్ట్ర మంత్రులు ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ సభ్యులు, టిడిపి, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు ఎముకల, కీళ్ల నిపుణులను నియమించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

**చీరాల, నవంబర్ 23, (ప్రభాతవార్త)**



చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యని క్యాంపు కార్యాలయంలో కలిసి చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సంవత్సర కాలంగా ఎముకల, కీళ్ల నిపుణులు లేకపోవడంతో దివ్యాంగులతో పాటు సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ బాపట్ల జిల్లా చీరాల ప్రభుత్వ వైద్యశాలలో సంవత్సర కాలంగా ఎముకల, కీళ్ల నిపుణుల వైద్యులు లేకపోవడంతో దివ్యాంగులతో పాటు సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీరాల ప్రభుత్వ వైద్యశాల చుట్టు పక్కల ఉన్న పలు నియోజకవర్గాల్లోని ప్రజలతో పాటు దివ్యాంగులు కూడా ఎంతో మంది వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని, కాగా మరి ముఖ్యంగా దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ పొందడానికి ఎక్కువ మంది వస్తుంటారు. అయితే ఇది గతం. ప్రస్తుతం మాత్రం సంవత్సర కాలంగా దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు మార్లు ఉన్నతాధికారులకు తెలియజేసిన వారు వైద్యుడిని నియమించాలని ఆదేశాలు ఇచ్చినా బాపట్ల డీసీహెచ్ఎస్ శేషుబాబు, చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ సుభాషిని నిర్లక్ష్యపూర్వకంగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలతో పాటు దివ్యాంగులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనిదానిలో ఎటువంటి సందేహం లేదని, విషయాలన్నింటిని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి వైద్యుడిని నియమించే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమలో బాపట్ల జిల్లా దివ్యాంగ నాయకులు గురవయ్య, జి.దుర్గారావు, సురేష్ కలిసిన వారిలో ఉన్నారు.

## కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

**మార్కాపురం, నవంబర్ 23, (ప్రభాతవార్త)**
ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో ఆక్రమణల తొలగింపు పర్వం కొనసాగుతూనే ఉంది. శనివారం ప్రధాన కూడలి అయినటువంటి గడియారపు స్తంభం సెంటర్, దోర్నాల బస్టాండ్, అమ్మవారి శాల బజార్ ప్రాంతాలలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపాలిటీ అధికారులు చేపట్టారు. వ్యాపారులు స్వతహాగా ఆక్రమణల తొగింపుకు సమయం అడగడంతో మున్సిపల్ అధికారులు వారికి కొంతసమయాన్ని కేటాయించి



తొలగింపులకు సహకరించాలని ఛైర్మన్ బాల మురళీకృష్ణ కోరారు.



**ఆక్రమణల తొలగింపు ప్రదేశాలను సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యేః**

పట్టణంలో తొలగించిన ఆక్రమణలను మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి శుక్రవారం రాత్రి అధికారులతో కలిసి వీధులలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల విస్తరణ, విద్యుత్ స్తంభాల తొలగింపు, మున్సిపల్ సైడు కాలువలు తదితర అంశాలపై మున్సిపల్ అధికారులకు ఆయన సూచనలు చేశారు.

## దగ్ధమైన కేబుల్ వైర్ల లారీ

**టంగుటూరు, నవంబర్ 23, (ప్రభాతవార్త)**



టంగుటూరు మండలంలోని వల్లూరు గ్రామంలో రైస్ కాలేజీ సమీపంలో అర్ధరాత్రి సమయంలో డబ్ల్యూబీ 41హెచ్ 0502 అను నెంబర్ గల లారీ కలకత్తా నుండి కొట్టాయం వెళ్తున్న కేబుల్ వైర్ల లారీ అగ్ని ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న సీఐ హాజరత్తయ్య, టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు సంఘటన ప్రదేశానికి చేరుకుని కాలిపోతున్న లారీని ఫైర్ సిబ్బంది సహాయంతో మంటల్ని అదుపు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు.

**జగన్‌కు అదాని ముడుపుల వ్యవహారంలో**

# సంచలన విషయాలు చెప్పిన బాలినేని



**ఒంగోలు, (ప్రభాతవార్త)**
పెను సంచలనంగా మారిన అదాని ముడుపుల వ్యవహారం అమెరికాలో కేసులు నమోదు కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ అటు తిరిగి ఇటు తిరిగి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడకు చుట్టుకుంటున్న వైనం తెలిసిందే. ఈ మొత్తం ఎపిసోడ్ ఇంధన రంగానికి చెందడంతో పాటు సౌర విద్యుత్ కొనుగోలు, ఒప్పందం చుట్టూనే ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో అప్పట్లో జగన్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందించారు. పలు ఆసక్తికర అంశాలను బయటపెట్టారు. ఇవ్వన్నీ ఇప్పుడు బాండుల మాదిరి మారాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సెకీతో ఒప్పందం వెనుక జరిగిన కథ తనకు తెలియదని, అప్పట్లో ఇంధన శాఖ కార్య దర్శి శ్రీకాంత్ అర్ధరాత్రి ఒంటిగంట వేళ తనను నిద్రలేపి సంతకం చేయాలని చెప్పారన్నారు. అంత పెద్ద ఒప్పందం గురించి తనతో చర్చించకుండా సంతకం చేయమన్నారంటే ఏదో మతలబు ఉందనే తాను సంతకం చేయలేదని అన్నారు. ఒప్పందం వివరాలు పూర్తిగా తెలియకుండా సంతకం ఎలా చేస్తారని తన పీఎస్ అంతకముందే అప్రమత్తం చేశారని చెప్పారు. కాసేపటి తరువాత ఇంధన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ తన అదనపు పీఎస్‌కు ఫోన్ చేసి సంతకం పెట్టకుంటే దస్త్రాన్ని కేబినెట్ సమావేశానికి పంపాలని చెప్పారని, ఆ తరువాత ఆ రోజు ఆ ఒప్పందాన్ని కేబినెట్ ముందు పెట్టి ఆమోదించుకున్నారని బాలినేని తెలిపారు. సెకీ ఒప్పందంపై అంత గూడుపుఠాని ఉందని తనకు తెలియదని వ్యాఖ్యానించారు. శ్రీకాంత్ చెప్పినట్లే కేబినెట్ ముందుకు ఆ ఒప్పంద పత్రాలను తీసుకెళ్లారని, మంత్రి మండలిలో దానిని ఆమోదింపచేసుకున్నారని వివరించారు. ఒప్పందంపై ఎక్కడా తాను ఒక్క సంతకం కూడా చేయలేదన్న బాలినేని అంతా ఒక పెద్ద మంత్రి నడిపించారని ఆయన పేర్కొన్నారు. అడపా దడపా శ్రీకాంత్ వచ్చి సెకీతో ఒప్పందం అని చర్చించేవారని, పూర్తి వివరాలు ఎప్పుడు తనకు చెప్పలేదన్నారు. అలాంటి ఒప్పందం గురించి ప్రభుత్వ పెద్దలు తనకెందుకు చెప్తారని బాలినేని పెదవి విరిచారు. గత ప్రభుత్వం 25 సంవత్సరాల పాటు 1.05, 825 కోట్ల విలువైన 7వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రానికి వచ్చే లాభ నష్టాలు బేరీజు వేయకుండానే స్వలాభం కోసం ఈ ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సెకీతో ఒప్పందానికి ముందు జగన్ సర్కారు ఎవరితోనూ ఏమి చర్చించలేదని, ఎలాంటి కసరత్తు చేయలేదని దీనిని బట్టి స్పష్టమవు తుంది. జగన్ కోసం జగన్ వల్ల జగన్ చేత అన్నట్టుగా పూర్తిగా ఆయన కనుసన్నల్లో మంత్రి మండలిలో నెంబరు 2గా వ్యవహారించిన పెద్దమంత్రి మార్గదర్శకత్వంలో ఒప్పందం జరిగినట్లు సమాచారం. సెకీతో కరెంటు కొనుగోలు ఒప్పందంపై 2021నవంబర్ 7న అప్పటి ఇంధన కార్యదర్శి శ్రీకాంత్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సెకీతో ఒప్పందంతో అప్పటికే వెల్లువెత్తుతున్న తీవ్ర విమర్శలపై వివరణ ఇస్తూ ఒప్పందాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. సెకి నుండి విద్యుత్ తీసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వానిదేనన్న ఆయన సర్కారు ఆదేశాలే అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్‌టీపీసీ నుంచి యూనిట్ కరెంటు రూ. 1.99పైసలు కొనేందుకు గుజరాత్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తనకు తెలియదన్నారు. సెకీ ప్రతిపాదించిన ధర ఆధారంగా నిర్ణయం తీసుకున్నామని శ్రీకాంత్ వివరించారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**– డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు**



**సింగరాయకొండ,నవంబర్ 21,ప్రభాతవార్త**

సైబర్ నేరాలపై యువత,విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోరాదని ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సూచించారు. శనివారం మండలంలోని కనుమల్ల పంచాయతీ పరిధిలోని మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు సైబర్ క్రైమ్,మహిళలు విద్యార్థులపై జరుగుతున్న నేరాలు రోడ్డు ప్రమాదాలు మరియు మాదకద్రవ్యాలు వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులు ,యువతకు సూచించారు. గంజాయి విక్రయాలు గురించి ఎవరికైనా సమాచారం ఉంటే తెలియపరచాలని ఆయన అన్నారు. ఫోన్ కాల్స్ ,ఫేస్బుక్ ,ట్విట్టర్ ,వాట్సాప్ అకౌంట్లోకి వచ్చే అనుమానిత లింక్స్ మెసేజ్లు పట్ల విద్యార్థులు జా గ్రత్త వహించాలని సూచించారు. బ్యాంకు సిబ్బంది అని చెప్పి ఫోన్ చేసి ఓటీపిలు అడిగే వారి పట్ల జాగ్రత్త వహించాలని,పోలీస ఆఫీసర్స్ అని మీపై కేసులు ఉన్నాయని చెప్పి ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు ,విద్యార్థులు పట్ల జరిగే నేరాలపై అవగాహనతో అపరిచిత వ్యక్తుల వల్ల బాధపడుతున్న బాధితులు ధైర్యంగా జరిగిన విషయం గురించి స్థానిక పోలీస్‌స్టేషన్ నందు గానీ 100 డయల్ చేసి ఫిర్యాదు చేయవలెనని అన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పనుల మీద బయటకు వచ్చినప్పుడు అపరిచిత వ్యక్తుల వాహనాలు ఎక్కరాదని సెల్ఫీలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పని మీద బయటకు వచ్చిన సమయంలో కుటుంబ సభ్యులకు సమాచారం తెలియపరచాలని అన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ప్రధానంగా మాదక ద్రవ్యాలు కలిగి ఉండటం మరియు రవాణా చేయడం చట్టపరమైన నేరమని వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు. మాదక ద్రావ్యాలు రవాణా విషయం గురించి సమాచారం ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ నందు తెలియపరచాలని రవాణా చేయు వ్యక్తులకు సహకారం అందించకుండా దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ హాజరత్తయ్య ఎస్సై బి.మహేంద్ర ,పోలీసులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.


## 26 వ తేదీన జాబ్ మేళా

**సింగరాయకొండ,నవంబర్ 21,ప్రభాతవార్త**

జిల్లా ఉపాధి కార్యాలయం ,రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 26 వ తేదీన స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టి.భరద్వాజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి వివిధ రకాల కంపెనీలు ,యాజమాన్యం పాల్గొంటారని ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన నిరుద్యోగులకు 13 నుండి 28 వేల వరకు పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య వయసు కలిగి 10వ తరగతి ఐటిఐ డిప్లమా ఇంటర్ ఏదైనా డిగ్రీ చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కార్తీక మాసంలో నేతిబీరకు ప్రత్యేక స్థానం

**– నేతిబీరలో ప్రత్యేక పోషకాలు**



**బల్లికురవ, నవంబర్ 23, ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక మాసం కార్తీక మాసంలో నేతి బీరకాయ తన ప్రత్యేకతను చాటుకుంటుంది. నేతి బీరకాయలో చాలా పోషక విలువలు ఉన్నాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్స్, పీచు పదార్థాలు, పోలిక్ ఆసిడ్, థయమిన్ లాంటివి ఉంటాయి. కార్తీక మాసంలో వాతావరణం చల్లగా ఉంటుంది. అలాగే ఎక్కువగా ఉపవాసాలు ఉంటారు. అలా ఉండటం వల్ల మన శరీరంలో నీటి శాతం తగ్గుతుంది, శరీరం డీహైడ్రేట్ కూడా అవుతుంది. షుగర్ ఉన్న వాళ్లకు షుగర్ పెరగడం లాంటివి జరుగుతుంటాయి. అందువల్ల నేతిబీరను తింటారు. ఇలా తినడం వల్ల మన శరీరం కోల్పోయిన విటమిన్స్, మినరల్స్ అన్ని నేతిబీరలో ఉండటం వల్ల తన ప్రత్యేకతను చాటుకుంటుంది. అది కూడా ఎక్కువగా నేతిబీర చలికాలంలోనే పంట పండుతుంది. మన శరీరానికి కావాల్సిన పీచుపదార్థాలు తినడం వల్ల మలబద్ధక సమస్యలు దూరం అవుతాయి. అలాగే గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ కూడా అదుపులో ఉంటుంది. అందుకని కార్తీక మాసంలో నేతిబీరకాయ తింటే మంచిది అని పెద్దలు అంటారు. అందుకే పవిత్ర ఆధ్యాత్మిక మాసంలో నేతి బీరకాయ కూడా తన ప్రత్యేకతను చాటుకుంటుంది.

## సైబర్ నేరాలు పట్ల జాగ్రత్త వహించాలి



**పొన్నలూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల విద్యార్థినీ, విద్యార్థులు, యువత జాగ్రత్త వహించాలని పొన్నలూరు ఎస్సై అనూక్ అన్నారు. శనివారం నాడు స్థానిక జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉన్నత పాఠశాలఅధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటూరు ఛానెల్ పనులు ప్రారంభించండి

**– సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఏలూరి**

**– ఎమ్మెల్యే ఏలూరికి సీఎం చంద్రబాబు అభినందనలు**



**మార్టూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

పర్చూరును సస్యశ్యామలం చేసి గుంటూరు ఛానెల్ పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పర్చూరు, పత్తిపాడు ఎమ్మెల్యేలు ఏలూరి సాంబ శివరావు, బూర్ల రామాంజనేయులు కోరారు. శనివారం సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గుంటూరు ఛానెల్ పర్చూరు వరకు పొడిగించే పనులు ప్రారంభిస్తే అనేక గ్రామాలకు తాగునీరు, 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గుంటూరు ఛానెల్ అన్నదాతల ఎనిమిది దశాబ్దాల కల అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గుంటూరు జిల్లా యామర్రు నుండి పర్చూరు వరకు సుమారు 29.4 కి.మీ కాలువ పొడిగింపునకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. తర్వాత వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనులను రద్దు చేసిందన్నారు. భూ సేకరణ చేపట్టి ఈ ఛానెల్ పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ పనులు పూర్తి చేస్తే గుంటూరు, ప్రకాశం జిల్లాలోని పత్తిపాడు, యడ్లపాడు, చిలకలూరిపేట, పెదనందిపాడు, పర్చూరు మండలాలలోని 50 గ్రామాలకు తాగునీరు, 48 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం లభిస్తుందన్నారు. తక్షణమే గుంటూరు ఛానెల్ పనులు ప్రారంభించి చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ సందర్భంగా విజనరీ లీడర్ అవార్డు పొందిన ఎమ్మెల్యే ఏలూరిని సీఎం అభినందించారు. అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## తప్పుడు కేసులను వాదించే అడ్వకేట్‌లకు జైలు తప్పదా..

**– భారతీయ శిక్షాస్మృతి 1860లోని సెక్షన్ 209 ప్రకారం జైలు శిక్ష**

**బల్లికురవ, నవంబర్ 23, ప్రభాతవార్త**

తప్పుడు కేసులను వాదించే లాయర్లకు సెక్షన్ 209 ఐపీసీ ప్రకారం శిక్ష పడుతుంది. తన క్లయింట్‌కు ఏ విధమైన ఆధారాలు లేవని ముందే తెలిసిన లేదా దావా వేసిన తరువాత తెలిసినా న్యాయవాదిగా కొనసాగడం లేదా తన క్లయింటుకు లేని న్యాయ హక్కులను కోర్టుల్లో ప్రతిపాదించినా, లేదా వారికి న్యాయపరమైన హక్కులు లేవని తెలిసినప్పటికిని, అవి ఉన్నట్లు గాను, వారు లాభపడే విధంగాను లేదా తన క్లయింటు యొక్క ప్రత్యర్థులకు న్యాయపరమైన హక్కులు ఉన్నప్పటికి కూడా వారు నష్టపోయే విధంగా కోర్టులో వాదించడం చేయకూడదు. అలాగే న్యాయశాస్త్రాలకు, తర్క శాస్త్రాలకు విరుద్ధంగా క్లయింటులు ఇచ్చే ఆదేశాలను పాటించి ప్రత్యర్థులకు, నోటీసులు ఇవ్వడం కాని, వారి కేసులను కోర్టులో దాఖలు చేయడం కానీ, లేదావారిని కాపాడే ప్రయత్నం కానీ చేయకూడదు. తన క్లయింటు యొక్క కేసు పూర్తిగా తప్పుడు కేసు అని చెప్పడానికి, ప్రత్యర్థుల వద్ద బలమైన ఆధారాలు ఉన్నప్పుడు అలాంటి కేసులలో వాదనలు చేయడానికి లాయర్లు తిరస్కరించారు. న్యాయస్థానం ఇరువర్గాల మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించి న్యాయం చేయడానికి ఏర్పాటు చేయబడిన ఒక రాజ్యాంగ వ్యవస్థ, కాబట్టి కోర్టులో తప్పుడు కేసులు వేసి గెలిపించడానికి లేదా న్యాయశాస్త్రాన్ని అడ్డం పెట్టుకుని అన్యాయాన్ని గెలిపించడానికి ప్రత్నించడం, న్యాయవ్యవస్థపై ప్రజలలో ఉన్న నమ్మకాన్ని పోగొట్టేలా లాయర్లు పని చేయకూడదు. వాస్తవాలపై ఆధారపడి కోర్టుల్లో కేసులు వాదించి న్యాయార్థులను గెలిపించి న్యాయవ్యవస్థపై ప్రజలలో నమ్మకం పెంచి, సమాజంలో శాంతి నెలకొనేలా చేయకపోతే లాయర్లు ఐపీసీ సెక్షన్ 209 ప్రకారం శిక్షార్హులేనని ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

## వయస్సులో చిన్న.. బాషా విజ్ఞానంలో పెద్ద



**అద్దంకి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త**

మండలంలో వారంతా వయస్సులో పట్టుమని పదేళ్ళుకూడా లేని వాళ్లే అయితేనేం వారి గురువులు వారి పట్ల విధ్యాభివృద్ధికై చేసిన ప్రయోగం వారిని విజ్ఞానంలో దూసుకుపోయేల చేసింది. సంతమాగులూరు కాలనీ రపాథమిక పాఠశాలో శనివరా ంనిర్వమించిన మండల స్తాయి స్పెల్బీ లో బాల బాలికలు పటీ పడ్డారు. ఆంగ్ల భాషపై చిన్నతనంనుండే విద్యార్థులకు పట్టు సాదించే విధంగా మడల స్థాయి విద్యాశాఖ అధికారులు పలువురు ఉపాధ్యాయులు చేసిన ప్రత్యేక ప్రయత్నం సపలమైంది. మండలస్థాయిలో ఒక్కో బృందానికి ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం 18 బృందాలు మండల స్థాయి ఆంగ్ల బాషా స్పెల్బీలో పోటీపడగా అందులో మొదటి బహుమతి వెల్లచెరువు (హెచ్ ఈ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎం.బెస్లీ(5వతరగతి) ఏ.ఆకాంక్ష (4వ తరగతి)ఏ.జయశ్రీ(3వ తరగతి)లో మొదటి స్థానం దకి ంచుకోగా , ఏల్చూరు శివారు గ్రామం రామిరెడ్డి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు చెందిన ఎం.శివమారుతి( 5వ తరగతి వై.కోటిరెడ్డి(4వ తరగతి) , స్.నాగపర్ణిక 9 3వ తరగతి), లు త్వితీయ స్థానంసాదించారు.ఊదవ స్థానాన్ని పాతమాగులూరు హెచ్ ఈ ప్రాదమిక పాఠశాలకు చెందిన ఎస్.నికిల్‌రెడ్డి (5వ తరగతి), ఆర్.చంరక (4వ తరగతి), చలాల కృష్ణప్రసన్న( 3వ తరగతి)లు రసవతతరంగా సాగిన పోటీలో విజేతలుగ ఆనిలచారు.విజేతలకు మండల పరిషత్ అధ్యక్షలు ఎనుబర్ల యల్లమంద, మండల విద్యాశాఖ అధికారులు బి.కోటేశవరావు, డి.దినేష్ కుమార్‌ల చేతుల మీదుగా ప్రసంశా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని రపాథమి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.,ఉత్తమ ప్రతిబ కనబరిచిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, ఉపాధ్యాయులలో,విద్యార్థులలో పోటీతత్వం వచ్చే విధంగా కార్యక్రమం రూపొందించిన మండల విధ్యాశాఖను పలువుర అభినందించారు.

## పిల్లలను చదివించి ఆదుకుంటాను

**– పెద్దదోర్నాల సేఫ్టి డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి చేయూత**



**పెద్దదోర్నాల, నవంబర్ 23, ప్రభాతవార్త**

బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన సుందరయ్య కాలనీ నిరుపేద బాధిత కుటుంబ పిల్లలను చదివించి ఆదుకుంటానని పెద్దదోర్నాల మండల సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి భరోసా ఇచ్చారు. శనివారం సుందరయ్య కాలనీలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు అందించారు. అంత మాత్రమే కాక ప్రతి నెల తానే నిత్యవసర సరుకులు ఆ కుటుంబానికి అందజేస్తానని తెలియజేస్తూ తమ యూనియన్ తరపున పిల్లల చదువులకు అన్ని విధాల ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. అంతక ముందు రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో దగ్గుల శివకృష్ణారెడ్డి, ఇబ్రహీం, రహీం, రాజు, అనిల్, గాలయ్య, సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు



**పెద్దదోర్నాల, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దోర్నాలలోని శ్రీశైలం రోడ్డులోని శ్రీ సత్యసాయి బాబా దేవాలయంలో శ్రీ సత్యసాయిబాబా సేవా సమితి అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు శనివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దదోర్నాల ఎస్సై మహేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా పుట్టిన రోజు పురష్కరించుకుని పేదలకు దుప్పట్లు బహుకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయిబాబా సేవ సమితి జిల్లా అధ్యక్షులుతంగిరాల రామిరెడ్డి, గజ్జవల్లి శేఖర్, మొగిలి గుప్తా, కిషోర్, ప్రసాద్, పుల్లారావు, ఈశ్వరయ్య, మహిళా భక్తులు తదితరులు పాల్గొని శ్రీ సత్యసాయిబాబా జయంతిని వైభవంగా నిర్వహించారు.

## పద్మాపురం గ్రామ ఎస్టీ కాలనీలో టీడీపి సభ్యత్వ నమోదు



**వెలిగండ్ల, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పద్మాపురం గ్రామ ఎస్సీ కాలనీలో ఇప్పటి వరకు 118 సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్‌రెడ్డి, బూత్ ఇన్‌ఛార్జీలు అక్కి రాజేంద్రరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తుముల మహేష్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు దేవెండ్ల మాల్యాద్రి, అక్కి బ్రహ్మారెడ్డి, కోలా నరేష్, చెంచు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సమాచారాన్ని అందించాలని తెలిపారు. డాక్టర్ పి.సంధ్యారాణి జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులు, సాగు పద్ధతుల్లో తీసుకోవాల్సిన అధునాతన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు కంది, వరి, మినుము, మొక్కజొన్న, పొగాకు పంటల్లో తీసుకోవాల్సి సస్యరక్షణ చర్యలు, పురుగు మందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఫోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ పలు పంటల్లో తీసుకోవాల్సిన పోషక ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.

## గోళ్ల సుబ్బరత్నంను సన్మానించిన ఆర్యవైశ్య ప్రముఖులు



**కంభం రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త**

శ్రీశైలం అన్నపూర్ణ సత్రం ఆర్యవైశ్య అధ్యక్షులు గోళ్ళ సుబ్బరత్నం (బాబు)ను శనివారం పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ప్రత్యేకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోళ్ళసుబ్బరత్నం శ్రీశైలం అన్నపూర్ణ సత్రం ఆర్యవైశ్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం చాలా హర్షించదగ్గవిషయమన్నారు. గోళ్ళ సుబ్బరత్నం ఆర్యవైశ్యులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ అభ్యున్నతికి కృషిచేయాలని వారన్నారు. అనంతరం గోళ్ళ సుబ్బరత్నం (బాబు)ను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కామిశెట్టి శ్రీనివాసులు, పేర్లి మురళి, ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.


## 25న శ్రీరుక్మాభాయి సమేత పాండురంగ

**శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్ల దేవస్థానంలో అయ్యప్ప నామ సంకీర్తన కార్యక్రమం**

**మార్టూరు, నవంబర్ 25, ప్రభాతవార్త**

మార్టూరు గ్రామంలోని పడమటి బజారు నందు వేంచేసి యున్న శ్రీ రుక్మాభాయి సమేత పాండురంగ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్ల దేవస్థానం వద్ద 25వ తేదీ అనగా సోమవారం సాయంత్రం 7గంటలకు మార్కాపురం శ్రీను బృందంచే అయ్యప్ప నామ సంకీర్తన కార్యక్రమం జరుగును. కావున మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాములు, భవానీ స్వాములు, శివస్వాములు, వివిధ మాలధారణ చేసిన స్వాములందరూ ఈ భజన కార్యక్రమానికి విచ్చేసి శ్రీ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షములను పొందగలరని అలాగే భజన కార్యక్రమం అనంతరం స్వాములందరికి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. కావున స్వాములందరూ హాజరు కాగలరని దేవస్థాన కమిటీ చైర్మన్ సకల ఆంజనేయులు పత్రికా ప్రకటనకు తెలిజేశారు. ఈ పూజా కార్యక్రమం శ్రీ బెల్లం కొండ అంకమ్మరావు, గురుస్వామి ఆధ్వర్యంలో జరుగునని, అలాగే ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా నిత్య అన్నప్రదాత చందు పూర్ణచంద్రరరావు హాజరై పూజా కార్యక్రమం నిర్వహించునని చైర్మన్ సకల ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ ముప్పవరపు హనుమంతరావు, సెక్రటరీ పాపిశెట్టి రాఘవేంద్ర, జాయింట్ సెక్రటరీ పెంట్యాల బుల్లియ్య, కోశాధికారి రామిశెట్టి వెంకట్ నారాయణ, కమిటీ సభ్యులు పీఠం గురుస్వాఇమ తిరుమల శెట్టి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## జొన్న పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**కొమరోలు, నవంబర్ 23 ప్రభాతవార్త**

మడలంలో రైతులు పండించిన జొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పంట సాగుచేసిన రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ మద్దతుధర రూ.3500లవరకు ఉండగా గత సంవత్సరం మధ్యలో దళారులు మరియు పెట్టుబడిదారులు రూ.2వేల నుండి రూ.2500లలోపు కొనుగోలుచేస్తూ రైతులకు నష్టాలకు గురిచేస్తున్నారు. ప్రసుత్తం పొట్ట, వెండు దశలో ఉన్నందున ఒక నెల తర్వాత దిగబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇప్పటివరకు జొన్న వేసిన రైతులకు నేటివరకు క్రాప్ బుకింగ్ చేయలేదని రైతులు తెలిపారు. వెంటనే ఆర్‌బికే కేంద్రాలు ఆయా పరిధిలో రైతులు సాగుచేసిన జొన్న పంటను పూర్తిగా కంప్యూటరీకరణలో నమోదు చేయాలని, రైతుల వివరాలు సేకరించి నమోదు ఈక్రాప్ నమోదు చేసేవిధంగా అధికారులు చూడాలని రైతులు కోరుతున్నారు. దిగుబడి వచ్చిన వెంటనే ప్రభుత్వం ముందుకు వచ్చి జొన్నపంటను కొనుగోలు చేయాలని గత సంవత్సరం మాదిరి రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని జొన్నరైతులు కోరుతున్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తముల



**గిద్దలూరు, నవంబర్ 23 ప్రభాతవార్త**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆయన సతీమణి పుష్పలీల, కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

## కోటగడ్డ సచివాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు



**గిద్దలూరు, నవంబర్ 23 ప్రభాతవార్త**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పధకాల లబ్దిలో భాగంగా ఇప్పటివరకు ఎన్‌పిసిఐ మ్యాపింగ్‌లో భాగముగా ఇండియన్ పోస్టల్ బ్యాంకు నందు ఖాతా ఉండి ఆధార్ మ్యాప్ కాకుండా ఉన్నవారి సౌకర్యం కోసం నగర పంచాయితీ పరిధిలోని కోటగడ్డ వీధి సచివాలయం నందు శనివారం ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారి సహకారంతో ప్రజలకు పోస్టల్ బాంకు అకౌంటునకు ఆధార్ మ్యాప్ చేయడము మరియు 18సంవత్సరములు వయసు దాటిన వారికి పోస్టల్ బ్యాంకు నందు కొత్త అకౌంట్ ఓపెన్ చేసి యాక్టివేట్ చేయడం జరుగునని నిర్వాహకులు తెలిపారు. అకౌంట్ ఓపెన్ చేసికొనుటకుగాను ఆధార్ కార్డు, పాన్ కార్డులతో క్యాంపులో సంప్రదించవలసిందిగా వారు కోరారు. సచివాలయ సిబ్బంది వారి ద్వారా, లబ్దిదారుల యొక్క బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డు నెంబరు లింక్ కాకుండా ఉన్న యెడల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్‌పిసిఐ మ్యాపింగ్ ద్వారా అప్డేట్ చేయించుకున్న ప్రజలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు మీ బ్యాంకు ఖాతా నెంబరు నందు నేరుగా లబ్ది చేకూరుటకు అవకాశం కలదని పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు.

## పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వండి

**– అనుములవీడు వైద్యాధికారి డా॥ ఎన్ భానుకుమార్ రెడ్డి**



**రాచర్ల, నవంబర్ 23 ప్రభాతవార్త**

వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అనుములవీడు ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఎస్ భానుకుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఆయన ప్రత్యేక వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధుల్లో కలియతిరుగుతూ ప్రతి గృహాన్ని సందర్శిస్తూ ప్రజలతో మాట్లాడి అనారోగ్యంతో ఎవరైనా ఉన్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు పరిశీలించి లార్వా పేపర్ సర్వే చేసి ఆ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది పంచాయితీ సిబ్బంది సహకారంతో ఎబెట్ పిచికారి చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో పాల్గొని 31మందికి చికిత్సలు చేసి అవసరమైన సూదులు మందులు పంపిణీ చేశారు. ముగ్గురు వ్యక్తులకు జ్వరం ఉన్నట్లు గుర్తించి వారికి రక్తపరీక్షలు చేసి అవసరమైన మందులతోపాటు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ డెంగ్యూ వాధి సోకి ఈ గ్రామానికి చెందిన కాశినాయుడు అనే వ్యక్తి మృతిచెందినట్లు వార్తా పత్రికలో వార్తలు వచ్చాయని ఆ కారణంచేత ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలను పరీక్షించడం జరిగిందని ప్రస్తూతం ఆ వ్యాధి లక్షణాలు ఏమీ లేవని భయపడాల్సిన పనికూడా లేదని అన్నారు. ప్రసుత్తతం మృతిచెందిన కాశినాయుడికి కామెర్ల వ్యాధి సోకడంతో దాని ప్రభావం దేహంలోని వివిధ భాగాలపై పడిందని దాని ప్రభావం అధికం కావడంతో డెంగ్యూ వ్యాధి కూడా సోకిందని అన్నారు. అంతేతప్పా డెంగ్యూ వ్యాధి అంటూ గ్రామంలో ఏమీ లేదని అన్నారు. ప్రస్తుతం వైద్యసిబ్బంది అందుబాటులోనే ఉంటారని ఎలాంటి చిన్న వ్యాధి కలిగినా వారి దృష్టికి తీసుకువెళ్ళి పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి టి గణేష్, వైద్యశాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ రంగనాయకులు, హెల్త్ సూపర్‌వైజర్ ఎం ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు షేక్ ఖాజా షేక్ షమీం, షేక్ హుసేనమ్మ, ఆశవర్కర్లు కె విజయ కుమారి, టి కుమారి, మరియమ్మ,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు పాలిటెక్నిక్ కోర్సులు సరైన మార్గం

**– నేటితరం విద్యార్థులకు సులువైన మార్గంలో పాలిటెక్నిక్ కోర్సులు**

**– కంభం ఎస్‌వికెపి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జంకె సాయిబాబా**



**కంభం రూరల్, నవంబర్ 23 ,ప్రభాతవార్త**

ఆటోమొబైల్ తయారీ, కంప్యూటర్ ఇంజనీర్ వంటి ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సులు ముఖ్యమని కంభం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జంకె సాయిబాబా తెలిపారు. శనివారం కంభం రూరల్ వార్తా ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సుల యొక్క ప్రాముఖ్యతను, ప్రయోజనాల గురించి తెలియజేశారు.

నేటి తరం విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సుల ద్వారా ఉన్నత చదువులకు వెళ్ళడం సరైన మార్గమని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆయన అన్నారు. పాలిటెక్నిక్ కోర్సులు ప్రాక్టికల్ లెర్నింగ్, పరిశ్రమలకు సంబంధించి మరియు జాబ్ మార్కెట్‌లో పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. వాస్తవ ప్రపంచ అనుభవం పాలిటెక్నిక్ కోర్సులు విద్యార్థులు తమ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశాలు అందిస్తాయన్నారు. ఇంటర్న్‌షిప్‌లు, కో-ఆప్ ప్లేస్‌మెంట్‌లు మరియు క్యాప్ స్టోన్ ప్రాజెక్టుల ద్వారా వాస్తవ ప్రపంచ సెట్టింగ్ లలో జ్ఞానం మరియు నైపుణ్యం అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పాలిటెక్నిక్ కోర్సులు పరిశ్రమ సంబంధిత పాఠ్యాంశాలు మరియు అప్లికేషన్ ఆధారిత బోధన, శిక్షణపై దృష్టిసారిస్తాయని తెలిపారు.

### ఉద్యోగ అవకాశాలు :

పాలిటెక్నిక్ డిప్లమాలు పూర్తిచేసిన విద్యార్థులు ఆటో మొబైల్ తయారీ, కంప్యూటర్ ఇంజనీరింగ్ మరియు నిర్మాణంతో సహా సాంకేతిక రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఎకనామిక్ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులు సాధారణంగా సాంప్రదాయ కోర్సులకంటే మరింత సరసమైనవని అన్నారు. స్వయం ఉపాధి డిప్లమా పూర్తి చేసినవారు తమ స్వంత చిన్నతరహా పరిశ్రమను సైతం ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు ప్రభుత్వ రంగ సంస్థలలో జూనియర్ ఇంజనీర్ ట్రైనీలుగా పనిచేసే అవకాశం ఉందని తెలిపారు.

### ఎస్‌వికెపి కళాశాలలో అవకాశాలు :

కంభం పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ పాలిటెక్నిక్ కళాశాల చాలా పేరుగాంచినదని 1980లో కళాశాలను ఏర్పాటు చేయడం జరగిందని తెలిపారు. కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. కళాశాలలో పాలిటెక్నిక్ కోర్సులలో భాగంగా కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో 60ఖాళీలు, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 75ఖాళీలు, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ 75ఖాళీలు, సివిల్ ఇంజనీరింగ్ 60 సీట్లు ఖాళీలుగా ఉన్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కోర్సుల్లో చేయదలచుకునే అభ్యర్థులు కళాశాలో సంప్రదించాలని ఆయన తెలిపారు.. డిప్లమా చదివేందుకు తమ కళాశాల ప్రాంగాణ వాతావరణం చాలా అహ్లాదకరంగా ఉంటుందని విద్యార్థులు ఆలోచించుకొని పాలిటెక్నిక్ కోర్సులు ఎంచుకొని సరైన మార్గంలో నడవాలని ప్రిన్సిపల్ జంకె సాయిబాబా సూచించారు.

## గంజాయి నిర్మూలన రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం



**సింగరాయకొండ,నవంబర్ 23,ప్రభాతవార్త**

మాదక ద్రవ్యాల నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని సిహెచ్ హాజరత్తయ్య అన్నారు. శనివారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఈసా గ్రామోత్సవం 2024 భారతదేశ క్రీడా స్ఫూర్తి ప్రీమియర్ లీగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ హాజరత్తయ్య ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతకు సైబర్ నేరాలుపై అవగాహన కల్పించారు. గంజాయి నిర్మూలనకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మండలంలోని గంజాయి రవాణా చాప కింద నీరులా చిన్న పాఠశాలలకు కూడా ప్రవేశిస్తుందని ఈ విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి రవాణా గురించి సమాచారం తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో తెలియపరచాలన్నారు. గ్రామీణ స్థాయిలోని యువత ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం

**దొనకొండ,నవంబర్ 23,ప్రభాతవార్త**

దర్శి నియోజకవర్గం టీడీపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో వీరపునేని వెంకన్న చౌదరి ,సీనియర్ నాయకుడు బత్తుల గాలయ్య ,జలసూత్రం శ్రీను ఆధ్వర్యంలో శనివారం పెద్దన్న పాలెం గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి చెంచయ్య,లక్ష్మీపురం సర్పంచ్ వల్ల పూనేని ఆదినారాయణ ,దుగ్గెంపూడి కోటేశ్వరరావు , విప్పర్ల శేషు, సింగమనేని హనుమంతరావు , వైకె చౌదరి , బోయపాటి సుబ్బయ్య, డేవిడ్‌సన్ ,పెద్దన్న పాలెం గ్రామ టీడీపి నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

**– ఎస్సై కే.మాధవరావు**




**హనుమంతునిపాడు,నవంబర్ 23,ప్రభాతవార్త**

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు అన్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీవీ సుబ్బారావుతో కలిసి సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర, మాదక ద్రవ్యాల వ్యతిరేక పనులు, మహిళపై నేరాలు తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదుపరి విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా స్థానిక సెంటర్ నందు వాహన తనిఖీలు నిర్వహించి సరైన ధృవపత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించారు. అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా ఎంపికైన

### ఎమ్మెల్యే కందులకు అభినందనలు తెలిపిన నాయకులు

**కొనకనమిట్ల, నవంబర్ 23, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా నియమితులైన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో మాజీ మండల కన్వీనర్లు చప్పిడి రామలింగయ్య, వరికూటి వెంకటరామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కే.నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, నాయకులు జవాజి భాషాపతి నాయుడు, ఎం.కాటమరాజు, కిలారి బొంతయ్య, వల్లూరి బ్రహ్మయ్య, అంకాల రోశయ్య, పరిటాల సుబ్బయ్య, ఏంపాటి శ్రీకాంత్‌రెడ్డి, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి తదితరులు తెలిపారు. పదవి ఇచ్చిన సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్సై

**వెలిగండ్ల, నవంబర్ 23, ప్రభాతవార్త**



వెలిగండ్ల మండలం జాళ్ళపాలెం గ్రామానికి చెందిన దూదేకుల మస్తాన్ ఈనెల 1వ తేదీన చిన్నారికట్ల వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మానవత దృక్పథంతో తన వంతు సహాయంగా మృతుడి కుటుంబానికి ఎస్సై మధుసూదన్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

**పాఠశాలలో రోడ్డుప్రమాదాలపై అవగాహన :**

శనివారం నాగులవరం పాఠశాలలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దూదేకుల మస్తాన్ హెల్మెట్ ధరించకపోవడంతోనే రోడ్డు ప్రమాదంలో తలకి తీవ్ర గాయమై మృతి చెందాడని వారి కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయిందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే సమాచారం అందించాలన్నారు.

## వివాహం అన్ని విషయములో ఘనమైనది

**– చర్చ్ అడ్వైజర్ వి.ఏబేలు**

**యర్రగొండపాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త**

వివాహము అన్ని విషయంలో ఘనమైందని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ దైవ సేవకులు వి.ఏబేలు అన్నారు. యర్రగొండపాలెం మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చేదురి లక్ష్మయ్య అధ్యక్షతన యర్రగొండపాలెంలో గోసుపాతుల వారి వివాహ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. మ్యారేజ్ రిజిస్టార్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరక్టర్ గొంగటి ఏలియా వివాహం జరిపించగా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ వి.ఏబేల్, డైరక్టర్లు యేసయ్య, సుధీర్‌బాబు, పల్లె విలియంబాబు, చేదురి లక్ష్మయ్యలు దైవ సందేశం అందించారు. యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు, యర్రగొండపాలెం జడ్పీటీసీ సభ్యుడు చేదురి భాస్కరరావు, నూతన దంపతులను ఆశీర్వదించారు. దైవ సేవకులు జి.ఇజ్రాయిల్ వందన సమర్పణతో వివాహ మహోత్సవం ముగిసింది.

## గ్రామ పంచాయతీల్లో వివరాలు త్వరితగతిన నమోదు చేయాలి

**– జిల్లా పంచాయతీ అధికారి వెంకటనాయుడు**

**మద్దిపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని పంచాయతీల్లో హౌస్ హోల్డ్ సర్వే వివరాలు త్వరితగతిన స్వర్ణ పంచాయతీ యాప్‌లో నమోదు చేయాలని డీపీఓ గొట్టిపాటి వెంకట నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ యాప్‌లో ఈ నెలాఖరులోపు పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ వి.జ్యోతి ఈవోపీఆర్డీ రఘుబాబును ఆదేశించారు. ముందుగా ఆయన మండలంలోని ఏడుగుండ్లపాడు, గుండ్లపల్లి, సీతారాంపురం గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఈ క్రమంలో స్వర్ణ పంచాయతీ యాప్‌లో వివరాలు నమోదు అవుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లు పరిశీలన

**మద్దిపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త**



మండంలోని పెద్దకొత్తపల్లి లింగంగుంట గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను డిప్యూటీ కలెక్టర్ ఈఆర్వో వరకుమార్ శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన ఓట్ల నమోదు మరణించిన వారి ఓట్లు తొలగించడం బదిలీపై ఓట్ల నమోదు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల తహాశీల్దార్ సుజన్ కుమార్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ సమన్వయ కమిటీ సమావేశం

**పొన్నలూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



16వ సామాజిక తనిఖీ సమన్వయ కమిటీ సమావేశం శనివారం నాడు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి మాట్లాడుతూ గుర్తించిన పనులు మొదలు పెట్టే ముందుగా ఒక ఫొటో, పనులు జరిగే సమయంలో మరో ఫొటో, పని పూర్తయ్యాక మరో ఫొటో సామాజిక తనిఖీ సమయంలో పొందుపరచాల్సి ఉంటుందని అన్నారు. అలాగే సెవెన్ రిజిస్టర్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, సక్రమంగా ఉన్నది లేనిది సరిచేసుకోవాలని అన్నారు. సెవెన్ రిజిస్టర్ సక్రమంగా లేకపోతే సస్పెండ్ చేసే అవకాశం ఉందని, సామాజిక తనిఖీ సందర్భంలో బిల్లు పొందిన వారి సంతకాలు, వేలి ముద్రలు లేకపోతే రెవెన్యూ రికవరి ద్వారా వసూలు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. చెక్ మెజర్మెంట్ లేకపోతే తీవ్ర చర్యలు తీసుకునే అవకాశం ఉందని, అలాగే ఎర్రర్ రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటెనెన్స్ చేయాలని అన్నారు. టీఏలు లేకుండా డీఆర్పీలు కొలతలు వేయవద్దని సూచించారు. గ్రామ సభలు జరిగేటప్పుడు అందరికి తెలిసినట్లు దండోరా వేయించి స్థానిక సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మాచర్ల, ఈవోఆర్డీ నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ జేఈ కోటేశ్వరరావు, డీఆర్పీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మద్దిపాడు ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఈఓ

**మద్దిపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయాన్ని జడ్పీ సీఈఓ చిరంజీవి శనివారం ఉదయం 10.30 ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో ఆయన కార్యాలయ భవనాలు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయం పరిధిలో ఉన్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన కార్యాలయంలో హాజరు పట్టి కార్యాలయ పరిస్థితిని గమణించారు. ఫైల్ ఎక్కువగా ఉండటంతో బీరువాలపై పెట్టిన ఫైళ్ళను తొలగించాలని వాటిని ఐరన్ బాక్స్‌లో భద్రపరుచుకోవాలని సూచనలు చేశారు. ఆ క్రమంలో హాజరు పట్టి పరిశీలించి ఒకరిద్దరు హాజరు కాకపోవడం గమణించి ఎంపీడీఓను వివరణ కోరారు. ఎంపీడీఓ వి.జ్యోతి కార్యాలయ సిబ్బంది ఒకరు ట్రెజరీకి వెళ్లారని మరొకరు ఒంగోలు నుండి మెటీరియల్ తీసుకురావడానికి వెళ్లారని తెలియజేశారు. అనంతరం ఆయన కార్యాలయం పరిసర ప్రాంతాలను గమణించి పలు సూచనలు ఎంపీడీఓకు తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయాలలో కూడా సిబ్బంది సమయానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు.

# గ్రానైట్ లారీ తనిఖీ

**మద్దిపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త**

మద్దిపాడు సమీపంలో గ్రానైట్ లారీలు భూగర్భ గనుల శాఖ అధికారులు శుక్రవారం రాత్రి జిల్లా గనుల శాఖ అధికారి ఏడీ రామచంద్ర ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. చీమకుర్తి నుండి చెన్నై ఎక్స్‌ఫోర్ట్ చేస్తున్నారు. సమాచారంతో నిఘా విభాగం అధికారులు ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. రాయల్టీ రవాణా పత్రాలు లేకుండా లేబులు తరలిస్తున్నట్లు సమాచారంతో పట్టుకుని 2 లక్షల 50 వేలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గనుల శాఖ అధికారి రాజశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ విభాగం అధికారులు తిరుపతిరావు, వై.కృష్ణారెడ్డిలు ఉన్నారు.

## అటవీశాఖ అధికారి దురుసుకు గ్రామస్తుల నిరసన

**మార్కాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త**




అటవీ ప్రాంతంలో పశువుల మేతకు వెళ్లిన కాపరిపై అటవీశాఖ అధికారి నాగరాజు దాడి చేశారని పేర్కొంటూ కాపరి తాలూకు బంధువులు గ్రామస్తులు శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామానికి చెందిన పశువుల కాపరి బోగేం వెంకటేశ్వర్లు గ్రామ సమీపంలోని ప్రాంతంలో మేత కోసం పశువులను తోలుకెళ్ళగా డీఆర్‌ఓ నాగరాజు దుర్భాషలాడి దాడి చేశారని డీఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్‌కు గ్రామస్తులు అందజేశారు.

**అటవీక్షేత్ర అధికారి కార్యాలయం వద్ద ధర్నా :**

పశువుల కాపరి బోగేం వెంకటేశ్వర్లుపై అటవీశాఖ అధికారి నాగరాజు దాడి చేయడానికి నిరసిస్తూ పెద్దారవీడు మండలడం గుండంచర్ల గ్రామస్తులు శనివారం డివిజన్ అటవీశాఖ అధికారి కార్యాలయం ముందు బైటాయించి ధర్నా చేశారు. పశువుల కాపరిపై బాధ్యతగల అధికారి దాడి చేయడం ఏమిటని, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కానీ దుర్భాషలాడి దాడి చేయడం సరైనది కాదని దాడి చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి అధిక నిధులు కేటాయించండి

**– ఉప ముఖ్యమంత్రిని కోరిన కందుల గౌతమ్**

**మార్కాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్‌ను మార్కాపురం కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ కందుల గౌతమ్ నాగిరెడ్డి గౌరవపూర్వకంగా కలిశారు. ప్రస్తుత బీజేపీ వీప్ సీ ఆదినారాయణరెడ్డితో కలిసి పవన్ కళ్యాణ్‌ను కలిసి ఆయన పశ్చిమ ప్రకాశ ప్రాంత పలు సమస్యలను ఆయనదృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పశ్చిమ ప్రకాశ ప్రాంతం శతాబ్దాల కాలంగా వెనుకబడి ఉందని అలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి కోసం అధిక నిధులను మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం చారిత్రాత్మక కంభం చెరువు అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ, గ్రామీణ నీటి సరఫరా అటవీ ప్రాంత రహదారులు ఇతర అంశాలపై చర్చించినట్లు డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత

**మార్కాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త**



పట్టణంలోని శివాలయం వీధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కొండ శ్రీనివాసులును పట్టణ ఎస్సై సైదుబాబు శనివారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. అతని నుండి 21 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం బెల్టు షాపుల నిర్వహణ విషయంలో ప్రజలు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పలకల పరిశ్రమల యజమానులు

**మార్కాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త**



ప్రభుత్వ ప్రోత్సాహం లేక కుదేలైన మార్కాపురం పలకల పరిశ్రమ అభివృద్ధి కోసం యాజమాన్యం కష్టాలను సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పలకల పరిశ్రమల యజమానులు శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం ప్రాంతానికి వన్నెతెచ్చిన పలక కనుమరుగవుతుందని, ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించి ఆదరించాలని, జీఎస్టీని 18 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించి పూర్వ వైభవం తీసుకురావాలని కోరడం హర్షణీయమని పలకల పరిశ్రమల యజమానులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయంపై దృష్టి సారించి మార్కాపురం పలకకు డిజైన్స్ స్లేట్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యుడిగా కందులను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాసరచన పోటీలలో వాసవి విద్యార్థుల ప్రతిభ

**మార్కాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త**



శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతిని పురస్కరించుకుని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో శ్రీ వాసవి విద్యా నికేతన్ విద్యార్థులు ప్రతిభ కనపరిచి అన్ని విభాగాలలో గెలిచి ఎనిమిది బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వాసవి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ కే.రంగయ్య, ఏవో రంజిత్ కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో మేధస్సు అంశాలలో ప్రతిభ కనపరిచి పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకువస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంలో కూడా విద్యార్థులు హాజరై వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, పాటలు, వకృత్వ పోటీల్లో వరుసగా 15 బహుమతులను గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## గతంలో అనుమానాస్పద మృతి నేడు హత్య కేసుగా నమోదు

**మద్దిపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని ఏడుగుండ్లపాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న రెనాల్ట్ షోరూం వెనుక భాగంలో జూన్ 23వ తేదీన వ్యక్తి ఒకరు మృతి చెంది కూలిపోయిన దశలో కనిపించిన క్రమంలో సదరు మృతదేహం ట్రాన్స్ జెండర్‌గా భావించి అనుమానస్పద మృతిగా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఆ మృతదేహం మహిళది అని హత్యగావించబడినట్లు ఆనవాళ్లు ఉన్నట్లుగా నివేదికలు వెల్లడి కావడంతో మద్దిపాడు పోలీసులు గతంలో అనుమానస్పద మృతి కేసును శనివారం హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్

**– దర్శి ఈఈ శ్రీనివాసులు**

**తాళ్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని దర్శి సబ్ డివిజన్ ఈఈ పాలగిరి శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక సబ్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. లేకుంటే సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులకు గురైన వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. కావాల్సిన మెటీరియల్ గురించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా పని చేయాలన్నారు. పెండింగ్ విద్యుత్ బకాయిలను త్వరితగతిన వసూళ్లు చేయాలన్నారు. సోలార్ విద్యుత్‌పై రైతులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ ఏఈ వి.శ్రీనివాసరావు, ఎల్‌ఐలు కాంతారావు, శ్రీనివాసరావు, సిబ్బంది నారాయణ, వెంకటేశ్వర్లు, బాబురావు, కోటేశ్వరరావు, ప్రసాద్, జనార్ధన్, కోటిరెడ్డి, భాషా, ఫ్రాన్సిస్, మణికంఠ పాల్గొన్నారు.

## బాలుర వసతిగృహంను తనిఖీ చేసిన జడ్జి ఏ ఓంకార్




**గిద్దలూరు రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణం పిఆర్ కాలనీలోగల ఏపి సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలోని కళాశాల బాలుర వసతిగృహమును గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహంలోని ప్రతి అంశంపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తపరచి తీవ్రంగా ఉన్న అపరిశుభ్రతపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కలు కూడా అక్కడే ఉండడంతో విద్యార్థులకు అందుతున్న సౌకర్యములపట్ల మనోవేదన వ్యక్తపరిచారు. విద్యార్థులకు మంచి ఆహారం, మంచి త్రాగునీరు, మంచి గాలి, వెలుతురు అందినప్పుడే వారు ఆరోగ్యముతో జీవించగలరని అన్నారు. టాయిలెట్స్ నిర్వహణ మరియు స్నానాలు చేసే ప్రదేశం అపరిశుభ్రతతో ఉండటంతో అక్కడ ఉన్న వంటమనిషిని ప్రశ్నించారు. వంటకై ఉంచిన కూరగాయల ప్రదేశంలో బియ్యం ఉంచిన ప్రదేశంలో మొత్తం ఎలుకలు తిరుగుతూ తీవ్ర నష్టం కలిగించినా పట్టించుకోకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసి పిల్లలకు అనారోగ్యములు కలిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. వసతిగృహంలో నివశించే గదులు గోడలు మొత్తం నీరు ఇంకిపోయి ఉన్నాయని కరెంట్ షాక్ కొట్టే ప్రమాదముందని అన్నారు. వసతిగృహం మొత్తం పరిశుభ్రంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులున క్రమశిక్షణతో చదువకొని ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారములతో ఉన్నత స్థితికి చేరుకోవాలని దిశానిర్దేశం చేశారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన వెంకన్న చౌదరి

**దొనకొండ,నవంబర్ 23,ప్రభాతవార్త**



మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు సీనియర్ టీడీపి నాయకులు నూనె విజయకుమారిని యువ పారిశ్రామికవేత్త మండల టీడీపి నాయకులు వీరపనేని వెంకన్న చౌదరి చందవరం గ్రామంలోని ఆమె స్వగృహం నందు వెళ్లి పరామర్శించారు. ఇటీవల ఆమెకు మైల్డ్ ఆర్ట్ ప్రాబ్లం రావడంతో ప్రవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకొని చందవరం గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమెనే పరామర్శించి అనంతరం వీరపనేని వెంకన్న చౌదరి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ టీడీపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ,లలితసాగర్ ఆశీస్సులతో పార్టీలో ప్రతి నాయకుడికి ,కార్యకర్తలకు సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. అధైర్య పడకుండా ధైర్యంగా ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసి సభ్యుత కార్యక్రమ ప్రక్రియ వేగవంతం చేయాలని తర్వలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేస్తున్న టీడీపి అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలానే దొనకొండ మండలం పారిశ్రామికి కారిడార్ ,పరిశ్రమలు వస్తాయని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. దొనకొండ మండలాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి సస్యశ్యామలంగా తీర్చిదిద్దేంకు ఆమె కృషి చేస్తున్నారని హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టీడీపి కన్వీనర్ పిల్లి ఓబుల్‌రెడ్డి,సింగమనేని హనుమంతరావు,విప్పర్ల శేషు,బత్తుల వెంకటేశ్వర్లు, డేవిడ్‌సన్,రామారావు, యోహాన్ పెద్ద ఎత్తున గ్రామస్తులు టీడీపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**చర్చీలకు స్టార్ పేపర్ డెకరేషన్ అందజేత**



**దొనకొండ,నవంబర్ 23,ప్రభాతవార్త**

దొనకొండ పంచాయతీలోని ఎర్రబాలెం గ్రామానికి చెందిన మోడీ ఆంజనేయులు శనివారం దొనకొండలోని చర్చీలకు స్టార్ పేపర్ డెకరేషన్ వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ కోమతోటి సుబ్బారావు దర్శి నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి శ్రీ కుందుర్తి లక్ష్మణ్,టౌన సెక్రటరీ ,అంకాల మల్లి,టౌన్ ప్రసిడెంట్ ఎస్‌కె.తోహిద్ , దొనకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతిపోగు చెన్నయ్య,జనసేన మండల సెక్రటరీ బురగా బాబు ,మాజీ సర్పంచ్ అలంపల్లి పిచ్చయ్య,పరుచూరి రామలింగయ్య,మస్తాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు మిట్టపాలెం మహాపుష్పయాగం

**సీఎస్‌పురం, నవంబర్ 23, ప్రభాతవార్త**



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో నేడు ఆదివారం రాత్రి 7గంటలకు నారాయణస్వామి వారు, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవ మూర్తులకు మహాపుష్పయాగం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో ఎస్‌జీ నరసింహబాబు తెలిపారు. మహాపుష్పయాగానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**కొండపి, నవంబర్ 23 ప్రభాతవార్త**



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కొండపి సర్కిల్ సిఐ జి సోమశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని కె ఉప్పలపాడు ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్నింటిలో ముందున్నారన్నారు. కానీ చిన్నచిన్న తప్పిదాల వలన సైబర్ నేరాలలో చిక్కుకుంటున్నారని వీరిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువుకునే వయస్సులో సెల్‌ఫోన్‌లకు బానిసలుగా మారిపోతున్నారని సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాలు తెలుసుకొని భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు. అదేవిధంగా చిన్నవయస్సులో ద్విచక్రవాహనాలు తీసుకొని నడుపుతూ ఉంటారని వయస్సుకు మించి ద్విచక్రవాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– ఎస్సై టి.రమేష్‌బాబు**

**మర్రిపూడి, నవంబర్23, ప్రభాతవార్త**



ఇటీవల కాలంలో సైబర్‌నేరాలు పెరిగిపోయాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై టి.రమేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన మండలంలోని రావెళ్ళవారిపాలెం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థినులతో మాట్లాడారు. స్మార్ట్ ఫోన్లు వినియోగించేటప్పుడు జాగ్రత్తలు వహించాలన్నారు. అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని కోరారు. అపరిచితులు పంపే సందేశాలను పరిగణలోకి తీసుకోవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ళు నూతన పద్ధతులను అవలంభించి మోసగిస్తున్నారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని చెప్పారు. బాల్య వివాహాల వలన ఆరోగ్యకరమైన సమస్యల తలెత్తుతాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ అధికారి సీతాబాయి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.

## మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో ఆకుపాటి

**పామూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



శివకేశవులకు ఇష్టమైన కార్తీక మాసం శనివారం రోజు శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి(మాలకొండ) సన్నిధిలో టీడీపీ యువ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి శేషవస్త్రం, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో రాచూరి సురేష్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బైరెడ్డి, దారపనేని

**పామూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం రాచూరి సురేష్ ధర్మపత్ని భవ్య కుమార్తె లక్ష్మీ జాహ్నవి, కుమారుడు వెంకట్ మోక్షిత్ అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, ఆంజనేయ స్వాములకు, శివమాల స్వాములకు శనివారం శాశ్వత అన్నదాన కార్యక్రమంలో భాగంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని అన్నపూర్ణాదేవి ఆహారశాలలో కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకట సుబ్బయ్య, రాచూరి సురేష్, సన్నిహితులైన దారపనేని, బైరెడ్డిలలకు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కంబాల రోశయ్య, ఒగూరి నరసింహారావు, వాయినేని వైట్ మాల్యాద్రి, పోశం నరసింహారావు, అయ్యప్ప స్వాములు, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

## పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న యారవ మిత్రబృందం

**పామూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



పవిత్ర పుణ్యక్షేత్రం అయిన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పెంచలకోనలో వెలసి ఉన్న లక్ష్మీ నరసింహస్వామి వారిని ఏఎంసీ చైర్మన్, టీడీపీ యువనేత యారవ శ్రీనివాసులు తన మిత్రబృందంతో కలిసి శనివారం ప్రాంత:కాల సమయంలో దైవదర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. కనిగిరి నియోజక వర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగి అభివృద్ధి పథంలో నడవాలని ఆ దేవదేవుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పల్లెసీమలు ప్రగతి బాట పట్టేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లతో ప్రత్యేకంగా చర్చించి అధిక నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి శేషయ్య పాల్గొన్నారు.

## సైన్స్‌కు కట్టుబడి వున్న ధర్మం అనుసరణీయం

**ఒంగోలు టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**




దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సు సందర్భంగా మల్లయ్య లింగం భవనంలో తిరుమలయ్య అధ్యక్షతన సనాతన ధర్మమా, సామాజిక న్యాయమా అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హేతువాది, సాహితీ విమర్శకులు ముత్తేవి రవీంద్రనాథ్ మాట్లాడుతూ సనాతన ధర్మం నమ్మకం మాత్రమేనని, పరిణామ సిద్ధాంతం ప్రకారమే సమస్త ప్రపంచం ఏర్పడిందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో సమాజ వికాసం కోసం కృషి చేయాలని, తద్వారా మానవ సమాజం అభివృద్ధి సాధ్యం అన్నారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ మనుధర్మం ప్రకారం ప్రశ్నించే ఆస్కారం లేక హక్కులు కోల్పోతామని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం వాక్‌స్వాతంత్ర్యం హక్కులను పరిరక్షిస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మోహన్ మాట్లాడుతూ నేడు ప్రజలకు కావాల్సింది సనాతన బోర్డు కాదని, సామాజిక న్యాయ బోర్డు అని, లేని పోని వాదనలతో సమస్యలు తెచ్చిపెట్టకుండా ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ ఎంఎల్ నారాయణ, ఓపిడిఆర్ సుధాకర్, కెవిపిఎస్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ బాంబే బెస్ట్ స్పోకెన్ ఇనిస్టిట్యూట్ అవార్డు పొందిన సెయింట్ ఆన్స్ కళాశాల

**వేటపాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త**




సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలకు ఐఐటీ బాంబే వారు బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డుతో సత్కరించడం జరిగిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్‌బాబు మాట్లాడుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబాయి నేషనల్ జియో స్పేటల్ అవార్డు 2024లో బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ ప్రతిష్ఠాత్మక అవార్డును పొందడం కళాశాలకే గర్వకారణమన్నారు. జాతీయ స్థాయిలో ప్రకటించిన ఈ అవార్డును ఇటీవల ఐఐటీ బొంబాయిలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌గా అందుకోవడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌లో విద్యార్థులకు వివిధ సాఫ్ట్వేర్ పాఠ్యాంశాలపై వీడియో పాఠాలను బోధించి, వాటిపై జరిగిన పరీక్షలలో కళాశాలలోని అత్యధిక విద్యార్థులు పాల్గొని ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఈ అవార్డును కళాశాల సాధించినట్లు తెలిపారు. బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డును కళాశాల పొందడంతో యాజమాన్యానికి డైరెక్టర్ డాక్టర్ సి.సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## మాలల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్షకార్డుల ఉద్యమానికి శ్రీకారం

**పామూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



రాష్ట్రంలో మాలల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పార్లమెంటు, అసెంబ్లీలో తమ గళం వినిపించేలా లక్ష కార్డుల ఉద్యమాన్ని చేపడుతున్నట్లు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, సామాజిక కార్యకర్త జొన్నలగడ్డ గోవిందయ్య తెలిపారు. మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా లక్ష కార్డుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త బీఆర్ అంబేద్కర్ చేసిన పోరాటాలు, త్యాగాలను నేటి యువత కొనసాగించినాడే హక్కులను సాధించుకోవచ్చన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకతను ఆయన తెలిపారు. 341 ఆర్టికల్‌ను పార్లమెంటు ద్వారా సవరణ చేసి శాశ్వితంగా ఇబ్బందులు లేకుండా చేయాలని పాలకులు ఎస్సీలను విభజించి ఒక వర్గం వారిని ఓటు బ్యాంకుగా మార్చాలనుకునే ప్రయత్నం మానుకోవాలన్నారు. పేద విద్యార్థులకు సంఘం అండగా ఉంటుందని జొన్నలగడ్డ గోవిందయ్య తెలిపారు. కే.బాబు, వీరమాచినేని రాజశేఖర్, ఆర్.పోతురాజు, దమ్ము కార్తిక్, కే.రవీంద్రనాథ్, గౌరవసలహాదారులు శ్రీనివాసులు, నంబయ్య, గాలంకి సుబ్బారావు, యర్రగుంట్ల జయరావు, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ డిజిటలైజేషన్ ఆన్‌లైన్ వర్క్‌ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

**ముండ్లమూరు, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామ పంచాయతీలో జరుగుతున్న స్వర్ణ గ్రామ పంచాయతీ డిజిటలైజేషన్ ఆన్‌లైన్ వర్క్‌ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటరాయుడు. ఈ సందర్భంగా సచివాలయంని సందర్శించి ఆన్‌లైన్‌లో వర్క్‌ని పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో ఉన్న ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.జనార్దన్, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహానికి టీవీని బహుకరించిన డాక్టర్ బాబురావు

**చీరాల టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**

చీరాల ఉడ్ నగర్‌లో ఉన్న బాలికల వసతి గృహానికి డాక్టర్ ఐ.బాబురావు రూ.10వేలు విలువ చేసే టీవీని బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో చదివే ప్రతి ఒక్క విద్యార్థి చదువుల్లో రాణించాలని, హాస్టల్లో ఉన్న విద్యార్థులకు ఎటువంటి అవసరం వచ్చినా నేను ముందుండి నీకు సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి సుభాషిని, హాస్టల్ వార్డెన్ విజయ కుమారి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు: చైర్మన్

**కనిగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 8,9 వార్డులో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ వార్డుల్లోని కొన్ని ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు గతంలో స్తంభాలను తరలించారు. అయితే కొన్ని చోట్ల స్థానికులు అభ్యంతరాలు తెలపడంతో పనులు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో అభ్యంతరాలు తెలిపిన స్థానికులతో మున్సిపల్ చైర్మన్ చర్చించి, ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 8వ వార్డులోని ప్రజలు త్రీఫేస్ విద్యుత్ అవసరమని రోరగా అధికారులు అంచనాలు తయారు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికుల నుండి సానుకూలత వ్యక్తం కావడంతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ఇబ్బందులు తొలిగాయని, పనులు మొదలుపెట్టి, స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మున్సిపల్ చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాస్మిన్ షఫీ, చొప్పరపు మాధవి శివ, విద్యుత్ ఏఈ పవన్ కుమార్, ఎల్ఎం వెంకటయ్య, తిరుపతయ్య, కాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మల,మూత్ర విసర్జన రహిత పురపాలక సంఘంగా కనిగిరి

### - మున్సిపల్ కమీషనర్ డానియల్ జోసఫ్

**కనిగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పురపాలక సంఘంగా తీర్మానించినట్లు మున్సిపల్ కమీషనర్ కే.డానియల్ జోసఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణంలోని పొదుపు మహిళా స్వయం సహాయక సభ్యులు, వార్డు సభ్యులతో కలిసి బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పట్టణంగా తీర్మానించామన్నారు. ప్రజలంతా సహకరించి బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకుండా ఉండాలని, ఒక వేళ అలా చేస్తే రూ.500 జరిమాన , 10 రోజుల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. తీర్మాణంపై అభ్యంతరం ఉంటే పురపాలక సంఘం కార్యాలయంలో తెలియజేయాలని కమీషనర్ సూచించారు.

## అక్రమ మద్యం స్వాధీనం

**పీసీపల్లి(కనిగిరి), నవంబర్ 23, ప్రభాతవార్త**




పీసీపల్లి మండలంలోని పెద్ద ఇర్లపాడు గ్రామానికి చెందిన మైలా మాల్యాద్రి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్నారని పక్కా సమాచారం మేరకు స్థానిక జి.కోటయ్య తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అతని వద్ద 10 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై తెలిపారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఉగ్ర ఆధ్వర్యంలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కనిగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త**



అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం జననీ చారిటబుల్ ట్రస్టు, శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి శంకర కంటి ఆసుపత్రి ఇన్‌ఛార్జి రవికుమార్ కంటి ఆపరేషన్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన చేశారు. కంటి ఆపరేషన్ కోసం వచ్చిన 98 మందికి శంకర కంటి ఆసుపత్రి పారా మెడికల్ సిబ్బంది కంటి చూపు, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. డాక్టర్ సిద్దార్థ్ కంటి వైద్య పరీక్షలు చేయగా 79 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపికయ్యారు. వీరిని ఆదివారం ఉదయం 10గంటలకు అమరావతి గ్రౌండ్స్ నుంచి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో పెద్ద కాకాని శంకర ఆసుపత్రికి తరలించనున్నారు. వైద్య శిబిరంలో ఐటీడీపీ నాయకులు షేక్ జంషీర్ అహ్మద్, మద్దిశెట్టి రమాదేవి, షేక్ షరీఫ్,ధనలక్ష్మి, పార్వతి, దొరసాని, రెహ్మాన్, కరిముల్లా, ఖాజా తదితరులు వాలంటీర్లుగా పని చేశారు.

## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**కనిగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త**



సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై టి.శ్రీరామ్ అన్నారు. శనివారం కనిగిరి ఎంఎస్ఎం ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్‌లో వచ్చే లోన్ యాప్‌ల జోలికి పోవద్దని హెచ్చరించారు. యాప్‌లలో ఇచ్చే లోన్లకు ఆశపడి మన బ్యాంక్ ఖాతాల్లో ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లు మింగేస్తున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఎక్కువై చాలా మంది లోన్ యాప్‌ల ద్వారా డబ్బులు పోగొట్టుకుంటున్నారని సైబర్ నేరాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. 18 సంవత్సరాలు దాటని మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడపరాదన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. మంచి నడవడిక మీదనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. వాహనాలను నడిపేటప్పుడు ఎక్కువ వేగంతో నడపకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీరామ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్రహారం గ్రామంలో అవగాహన కల్పించిన ఎస్సై వై.నాగరాజు

**ముండ్లమూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని అగ్రహారం గ్రామంలో శనివారం ప్రజల తోటి గ్రామస్తుల తోటి సమావేశమై ప్రజలను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించకూడదని, సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాలు నెమ్మదిగా నడపాలని అవగాహన కల్పించారు.

## డిగ్రీ కళాశాలలో రాజ్యాంగంపై క్విజ్ కార్యక్రమం :ప్రిన్సిపాల్

**దర్శి, నవంబర్ 23, ప్రభాతవార్త**




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దర్శిలో రాజ్యాం గంపై క్విజ్ కార్యక్రమం జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా దళిత బహుజన రిసోర్సు సెంటర్‌తో కలిసి రాజ్యాంగంపై క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగి ఉందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులను పాటించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చరిత్ర అతిథి అధ్యాపకులు క్విజ్ మాస్టర్ బీవీ రమణ ఆధ్వర్యంలో రాజ్యాంగ అంగాహనపై క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ దర్శి ఏరియా కోఆర్డినేటర్ జి.నాగమణి, డీబీఆర్‌సీ ముండ్లమూరు కోఆర్డినేటర్ తప్పెట డేవిడ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక పరిచయ సభ

**ఒంగోలు టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**

పాలస్తీనా ప్రజల పోరాటానికి సంఘీభావంగా ఈ నెల 24 ఆదివారం ఉదయం 11.00 గంటలకు హైదరీక్లబ్ నందు మేల్కొన్న ఆసియా–స్టాలిన్ గ్రాడ్ దీర్ఘ కవితల పుస్తక పరిచయ సభ నిర్వహిస్తున్నట్లు జనసాహితి జిల్లా అధ్యక్షులు జివి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సభకు జనసాహితి నాయకులు డివి అధ్యక్షత వహిస్తారని, వక్తలుగా రాష్ట్ర అధ్యక్షులు దివి కుమార్, నబి కె ఖాన్, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. పాలస్తీనా సంఘీభావ దినం పురస్కరించుకుని నిర్వహిస్తున్న సభకు కవులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు, సామాజిక కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులు ముందు జాగ్రత్తగా సస్యరక్షణ చేపట్టాలి

**దర్శి, నవంబర్ 23, ప్రభాతవార్త**




ప్రస్తుతం ఉన్న వరి, కంది,అపరాలు మిరప పంటల్లో ముందు జాగ్రత్తగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దర్శి వ్యవసాయ పరిశోధన స్థానంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ పి.సంధ్యారాణి అధ్యక్షతన శిక్షణ, సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల అనుసంధానంలో ప్రస్తుత పంటల్లో రైతులకు కావాల్సిన వ్యవసాయ సమాచారాన్ని అందించాలని తెలిపారు. డాక్టర్ పి.సంధ్యారాణి జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులు, సాగు పద్దతుల్లో తీసుకోవాల్సిన అధునాతన యాజమాన్య పద్దతుల గురించి వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు కంది, వరి, మినుము, మొక్కజొన్న, పొగాకు పంటల్లో తీసుకోవాల్సి సస్యరక్షణ చర్యలు, పురుగు మందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఫ్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ పలు పంటల్లో తీసుకోవాల్సిన పోషక ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.

## సీపీఎం మండల కార్యదర్శిగా వెల్లంపల్లి ఆంజనేయులు

**ముండ్లమూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని వేంపాడు గ్రామంలో సీపీఎం నాల్గో మండల మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా మండల మహాసభలో భవిష్యత్తు కార్యచరణలు గురించి చర్చించడం జరిగింది. అనంతరం నూతన మండల కమిటీ కార్యదర్శిగా వెల్లంపల్లి ఆంజనేయులును ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా పంటా ఏడుకొండలు, కే.రమాదేవి, గంగినేని సత్యానారయాణ, ఆబి రాజా, రమేష్, గాలి వెంకటేశ్వర్లు, షేక్ మీరావలిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరు ప్రజల పక్షాన నిలబడి భవిష్యత్తు కర్తవ్యాలపై పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు, బొమ్మతోటి రఘురాము తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి

**దర్శి, నవంబర్ 23, ప్రభాతవార్త**



103 దర్శి నియోజకవర్గంలో సమ్మర్ సమ్మరీ రివిజన్ లో భాగంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని పోలింగ్ బూత్‌లలో బూత్ లెవల్ అధికారులను 2025 జనవరిలో ప్రచురితం కాబోయే ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ లిస్టు అందుబాటులో ఉంచుతూ కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, మార్పులు, చేర్పులను ఈ రోజు నిర్వహించే స్పెషల్ క్యాంపెయిన్ డే రోజు పోలింగ్ కేంద్రాల వద్ద వినియోగించుకోవాల్సిందిగా కోరారు. నియోజకవర్గంలో తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి, కురిచేడు, దొనకొండ మండలాల్లో పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను దర్శి నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, డిప్యూటీ కలెక్టర్, ఫారెస్టు సెటిల్మెంట్ ఆఫీసర్ ఎంవీఎస్ లోకేశ్వరరావు సంబంధిత మండల తహశీల్దార్‌లు, సిబ్బందితో కలిసి సందర్శించడం జరిగింది.

## ఎక్సైజ్ అధికారులు దాడులు - 450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**చీరాల టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**



చీరాల నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నారు. ఏఈ ఎస్ ఆధ్వర్యంలో చీరాల ఎక్సైజ్ పేరం నాగేశ్వరరావు పర్యవేక్షణలో వారి సిబ్బంది శనివారం రాంనగర్, ఆదినారాయణపురం తదితర ప్రాంతాల్లో నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 450 లీటర్ల బెల్లం ఊట గుర్తించి అధికారులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా తయారీకి పాల్పడిన అమ్మినా, వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుచరిత కుటుంబానికి వైసీపీ రూ.10లక్షలు ఆర్థిక సాయం

### - కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

**చీరాల, నవంబర్ 23, ప్రభాతవార్త**



చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో జూన్ 21న కామాంధుల చేతిలో అశువులు బాసిన యువతి సుచరిత కుటుంబాన్ని మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైసీపీ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున, నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుచరిత మృతి ఘటన అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని చట్టం కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు పాలపర్తి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆ ప్రాంత నాయకులతో కొద్దిసేపు చర్చించారు. అదే విధంగా పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఛాంబర్లో వైసీపీ కౌన్సిలర్లు ముఖ్య నాయకులతో పార్టీ అంశాలపై చర్చించారు.

## వేస్ట్ పిక్కర్స్ కుటుంబాలను ఆదుకుంటాం - ఆర్డీఓ

**చీరాల టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**



వేస్ట్ పిక్కర్స్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. చీరాల స్థానిక విటల్ నగర్ స్మశాన వాటిక వద్ద ఉన్న వేస్ట్ పిక్కర్స్ వృత్తి చేస్తూ నివాసం ఉంటున్న కుటుంబాలను ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఉత్తర్వులు ఈ మేరకు ఈ రోజు ఈ కుటుంబాలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నామని ఇక్కడ చాలా మందికి ఇంటి స్థలం సమస్యను గుర్తించి వారికి నివేశ స్థలాలను కేటాయించేందుకు చీరాల పరిధిలో స్థలం సేకరించి పరిశీలించాలని అయినా చీరాల తహశీల్దార్ గోపికృష్ణకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజీఆర్‌ఎఫ్ ద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కరణ

**వేటపాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త**



కమ్యూనల్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ ఫోరం సీజీఆర్‌ఎఫ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ మరియు అవగాహన సదస్సును శనివారం సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ అధ్యక్షతన నిర్వహాఇంచారు. ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారుల సమస్యలు మొత్తం 11అర్జీలురాగా 9 అర్జీలను ఇమ్మానియేల్ వెంటనే పరిష్కరించారు. మిగిలిన రెండు అర్జీలు కాలపరిమితి లోపు పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. ఈ సదస్సులో జీసీఆర్‌ఎఫ్ సభ్యులు, సూపరింటెండెంట్ ఇంజనీర్ బాపట్ల, చీరాల ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జాన్ థామస్, విద్యుత్ అధికారులు, సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండలి - ఎస్సై శ్రీకాంత్

**నాగులుప్పలపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త**



ఇటీవల కాలంలో సైబర్‌నేరాలు పెరిగిపోయాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఎస్సై మండలంలోని నిడమానూరు ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థినులతో మాట్లాడారు. స్మార్ట్ ఫోన్లు వినియోగించేటప్పుడు జాగ్రత్తలు వహించాలన్నారు. అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని కోరారు. అపరిచితులు పంపే సందేశాలను పరిగణలోకి తీసుకోవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ళు నూతన పద్దతులను అవలంభించి మోసగిస్తున్నారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని చెప్పారు. బాల్య వివాహాల వలన ఆరోగ్యకరమైన సమస్యలు తలెత్తుతాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

24-11Pg5.qxd:24-11Pg5.qxd 01/01/01 8:14 AM Page 1



# 26న 'మహా' సిఎం ప్రమాణం



## రేసులో ఫడ్నవిస్‌కు అగ్రస్థానం

## కేంద్ర మంత్రిగా షిండేకు అవకాశం!

## అజిత్‌పవార్‌కు మళ్లీ డిప్యూటీ సిఎం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రమాణ స్వీకారం తేదీని కూడా ఖరారుచేసారు. ఈనెల 26వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని కూటమి నేతలు వెల్లడించారు. కూటమి మూడుపార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారనిఈ సందర్భంగా షిండే చెపుతున్న సంగతి తెలిసిందే. బిజెపిశాసనసభా పక్ష సమావేశం ఈనెల 25వ తేదీ నిర్వహించాలనినిర్ణయించారు. అలాగే ఎన్సీపీ, శివసేన షిండేనేతలు కూడా అజిత్ పవార్, షిండేలను ముఖ్యమంత్రిగా ప్రకటించాలంటూ ఎవరికి వారు నినాదాలుచేస్తుండటంతో ఇపుడు సీఎం ఎవరన్న ఉత్కంఠపెరిగింది. బిజెపి వర్గాల కథనం ప్రకారం బిజెపి హైకమాండ్ దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక అనివార్యం అని చెపుతున్నారు. అలాగే పార్టీకి ఇతోధికంగా తోడ్పాటునందించిన ఏక్‌నాథ్ షిండేను రాజీనామాచేయించి కేంద్రమంత్రిగా కేబినెట్‌లోకి తీసుకోవాలని బిజెపి అధిష్టానం యోచిస్తున్నట్లు కూడా సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అజిత్‌పవార్, ఏక్‌నాథ్ షిండే లతోఫోన్‌లో మాట్లాడారు. దేవేంద్రఫడ్నవిస్‌తో కూడా మాట్లాడి ప్రభుత్వ ఏర్పాటు ప్రణాళికపై చర్చలుజరిపినట్లు నేతలు చెపుతున్నారు. అంతకుముందే ఫడ్నవిస్ కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కలుసుకున్నారు. ఇతర బిజెపి నేతలతో కలిసి కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నాయకుడు భూపేంద్రయాదవ్‌ను కూడా కలిసి చర్చలుజరిపారు.

ఏక్‌హైతో సేఫ్‌హై,మోడీ హైతో ముమ్‌కిన్ హై అంటూ ఫడ్నవిస్ తన ఎక్స్‌లో పోస్టుచేసారు. ఇప్పటికే రెండుపర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవిస్ హైకమాండ్ పట్ల అంకిత భావంతో కొనసాగుతూ వచ్చారు. అమిత్‌షా ఆదేశాలతో గత ప్రభుత్వంలో షిండే ముఖ్యమంత్రిగా కొనసాగితే ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా కొనసాగేందుకు ఎలాంటి అయిష్టతను చూపించలేదు. అలాగే ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ నేతృత్వంలో వచ్చిన ఎమ్మెల్యేల కూటమినికూడా తనలో చేర్చుకుని డిప్యూటీగా అజిత్‌కు అప్పగించడాన్ని కూడా తనే సిఫారసుచేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తలపండిననేతగా వెలుగొందుతున్న ఫడ్నవిస్‌కే సీఎం పదవిమళ్లీ దక్కుతుందన్న భావన సర్వత్రా నెలకొంది. ఇక ఎన్సీపీ చీలికవర్గం నేత అజిత్‌పవార్‌కు యధావిధిగా మళ్లీ డిప్యూటి సిఎం పదవిని అప్పగిస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఫడ్నవిస్ మళ్లీ సిఎంగావస్తే హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సాధించినవారవుతారు.



# పార్లమెంటులో వయనాడ్ గొంతుకనవుతా!

## ఎన్నికల ఫలితాలపై ప్రియాంక గాంధీ

**వయనాడ్, నవంబరు 23:** ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసి తొలిసారి భారీ మెజార్టీతో గెలిచిన ప్రియాంక వయనాడ్ ప్రజల అభిమానానికి రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిపిఐ నేతపై 4.08 లక్షల మెజార్టీతో గెలిచిన ప్రియాంక ఫలితాలపై స్పందించారు.

మీరునాపై ఉంచిన నమ్మకానికి ఉప్పొంగిపోతున్నానని హర్షం వ్యక్తంచేసారు. పార్లమెంటులో వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురుచూస్తున్నానని ఆమె అన్నారు. ఇది మీ విజయం అనిభావించేలా మీ కలలు, ఆశలను అర్థంచేసుకున్న వ్యక్తిగా పార్లమెంటులో నా గళం వినిపిస్తాను. ఈ గౌరవాన్ని అందించి నాపై అపారమైన ప్రేమ చూపించినందుకు ధన్యవాదాలని యుడిఎఫ్‌లోని సహచరులు, కేరళ వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు వలంటీర్లు నాకోసం ఎంతగానో కష్టపడిపనిచేసిన కార్యాలయ ఉద్యోగులకు ధన్యవాదాలన్నారు. మీరంతా రోజుకు 12 గంటలు అవిశ్రాంతంగా నాతోకలిసి ప్రయాణించి మనమంతా నమ్మే ఆశయాలకోసం నిజమైన సైనికుల్లాపనిచేసారని, నా తల్లి, భర్త పిల్లలు అందించిన ప్రేమ, ధైర్యానికి ఈకృతజ్ఞతలు ఎంతమాత్రం సరిపోవన్నారు. రాహుల్ నువ్వు అందరికంటే ధైర్యవంతుడివి. నాకు వెన్నంటి నిలిచినందుకు థాంక్యూ అని ప్రియాంక తన సోషల్‌మీడియా పోస్టులో వెల్లడించారు.



## మసకబారుతున్న మరాఠా యోధుని ప్రతిష్ట

### శరద్‌పవార్‌ను ఆదరించని మరాఠా ఓటర్లు

**ముంబయి, నవంబరు 23:** రాజకీయ కురువృద్ధుడు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్ ప్రాభవం మహారాష్ట్రలో మసకబారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఆయన ఎన్సీపీని స్థాపించి రాష్ట్ర రాజకీయాలనుకూడా శాసించారు. అయితే ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ గత ఏడాది పార్టీని చీల్చి బిజెపి కూటమిలోచేరాడు. దీనితో తాను ప్రారంభించిన పార్టీ తనకు కాకుండాపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన మార్కురాజకీయాలు నడిపించాలనిచూసిన ఆయన్ను మరాఠా ప్రజలు ఆదరించలేదు. ఎంవిఎకూటమిలోభాగంగా 86 స్థానాల్లో పోటీచేసిన శరద్‌పవార్ ఎన్సీపీ విభాగంకేవలం 13 సీట్లకే పరిమితం అయింది.బారామతినుంచి పోటీచేసిన అజిత్ తన సోదరుడి కుమారుడు ఎన్సీపీ ఎస్పీ అభ్యర్థి యుగేంద్ర పవార్‌పై ఘన విజయం సాధించారు. బిజెపి అజిత్‌ను తట్టుకుని ఆయన కూతురు ఎంపి సుప్రియా సూలే పార్టీని నిలబెట్టగలుగు తారా అన్న సందే హాలు వ్యక్తం అవుతున్నాయి.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సిఎం హర్షం



**బెంగళూరు, నవంబరు 23:** మహారాష్ట్రలో ఘోర పరాభవం ఎదుర్కొన్న కాంగ్రెస్ కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయంసాధించింది. శిగ్గావ్, సండూరు, చెన్నపట్నంలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సిఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు ఎక్స్‌వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించి ఈ విజయం ఓ అద్భుతంలా కనపడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి, మాజీ సిఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై శిగ్గావ్, సండురు స్థానాల్లో బిజెపి అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో బిజెపి అభ్యర్థి బసవరాజ్‌బొమ్మై, చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి కుమారస్వామి, సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. అయితే తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండుస్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. మహారాష్ట్రలో ఘోర పరాజయంతో కాంగ్రెస్ గట్టి దెబ్బ తగినప్పటికీ, ఝార్ఖండ్‌లో జెఎంఎం,కాంగ్రెస్ కూటమి గెలుపు స్వల్ప ఊరట కలిగిస్తోంది.

# ఒకే పార్టీ ఒకదేశం దిశగా వెళుతున్నాం!

## మహారాష్ట్ర ఫలితాలపై శివసేన థాకరే వెల్లడి

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో దేశం ఒకే పార్టీ ఒకదేశం దిశగా ముందుకు సాగుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం ఆయన ఫలితాలను విశ్లేషించుకుని ప్రజలకుమరింత చేరువ అయ్యేందుకు కృషిచేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా విజయాలు సాధించిన నాలుగు నెలలకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి ఘోరపరాజయానికి గల కారణాలను విశ్లేషిస్తామన్నారు. ఎంవిఎ ర్యాలీలకు ప్రజలు భారీగానే తరలివచ్చారని, అధికార మహాయుతికంటే మెండుగా హాజరయ్యారని, ప్రజలు మా ప్రసంగాలు ఓర్పుతో విన్నారన్నారు. ఒక ఖాళీ కుర్చీ ఎలా ఓట్లను సాధించుకోగలదో అంతుబట్టకుండా ఉందన్నారు. ఈసందర్భంగా జెపినడ్డాచేసిన వ్యాఖ్యలను థాకరే గుర్తుచేసారు. భవిష్యత్తులో ఒక్క పార్టీమాత్రమే ఉంటుందని, ఇపుడు అదే దిశగా వెళుతున్నామని, ఒకేపార్టీ ఒకదేశం దిశగా ముందుకువెళుతున్నామని అన్నారు. అయితే తమపార్టీ ఆశలు సజీవంగా ఉన్నాయని, తల్లకిందులయిన ఫలితాలను మళ్లీ మెరుగుపరుచుకోగలమని అన్నారు.

# ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో హింస

## 24 గంటల్లోనే 18 మంది మృతి



**పెషావర్, నవంబరు 23:** పాకిస్థాన్‌లోని ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోజరిగిన హింసలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. వాహనాల కాన్వాయ్‌పై దాడి అనంతరం ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులోని కుర్రం జిల్లా అలీజాయ్, బగన్ తెగలమధ్య ఈ ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో 47 మందివరకూ హత్యకు గురయ్యారు. మరోవైపు బలిషెల్, ఖార్‌కాలీ, కుంజ్ ఆలీజాయ్, మక్బాల్‌లో సైతం కాల్పులు కొనసాగుతున్నాయి. భారీ ఆయుధాలతో ఒకరిపై ఒకరు దాడులుచేసుకుంటున్నారు. ఈఘర్షణల్లో ఇప్పటివరకూ 18 మంది చనిపోగా 30 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణల్లో 30 మంది చనిపోయినట్లు ప్రైవేటు కథనాలు వస్తున్నాయి. ఈ అల్లర్లలో ఇండ్లతోపాటు దుకాణాలుసైతం ధ్వంసం అయ్యాయి. ఘర్షణల కారణంగా సురక్షిత ప్రాంతాలకు ప్రజలందరూ పరారయ్యారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతోశనివారం విద్యాసంస్థలను మూసివేసారు. బగన్, మండూరి, ఓచాట్‌లో 50 మందికిపైగా ప్రయాణీకుల వాహనాలపై దాడులుచేసారు. ఈ క్రమంలో ఆరువాహనాలు ఢీకొనడంతో మహిళలు, పిల్లలుసహా 47 మంది ప్రాణాలు కోల్పోయారు. వాహనాలు పరాచినార్‌నుంచి ఖైబర్ ఫక్తూన్‌ఖ్వారాజధాని పెషావర్‌కు వెళుతుండగా ఈఘటన చోటుచేసుకుంది. బాధితుల్లో ఎక్కువ మంది షియా వర్గంముస్లింలే ఉన్నారు.

# మహారాష్ట్రలో బిజెపికి సీట్ల సునామీ: ఫడ్నవిస్



**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై బిజెపి సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్రమోడీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల చక్రవ్యూహాంను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని, తదుపరి సిఎం ఎవరనే విషయంపై మహాయుతి నేతలు నిర్ణయిస్తారని ఫడ్నవిస్ స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మూడుపార్టీలకుచెందిన నేతలు కూర్చుని నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈనిర్ణయం అందరికి ఆమోదయోగ్యంగానే ఉంటుందన్నారు. సిఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది బిజెపి విజయమన్న ఫడ్నవీస్ ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనన్నారు.

## బీరూట్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

**బీరూట్,నవంబరు 23:** లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో ఒక భవనం నేలమట్టం అయింది. దీనితో ఆ భవనంలో ఉన్న 11 మంది మృతిచెందగా మరో 20 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌జరిపిన దాడిలో ఎనిమిది అంతస్తులభవనం పూర్తిగా ధ్వంసం అయింది. అధిక జనాభా సాంద్రత కలిగిన బస్తాజిల్లాపై ఐదు క్షిపణులతో దాడి జరిగింది. ఇజ్రాయెల్ దాడితో నగరంలోపేలుళు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనపట్ల ఇజ్రాయెల్ మిలిటరీ ఎలాంటిప్రకటనచేయలేదు. బస్తాకు ఎమర్జెన్సీ దళాలు చేరుకున్నాయి.శిథిలాలను తొలగించేందుకుప్రయత్నాలుప్రారంభించారు. ఈ వారంలో నాలుగోసారి బీరూట్‌పై ఇజ్రాయెల్ దాడులుచేసింది.

# దశలవారీగా తుంగభద్ర డ్యాం గేట్ల మార్పు

## గేట్ల మార్పిడిపై సుదీర్ఘ చర్చ

### ప్రాజెక్టుపై చర్చ లో అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రతినిధి

**అనంతపురం, నవంబరు 23, ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్ట్ అయిన తుంగభద్ర జలాశయం గేట్లను మార్చాలన్న తుంగభద్ర బోర్డు ప్రతిపాదనకు దశలివారీగా మార్పునకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ అధికారులు అంగీకరించారు.. గేట్ల మార్పిడిపై నిపుణుడు బజాజ్ ఇచ్చిన నివేదిక పై సభ్యులు పూర్తిస్థాయిలో చర్చించారు. టీబి బోర్డు చైర్మన్ ఎస్ఎన్ పాండే అధ్యక్షతన శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో తుంగభద్ర జలాశయం 33 గేట్లు మార్చాలని ప్రతిపాదించారు. కేంద్ర జలవనుల శాఖ సంయుక్త కార్యదర్శి రిచా మిశ్రా, తెలంగాణ ప్రతినిధి అనిల్ కుమార్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గేట్ల మార్పిడిపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. కర్ణాటక ప్రతినిధిగా జలవనురుల శాఖ కార్యదర్శి కృష్ణ మూర్తి కులకర్ణి, ఆంధ్ర ప్రతినిధిగా చీఫ్ ఇంజనీర్ నాగరాజు తదితర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గేట్లు దశలవారీగా మార్చాలని ఏకాభిప్రాయంతో వచ్చారు ఇదే సమయంలో జాతీయ జలాశయ భద్రతా సంస్థకు లేఖ రాసి గేట్ల మార్పుడిపై తమ అభిప్రాయాలు తెలుసుకోవాలని కొందరు సభ్యులు కోరినట్లు తెలిసింది. ఇప్పుడు నిపుణుడు ఇచ్చిన నివేదికతో పాటు రెండో అభిప్రాయాన్ని కూడా తీసుకుంటే బాగుంటుందని, అందుకు లేఖ రాయాలని సభ్యులు కోరారు.కొత్త గేట్లు అమర్చాలని నిపుణుల కమిటీ నివేదికను బోర్డు సమావేశంలో సభ్య కార్యదర్శి ఓఆర్కే రెడ్డి ప్రవేశ పెట్టారు. దీనిని మూడు రాష్ట్రాల అధికారులు ఆమోదించారు. దశలవారీగా గేట్లనుమార్చాలని అధికారులు నిర్ణయించారు.. ఇదే సమయంలో తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో కర్ణాటక ప్రభుత్వం తమ అవసరాల కోసం నిర్మిస్తున్న నలిని ప్రాజెక్టుకు టీవీ బోర్డు అనుమతి ఇవ్వాలని కర్ణాటకప్రతినిధి సమావేశంలోకోరగా తెలంగాణ ప్రతినిధి వ్యతిరేకించినట్లు తెలియ వచ్చింది..

# మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రాధాన్యత ఇచ్చింది, అందుకే ప్రజలు పట్టం కట్టారు



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి దూసుకుపోతోంది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ ఎలాంటి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ నేపథ్యంలో బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. మహాయుతి కూటమి నేతలందరికీ అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, అందుకే మహారాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కడుతున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు.


మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి చరిత్రాత్మక విజయం కట్టబెడుతున్న ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రజల ఆకాంక్షలకు కట్టుబడి, మహారాష్ట్ర సమగ్ర పురోగతికి ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని గడ్కరీ పేర్కొన్నారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి మరింత ఉన్న స్థాయికి చేరుతుందని అన్నారు. ఇంతటి ఘనవిజయం కోసం శ్రమించిన ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్, ఎన్సీపి అధినేత అజిత్ పవార్, బిజెపి, మహాయుతి నేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 'మహా' పతనం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో శతాధికవసంతాల పార్టీకాంగ్రెస్ ఘోరంగా దెబ్బతిన్నది. మహారాష్ట్ర ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంతగా బలహీనపడింది. క్రమంగా తగ్గుతూ వస్తున్న సంఖ్యాబలం ఈ ఎ న్నికల్లో పాతిక సీట్లకు లోపే పరిమితం అయింది. సుమారు 34 ఏళ్లుగా పార్టీ ఏనాడూ సొంత మెజార్టీతోప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయింది. 1990లో శరద్‌పవార్ నేతృత్వంలో 49 శాతం ఓట్లతో 141స్థానాలు సాధించింది. ఆ తర్వాత ఏ ఎన్నికల్లోను మూడంకెల సీట్లు సాధించలేదు. శరద్‌పవార్ పార్టీనుంచి బయటకు వెళ్లి సొంతకుంపటి పెట్టుకోవడంతో 1995లో హస్తం పార్టీ 80 సీట్లకే పరిమితం అయి రెండోసారి అధికారానికి దూరం అయింది. హస్తం గుర్తుకు అండగా నిలిచిన మరాఠా ఓట్లను ఎన్సీపీతోకలిసి పంచుకోవాల్సిన దుస్థితి వచ్చింది. వెనువెంటనే విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్ సారథ్యంలో పార్టీ బలం పుంజుకోలేకపోయినా ఎన్సీపీ పొత్తుతో అధికారంలోకి వచ్చింది. 2004నుంచి 2009 వరకూ విలాస్‌రావ్ సీఎంగా కొనసాగారు. చివరిలో 2008 ముంబయి దాడుల అనంతరపరిణామాలతో పదవి కోల్పోగా అశోక్‌చవాన్ నేతృత్వంలో 2009లో ఎన్నికలకు వచ్చారు. కొంతమెరుగయి 82 సీట్లు సాధించింది. అవినీతి ఆరోపణల వెల్లువ, మోడీ హవాతోమహారాష్ట్రలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బతిన్నది.

# రైల్వే పార్సిల్ కార్యాలయాల్లో నగదు చెల్లింపులకు స్వస్తి!



## డిజిటల్ పద్ధతికి శ్రీకారం

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని రైల్వేలో గల 35ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే జోన్‌వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయడానికి రైల్వే వినియోగదారుల వాణిజ్య,వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు దక్షిణ మధ్య రైల్వే మరిన్ని మార్గాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి డిజిటల్ చెల్లింపులను పెంచడానికి జోన్లలోని ఆరు డివిజన్లలోని రైల్వే స్టేషన్లలోని 35 ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా చార్జీల చెల్లింపు విధానాన్ని ప్రవేశ పెట్టింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లిలతో పాటు హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ,నిజామాబాద్,విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్‌లలో,గుంతకల్లు డివిజన్‌లో కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్లు, రేణిగుంట, డోన్, చిత్తూరు, గుంటూరు డివిజన్‌లో గుంటూరు, నంద్యాల, నాందేడ్ డివిజన్‌లో నాందేడ్, పర్బాని, ఔరంగాబాద్,అదిలాబాద్, పూర్ణ తదితర పార్సిల్ కార్యాలయాలు/స్టేషన్లలో క్యూఆర్‌కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా యూ.పి.ఐ ద్వారా చెల్లింపు చేసే సదుపాయం కల్పించడానికి పార్సిల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పి.ఎం.ఎస్)లో ఐ.టి అప్లికేషన్‌ను తగిన విధంగా మార్పు చేసి ప్రారంభించబడింది. దీని ప్రకారం క్యూఆర్‌కోడ్ డిస్ప్లే పరికరాలు పార్సిల్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయ బడ్డాయి. పి.ఎం.ఎస్ విధానంతో అనుసంధానించబడ్డాయి. సంబంధిత లావాదేవీ యొక్క నిర్దిష్ట క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వినియోగదారుల ప్రయోజనం కోసం మరొక డిజిటల్ చెల్లింపు ఎంపికను రూపకల్పన చేసి ప్రవేశపెట్టినందుకు కమర్షియల్ టెక్నికల్ ప్రయత్నాలను యంత్రాంగాన్ని ప్రయత్నాలను అభినందించారు. ఈ సదుపాయం పార్సిల్ బుకింగ్ లావాదేవీని పూర్తి చేయడానికి తీసుకునే మొత్తం సమయాన్ని ఆదాచేస్తోందని నగదు చెల్లింపులకు సంబంధించిన సమస్యలను నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన, మెరుగైన సదుపాయమైన చెల్లింపు విధానం అని ఆయన అన్నారు.

# కేదార్‌నాథ్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గెలుపు

**డెహ్రాడూన్, నవంబరు 23:** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఆ అసెంబ్లీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి ఆశా నౌటియాల్ గెలుపొందారు. 5622 ఓట్ల తేడాతో ఆమె విజయం సాధించారు. ఆశాకు 23814 ఓట్లు పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ రావత్‌కు 18192 ఓట్లు పడ్డాయి. జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్‌లో బిజెపి అభ్యర్థి గెలవడం పట్ల సిఎం పుష్కర్‌సింగ్ థామీ సంతోషం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై కేదార్‌నాథ్ ప్రజలు విశ్వాసం చూపినట్లు సిఎం తన ట్వీట్‌లో వెల్లడించారు. పవిత్ర భూమి కేదార్‌నాథ్ గురించి తప్పుడు ప్రచారం చేసే వారికి ఇది గట్టి కౌంటర్ అని ఆయన పేర్కొన్నారు. కేదార్‌నాథ్ అసెంబ్లీ సీటు నుంచి ఇప్పటి వరకు అయిదుసార్లు మహిళలు ఎమ్మెల్యేగా గెలిచారు. 2002 విధాన సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఆశానౌటియాల్ విజయం సాధించారు. ఆ తర్వాత 2007లో కూడా ఆమే విక్టరీ కొట్టారు. ఇక 2012లో కాంగ్రెస్ అభ్యర్థి శైలారాణి రావత్ ఆ స్థానం నుంచి గెలుపొందారు. అయితే 2022లో శైలారాణి బిజెపి సీటుపై పోటీ చేసి విజయం సాధించారు. ఆమె మృతి చెందడంతో శైలారాణి స్థానం ఆశానౌటియాల్ పోటీ చేసి గెలుపొందారు. దీంతో అయిదోసారి ఆ స్థానం నుంచి మహిళా అభ్యర్థే విజయం సాధించారు.

# సత్యసాయి సేవలు మానవాళికి స్ఫూర్తిదాయకం :మంత్రి సత్య కుమార్ యాదవ్




**పుట్టపర్తి టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త** సత్యసాయి బాబా సేవలు విశ్వ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్య సాయి బాబా తన ఆధ్యాత్మిక ప్రసంగాల ద్వారా ప్రపంచంలో అనేకమంది భక్తులను సంపాదించుకున్నారని, సత్య సాయి స్ఫూర్తితో సేవే మార్గంగా ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, కొన్ని సంవత్సరాల క్రితం భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో ప్రశాంతి నినానికి వచ్చి సత్యసాయి ఆశీస్సులు పొందానన్నారు. సత్య సాయి బాబా తన 24వ ఏటని ప్రశాంతి నిలయాన్ని స్థాపించి 70 ఏళ్ల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా విద్య, వైద్యము, త్రాగునీరు ప్రజలకు అందించారన్నారు. సత్యసాయి సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రేమే లక్ష్యం సేవే మార్గంగా సత్య సాయి బాబా చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్య సాయి సెంటర్ ట్రస్ట్ చేపట్టిన కలప తరువు ప్రాజెక్టులో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్, వయనాడ్‌లో కాంగ్రెస్ గెలుపు విమర్శకులకు గుణపాఠం

## - తిరుపతిలో నేతల సంబరాలు

**తిరుపతి,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్నరోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతుపలికి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కల్పించేదిశగా ఆలోచన చేస్తున్నారని, తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో, వయనాడ్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం నిదర్శనమని తిరుపతిలో ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులేదని విమర్శించే రాజకీయపార్టీల విమర్శకులకు ఈ ఎన్నికల ఫలితాలు గుణపాఠం అన్నారు. వయనాడ్‌లో ప్రజలు రాజీవ్‌గాంధీ కుటుంబానికి మద్దతుగా నిలవడం, గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీని గెలిపించడం, ఇప్పుడు ప్రియాంకగాంధీని గెలిపించి కాంగ్రెస్‌కు ప్రజలు విజయం చేకూర్చిపెట్టారని తిరుపతి సిటీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో తిరుపతిలో ఆ పార్టీ నేతలు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, పిసిసి ప్రధాన కార్యదర్శులు వెంకటనరసింహులు, లోకేష్‌రెడ్డి, సుప్రజ. తలారి గోపి తదితరులు తిరుపతిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద బాణా సంచాల పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్ కాంగ్రెస్‌పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చే తీర్పును, ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.



# మండవల్లిలో దారుణం - తల్లి, కుమారుడి దారుణ హత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. తల్లి, కుమారుడిని గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా హత్య చేసి పరారయ్యారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మృతులు మండవల్లి మండలంలోని గన్నవరానికి చెందిన రొయ్యురు భ్రమరాంబ (60), సురేష్ (21)లు శనివారం వేకువజామున తమ నివాసం వద్ద విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై రామచంద్రరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఏలూరు డిఎస్పి శ్రావణ్‌కుమార్ , సిఐ రవికుమార్‌లు క్లూస్ టీం సహాయంతో పరిశీలన అనంతరం వారు మాట్లాడారు. గురువారం అర్ధరాత్రి మెడపై కత్తితో కోసి దుండగులు అతి కిరాతకంగా హత్య చేసినట్లు గుర్తించామన్నారు. మృతుల కుటుంబ నేపథ్యంలో ఆస్తి తగాదాలే హత్యకు కారణమని అనుమానిస్తున్నట్లు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. పంచనామా అనంతరం మృతదేహాలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంట హత్యలతో గన్నవరం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. పోలీసులు, పోలీస్ జాగిలాలు ఊరంతా కలయతిరిగి క్లూస్ సేకరించినట్లు తెలిపారు.

# గంజాయిని తరలిస్తున్న నలుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద దేవరపల్లి ఎస్సై వి.సుబ్రహ్మణ్యంకు అందిన ముందస్తు సమాచారం మేరకు శనివారం ఉదయం ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారిపై స్థానిక డైమండ్ జంక్షన్ వద్ద తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే రెండు మోటార్ సైకిళ్ళపై కొవ్వూరు వైపు నుండి నల్లజర్ల వెళ్తున్న నలుగురి వ్యక్తుల వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ బి.నాగేశ్వర నాయక్ ఎస్సై వి.సుబ్రహ్మణ్యం దేవరపల్లి సిఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. కేరళ రాష్ట్రానికి చెందిన యువకులు అమల్ కృష్ణ (25), మహ్మద్ సాహుల్ (20), సాహుల్ మొన్ పాడేరు, ఒరిస్సా నుండి కోయంబత్తూర్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రం నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** శబరిమల వెళ్ళే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ నుంచి మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. శ్రీకాకుళం-కొల్లాం-శ్రీకాకుళం ప్రత్యేక రైళ్లు : శ్రీకాకుళం నుంచి కొల్లాం వెళ్ళే నెంబర్ 08553ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 1 నుంచి 2025జనవరి 26వరకు ప్రతి ఆదివారం ఉదయం 6గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 08554ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 27నుంచి 2025జనవరి 27వరకు సోమవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 4.30గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో పొందూరు, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి,దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్, కొట్టయాం, చెంగనస్సేరి, తిరువళ్ళ, చెంగనూరు, మవెళికర, కణ్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖ-కొల్లాం-విశాఖ ప్రత్యేక రైళ్లు : విశాఖపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబరు 4 నుంచి 2025ఫిబ్రవరి 26వరకు ప్రతి బుధవారం ఉదయం 8.20గంటలకు విశాఖ పట్నం నుంచి బయలుదేరి గురువారం మధ్యాహ్నం 12.55గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 08540ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 5నుంచి ఫిబ్రవరి 27వరకు కొల్లాం నుంచి గురువారాల్లో రాత్రి 7.35గంటలకు బయలుదేరి విశాఖపట్నంకు శుక్రవారం రాత్రి 11.20గంటలకు చేరు కుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, సామర్లకోట,రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తెనాలి,ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ,ఎర్నాకులం, కొట్టయాం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు, మావేళికర, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి నృత్య నీరాజనం:** దుర్గమ్మ వారికి శనివారం విజయవాడలోని నందకుమార్ డ్యాన్స్ ఇన్సిట్యూట్‌కు చెందిన నాట్యాచార్యులు కె చైతన్య శిష్యబృందం లాలస, లలన, హేతిక, నాగభవాని, రిషిక, సుదీక్ష, దీక్ష, లిఖిత, తనిష్క, ధన్యశ్రీ, జాను లు మూషికవాహన, అంబాపరాకు, సౌభాగ్యలక్ష్మీ, కృష్ణకృష్ణ, అయిగిరి నందిని, రామ రామ, గరుడ గమన, పరమపురుష, అయ్యప్ప కీర్తనలు, అన్నమాచార్య కీర్తన ఇటి ముద్దులాడే వంటీ కీర్తనలకు నృత్యరీతులను అద్భుతంగా పలికించిభక్తుల మన్ననలందుకున్నారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి రు.1,00,116ల విరాళాన్ని ఏలూరుకు చెందిన ఏ వేంకటపతిరావు దంపతులు విరాళంగా శనివారం అందించారు.

అలాగే తమిళనాడు లోని తిరుచ్చికి చెందిన రాధ కన్నన్ దంపతులు రు.1లక్ష విరాళంగా అందించారు.

వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# జనసేన ఎంపిలతో పవన్ కల్యాణ్ భేటీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ విధానాలకు అనుగుణంగా పార్లమెంటులో వ్యవహరిస్తూ, రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకుని రావాలన్నారు.ఈ నెల 25వ తేదీ నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన విషయాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టుల ప్రస్తావన తదితర అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంపీలు బాలశౌరి గారు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాలకు అనుగుణంగా పార్లమెంటులో మన వాణి విన్పించాలన్నారు. రాష్ట్రాభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న కృషి.వివిధ సంక్షేమ పథకాలకు నిధులు రాబట్టడం వంటి అంశాలపై పవన్ జనసేన ఎంపీలకు వివరించారు. పవన్‌ను కలుసుకున్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ శ్రీ కె. పట్టాభిరామ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు.తనకు అన్ని విధాలుగా సహకారం అందివ్వాలని కోరారు.నిజాయితీకి నిర్వచనం లాంటి పట్టాబి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్‌గా తన బాధ్యతలను అందరు మెచ్చుకునే దిశలో కృషి చేయాలన్నారు.

రాష్ట్రాన్ని పరిపూర్ణ ప్రజారోగ్యకేంద్రంగా కలిసికట్టుగా అందరం కృషి చెద్దామని పవన్ కల్యాణ్ అన్నారు.పవన్‌ను పట్టాబి ఘనంగా సత్కరించారు.



పవన్ కల్యాణ్‌తో పట్టాబి

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు,

## రూ.861 కోట్లతో పనులు ప్రారంభించాం: మంత్రి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్లకు సరికొత్త రూపు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఇందు కోసం దశల వారీగా రోడ్ల పనులు పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు గ్రామంలో గత ప్రభుత్వంలో నిలిచిపోయిన మంగళగిరి నిడమర్రు విదీతీ రోడ్డుకు సంబంధించిన పనులను నేడు మంత్రి పున: ప్రారంభించారు. అదే సమయంలో అక్కడి రోడ్ల పనులను పరిశీలించిన మంత్రి, అక్కడ పనుల తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు...ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మా యువనేత, సహచర మంత్రి వర్యులు నారా లోకేష్ గారి నియోజకవర్గమైన మంగళగిరి నుంచే విదీతీ రోడ్లు పనులు తిరిగి ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందన్నారు.. గత 5 ఏళ్ల పాలనలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు.. దీంతో నేడు ఆయా వ్యవస్థలను సరిదిద్ది, పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం విదీతీ రోడ్లకు సంబంధించిన నిధులను కూడా పక్కదారి పట్టించడంతో ఆయా రోడ్ల పనులు ఎక్కడికక్కడ అర్ధాంతరంగా నిలిచిపోయే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.. దీంతో దిక్కుతోచని స్థితిలో కాంట్రాక్టర్లు కూడా విదీతీ రోడ్ల పనులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి గత ప్రభుత్వంలో దాపురించిందన్నారు..దీంతో నూతనంగా అధికారం చేపట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రోడ్ల నిర్మాణంపై దృష్టిపెట్టడంతో, గ్రామగ్రామాన నేడు రోడ్ల పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ముఖ్యంగా గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో ప్రజలు గుంతలు, గతుకులు రోడ్లతో పడ్డ కష్టాలు నేపథ్యంలో నేడు తొలి దశలో రోడ్ల మరమ్మతులు ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా ఈ ప్రభుత్వం రూ. 861 కోట్లతో ఇప్పటికే పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.. అదే సమయంలో వివిధ కారణాలతో గతంలో నిలిచిపోయిన పలు రోడ్లను కూడా పట్టాలెక్కించేందుకు ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగా గతంలో నిలిచిపోయిన విదీతీ రోడ్లను తిరిగి ప్రారంభించేందుకు ఆయా పనులు చేస్తోన్న కాంట్రాక్టర్లతో స్వయంగా తానే చర్చలు జరపడం జరిగిందన్నారు.. కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో, వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా ఇవ్వడం కారణంగానే నేడు ఆయా కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు.. నేడు జిల్లాలో రూ. 120 కోట్లతో రోడ్ల పనులు సాగుతున్నాయని, మంగళగిరి నియోజకవర్గంలో 51.06 కోట్లతో పనులు సాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రితో పాటు తామంతా రోడ్ల పనులకు సంబంధించి వారం వారం సమీక్షలు నిర్వహిస్తూ, పనులను పర్యవేక్షిస్తున్నామన్నారు.



# రేపు డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు

## ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి డా.గౌరీ లక్ష్మీబాయికి డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం: పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్

**విశాఖపట్నం, నవంబర్ 23:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు ఘనంగా మాన్సాస్ ట్రస్ట్ తో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ , మాన్సాస్ కార్యదర్శి డా.కె.వి.లక్ష్మీపతి రాజు లు తెలిపారు. సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం గల డా.వై.ఎస్.ఆర్.మూర్తి ఆడిటోరియం లో ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి , పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీ బాయి , డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం చేయనున్నట్లు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వారాణసి, శ్రీ కాశీ విశ్వనాథ్ దేవాలయ ట్రస్టీ డా. బ్రిజ్ భూషణ్ ఓఝా, గౌరవ అతిధులుగా పూర్వ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయ మూర్తులు జస్టిస్.డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, సభాధ్యక్షులుగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ లు పాల్గొంటారని ఆంధ్ర సారస్వత పరిషత్ మూడవ ప్రపంచ తెలుగు మహా సభల ముఖ్య సంచాలకులు పి.రామచంద్రరాజు, పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజి తెలిపారు.

# రాహుల్ కి రాజ్యాంగమంటే అర్థం కూడా తెలియదు

## - మోడీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారు :మంత్రి సత్య కుమార్ యాదవ్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యాంగం అనే పదానికి రాహుల్ గాంధీకి అర్థం కూడా తెలియదని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారని ఆయన పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బిజెపి మూల సిద్ధాంతమైన అంత్యోదయకు పట్టం కట్టారన్నారు. విశ్వ నాయకుడిగా ఎదిగిన నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల అక్కడి ప్రజలు విశ్వాసం ప్రకటించారన్నారు. మహారాష్ట్రలో వరుసగా మూడోసారి విజయం సాధించడం సంచలనమేనన్నారు. గత లోక్ సభ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని చేసిన అసత్య ప్రచారం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో కొంత ప్రభావం చూపిందన్నారు. రాజ్యాంగం అంటే ఏమిటో అర్థం కూడా తెలియని వ్యక్తి రాహుల్ అని, ప్రియాంబుల్ కూడా ఏనాడు చదవలేదన్నారు. రాజ్యాంగాన్ని అవమానించి నందుకు రాహుల్ గాంధీ జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలోని అనేక పెద్ద రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవు తోందన్నారు. ఐదేళ్ల క్రితం 151 సీట్లతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైందని, ప్రజలు పార్టీ పట్ల నమ్మకాన్ని ప్రదర్శించడంతో అనేక రాష్ట్రాలలో బిజెపి వరుసగా గెలుస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అవినీతికి పాల్పడడంలో సిద్ధహస్తుడనుకున్న జగన్మోహన్ రెడ్డి అమెరికా లాంటి దేశంలో కూడా అవినీతికి పాల్పడవచ్చని రుజువు చేశాడన్నారు. కేంద్రంలో ఉన్న మంత్రి గడ్కరి వల్ల శ్రీ సత్య సాయి జిల్లాలో జాతీయస్థాయి రహదారుల నిర్మాణం జరుగు తోందని, జిల్లాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని ఒక ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద సంఖ్యలో భూములు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల రవాణా సౌకర్యాలు సైతం ఇక్కడ ఉన్నాయన్నారు. పుట్టపర్తి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

# జగన్‌కు అదాని ముడుపుల వ్యవహారంలో సంచలన విషయాలు చెప్పిన బాలినేని

**ఒంగోలు, ప్రభాతవార్త** పెను సంచలనంగా మారిన అదాని ముడుపుల వ్యవహారం అమెరికాలో కేసులు నమోదు కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ అటు తిరిగి ఇటు తిరిగి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడకు చుట్టుకుంటున్న వైనం తెలిసిందే. ఈ మొత్తం ఏపిసోడ్ ఇంధన రంగానికి చెందడంతో పాటు సౌర విద్యుత్ కొనుగోలు, ఒప్పందం చుట్టూనే ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో అప్పట్లో జగన్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందించారు. పలు ఆసక్తికర అంశాలను బయటపెట్టారు. ఇవన్నీ ఇప్పుడు బాండుల మాదిరి మారాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సెకీతో ఒప్పందం వెనుక జరిగిన కథ తనకు తెలియదని, అప్పట్లో ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ అర్ధరాత్రి ఒంటిగంట వేళ తనను నిద్రలేపి సంతకం చేయాలని చెప్పారన్నారు. అంత పెద్ద ఒప్పందం గురించి తనతో చర్చించకుండా సంతకం చేయమన్నారంటే ఏదో మతలబు ఉందనే తాను సంతకం చేయలేదని అన్నారు. ఒప్పందం వివరాలు పూర్తిగా తెలియకుండా సంతకం ఎలా చేస్తారని తన పీఎస్ అంతకముందే అప్రమత్తం చేశారని చెప్పారు. కాసేపటి తరువాత ఇంధన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ తన అదనపు పీఎస్‌కు ఫోన్ చేసి సంతకం పెట్టకుంటే దస్త్రాన్ని కేబినెట్ సమావేశానికి పంపాలని చెప్పారని, ఆ తరువాత ఆ రోజు ఆ ఒప్పందాన్ని కేబినెట్ ముందు పెట్టి ఆమోదించుకున్నారని బాలినేని తెలిపారు. సెకి ఒప్పందంపై అంత గూడుపుటాని ఉందని తనకు తెలియదని వ్యాఖ్యానించారు. శ్రీకాంత్ చెప్పినట్లే కేబినెట్ ముందుకు ఆ ఒప్పంద పత్రాలను తీసుకెళ్లారని, మంత్రి మండలిలో దానిని ఆమోదింపచేసుకున్నారని వివరించారు. ఒప్పందంపై ఎక్కడా తాను ఒక్క సంతకం కూడా చేయలేదన్న బాలినేని అంతా ఒక పెద్ద మంత్రి నడిపించారని ఆయన పేర్కొన్నారు. అడపా దడపా శ్రీకాంత్ వచ్చి సెకీతో ఒప్పందం అని చర్చించే వారని, పూర్తి వివరాలు ఎప్పుడు తనకు చెప్పలేదన్నారు. అలాంటి ఒప్పందం గురించి ప్రభుత్వ పెద్దలు తనకెందుకు చెప్తారని బాలినేని పెదవి విరిచారు. గత ప్రభుత్వం 25 సంవత్సరాల పాటు 1.05, 825 కోట్ల విలువైన 7వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రానికి వచ్చే లాభ నష్టాలు బేరీజు వేయకుండానే స్వలాభం కోసం ఈ ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సెకీతో ఒప్పందానికి ముందు జగన్ సర్కారు ఎవరితోనూ ఏమి చర్చించలేదని, ఎలాంటి కసరత్తు చేయలేదని దీనిని బట్టి స్పష్టమవుతుంది. జగన్ కోసం జగన్ వల్ల జగన్ చేత అన్నట్టుగా పూర్తిగా ఆయన కనుసన్నల్లో మంత్రి మండలిలో నెంబరు 2 గా వ్యవహరించిన పెద్దమంత్రి మార్గదర్శకత్వంలో ఒప్పందం జరిగినట్లు సమాచారం. సెకీతో కరెంటు కొనుగోలు ఒప్పందంపై 2021నవంబర్ 7న అప్పటి ఇంధన కార్యదర్శి శ్రీకాంత్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సెకీతో ఒప్పందంతో అప్పటికే వెల్లువెత్తుతున్న తీవ్ర విమర్శలపై వివరణ ఇస్తూ ఒప్పందాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. సెకీ నుండి విద్యుత్ తీసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వానిదేనన్న ఆయన సర్కారు ఆదేశాలే అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్‌టీపీసీ నుంచి యూనిట్ కరెంటు రూ. 1.99పైసలు కొనేందుకు గుజరాత్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తనకు తెలియదన్నారు. సెకీ ప్రతిపాదించిన ధర ఆధారంగా నిర్ణయం తీసుకున్నామన్నారు.

# 15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా

## బెంగాల్‌లో టిఎంసి అభ్యర్థుల గెలుపు - పంజాబ్‌లో మెజార్టీ ఆప్‌దే

**న్యూఢిల్లీ,నవంబరు 23:** మహారాష్ట్ర,ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీయే మెజార్టీస్థానాలు దక్కించుకుంది. అస్సాం, బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో మెజార్టీస్థానాలు ఎన్డీయే గెలుచుకోగా బెంగాఇల్‌లోమాత్రం ఆరుస్థానాలను టిఎంసి సాధించింది. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల తీరునుచూస్తే అస్సాంలో ఐదు స్థానాలకు ఐదింటినీ ఎన్డీయేక ఐవసంచేసుకుంది. సమగరిలో పోటీ ఇచ్చినాకాంగ్రెస్ ఓటమి తప్పలేదు. బీహార్‌లో నాలుగుస్థానాలను ఎన్డీయే గెలుచు కుంది. రెండుస్థానాల్లో బిజెపి అభ్యర్థులు, హిందూస్థానీ ఆవామి మోర్చా, జెడియులు ఒక్కో స్థానం గెలిచాయి. ప్రశాంత్‌కిశోర్‌తరపున అభ్యర్థులను పోటీకి దించినా ఒక్కరు కూడా విజయం సాధించలేదు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో ఒకస్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సునీల్ కుమార్‌సోనీ విజయం సాధించారు. గుజరాత్‌లో వావ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన పోలింగ్‌లో బిజెపి అభ్యర్థిఠాకూర్ స్వరూప్‌జీ సర్దార్జీ గెలిచారు. కర్ణాటకలో మొత్తం కాంగ్రెస్‌కైవసం చేసుకుంది. చెన్నపట్నాలో జెడిఎస్‌నేత కేంద్రమంత్రి కుమారస్వామి తనయుడు నిఖిల్ ఓటమి చవిచూసారు.

24-11P g7exHMNWJQE1111111.qxd:24-11P g7exHMNWJQE.qxd 01/01/01 10:25 AM Page 1




శనివారం ఫారెస్టు సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్

## అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి పరుస్తాం

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరిని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి పరుస్తామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో, అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన, భూమి పూజ చేసి, రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి ఈ ప్రాంతవాసులకు ప్రసాదించిన ప్రకృతి సంపద అని కొనియాడారు. ప్రకృతి సంపదకు భంగం వాటిల్లకుండా ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతగిరిని రూ.300 కోట్లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి రెండు విదేశీ కంపెనీలు ఇచ్చిన ప్రెజెంటేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను చూశామని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతగిరిలో అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనంతగిరి గుట్టపై మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని భావించిందని, దానివల్ల ఇక్కడ పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయనే ఉద్దేశంతో మెడికల్ కాలేజీని వికారాబాద్ పట్టణ సమీపంలో మేకల గండిలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మినార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## ఉద్యోగుల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం ప్రత్యేకదృష్టి: మంత్రి సీతక్క

**ములుగు, నవంబరు 23 ప్రభాతవార్త:** సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం, ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ అక్కేశ్వర్ రావు (గ్రంథాలయ) చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యధిక స్థాయి లో క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం నాకు ఎంతో సంతోషకరమన్నారు. ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరఫున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్ మరియు ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని త్వరలోనే అవి అమల్లోకి వస్తాయని అన్నారు. ఏ నిర్ణయాలు తీసుకున్నా ఉద్యోగుల ఆరోగ్యాన్ని మించిన అంశం మరేదీ లేదనే ఉద్దేశం తో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా ములుగు జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనుండి బయటపడవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అంగన్వాడీ టీచర్ ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా అందించాలని ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారని, జిల్లాలో అన్ని మండలాల వారు లబ్ధి పొందేలా ఈ కార్యక్రమం 2 రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, రేపు ఐటిడిఏ గిరిజన భవన్, ఏటూర్ నాగారం లో ఆ సమీప మండలాల అంగన్వాడీ టీచర్లు,ఆయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు మాట్లాడుతూ సమాజంలో మా వంతు భాద్యతగా ఈ ప్రమాదం నుండి మహిళలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎంతో కృషి చేస్తున్న మా అంగన్వాడీ టీచర్లు ఆయాలను ప్రత్యేకంగా గుర్తించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కె. శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ మా అంగన్వాడీ టీచర్లు ఆయాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తో మాతృ హృదయంతో స్పందించి ఇంతగొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రివర్యులు సీతక్క గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ దమ్మ శ్రీకాంత్, బీ హైసియా అధ్యక్షులు ప్రశాంత్ నందెల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


శనివారం ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

## చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

-వర్సిటీలో న్యాయ సహాయ కేంద్రం ఏర్పాటు హర్షణీయం

-రెక్టార్ ఆచార్య రత్న శీలామణి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 23,ప్రభాతవార్త :** దేశంలో స్త్రీపురుషులు సమానమే అన్నప్పటికీ భారతదేశంలో ఇప్పటికీ మహిళని ద్వితీయశ్రేణి పౌరునిగా గుర్తిస్తున్నారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య కె.రత్నశీల మణి అన్నారు. శనివారం ఎఎన్‌యులోని పిజి డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్కూల్‌ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగాలు సంయుక్తంగా లీగల్ ఎయిడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రెక్టార్ రత్నశీల మణి హాజరై ప్రసంగించారు. న్యాయవిభాగాలు అభ్యసిస్తున్న వారిలో అధికశాతం మంది బాధితులు,అణగారిన వర్గాల ప్రజలు ఉండడం బాధాకర మన్నారు..భారతదేశం ఖర్చులసిద్ధాంతాన్ని ఆచరిస్తుండడంతో ప్రజలు తమ హక్కులను గుర్తించడంలో వెనుకబడ్డారన్నారు.రాజ్యాంగం కల్పించిన ఉచిత న్యాయసహాయం ప్రతి పౌరుడికి అందుబాటులో ఉందన్న విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ న్యాయపోరాటం చేయడం ద్వారి తమ హక్కులను కాపాడుకోవాలని ఆమె పేర్కొన్నారు.గౌరవాతిథిగా హాజరైన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం అంతట జీవవైవిధ్య చట్టాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని,వ్యక్తుల హక్కులను కాపాడేందుకు వర్సిటీ యంత్రాంగం శాయశక్తుల కృషిచేస్తుందన్నారు.వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ అండ్ లా ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ న్యాయసలహాలు ఈ రోజున అంగడి సరుకుల్లా గా మారిపోయాయన్నారు. గుంటూరు ఫ్యామిలీ కోర్టు,12వ అదనపు జిల్లా,సెషన్స్ జడ్జి జి.చక్రపాణి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,వేదింపుల గురించి సంబంధిత చట్టంలోని సెక్షన్ 3నుంచి 5ఎ కింద అనేక నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ కార్యదర్శి ,సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి లీలావతి మాట్లాడుతూ తరతరాలు కేసులతో సమయాన్ని, ధనాన్ని వృదా చేసుకోవడం కంటే రాజీ పెట్టుకోవడం ద్వారా ఇరుపార్టీలు ఆనంతం పొందవచ్చని పేర్కొన్నారు.న్యాయ విభాగాధిపతి ఆచార్య లక్కిరాజు జయశ్రీ మాట్లాడుతూ ఈ విభాగంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన న్యాయసేవా కేంద్రం మధ్యలో కొన్ని కారణాల వల్ల నిలిచిపోవడంతో తిరిగి పునరుద్దరణ చేయడం ద్వారా అనేకమంది ఉద్యోగులకు విద్యార్థులకు ఈ కేంద్రం పలు విధాలుగా సహాయపడుతుందని వివరించారు. అనంతరం న్యాయమూర్తులను వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవిభాగపు అధ్యాపకులు డాక్టర్‌నూతక్కి సతీష్,డాక్టర్ పివి రమణ,డాక్టర్ వైఎస్‌వి కిషోర్ కుమార్,డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ జి.సతీష్‌కుమార్, డాక్టర్‌జ్యోతి సంపూర్ణ, చెన్నారావు పాల్గొన్నారు.


శనివారం షాద్‌నగర్‌లోని ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపి డికె అరుణ

## మత కల్లోలాలు సృష్టించేందుకు కుట్ర

### మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ షాద్‌నగర్ ఘటనపై ఆందోళన

**షాద్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త :** హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నాయని, కొందరు దుండగులు విగ్రహాలను ధ్వంసం చేసి వికృతానందం పొందుతున్నారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలో గల పురాతన శివాలయంలో శివలింగం అపహరణ, ఇతర విగ్రహాల ధ్వంసం ఘటనపై ఎంపీ తీవ్రంగా స్పందించారు. ఆలయాన్ని పరిశీలించిన ఎంపీ స్థానికులను ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలపై కుట్రపూరితంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. జానంపేటదేవాలయంలో మాయమైన శివలింగం ఏమైంది, ఈకుట్ర ఎవరు చేశారు అనే కోణంలో పోలీసులు ఇంకా దర్యాప్తు చేయకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎంపీ డీకే అరుణ వెంట బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ల వెంకటేష్, కాసోజు శివ, ఆకుల ప్రదీప్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట అర్బన్ సిఐ పి రమేష్‌ను అభినందించిన పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణ సిఐ పి రమేష్‌ను పల్నాడు జిల్లా ఎస్పి అభినందించారు. శనివారం ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాలు, బైక్ దొంగతనాలు గురించి ప్రత్యేక బృందాలను ఆయా డిఎస్‌పిల ఆధ్వర్యంలో నియమించడం జరిగిందన్నారు. చిలకలూరిపేట పట్టణ పోలీసులు ఎంతో చాకచక్యంగా షేక్ సుభాని అనే వ్యక్తిని ఆరెస్ట్ చేయడం ద్వారా జిల్లాలో జరుగుతున్న దొంగతనాలకు సంబందించి మరి కొంతమంది దొంగలను అరెస్ట్ చేసి షుమారు 40లక్షల విలువైన బంగారం, వెండి, బైక్‌లను స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ పి రమేష్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## అలరించిన హరినామ సంకీర్తనలు

**తెనాలి టౌన్, నవంబరు 23 (ప్రభాతవార్త) :** కార్తీక మాస ప్రాధాన్యత క్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ నిర్వహణలో స్థానిక నెహ్రూరోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం రాత్రి హరినామ సంకీర్తన బృందం సంకీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంగీతనా గురువు పెరవలి వంశీకృష్ణ ఆధ్వర్యంలో శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు అలరించాయి. ఈ విశేషమైన రెండు సంకీర్తన కార్యక్రమంలో రాజేశ్వరి, అందేబాల చంద్రమౌళి, తన్మయి, మాదల నాగల అర్చన, కొత్త మాస పుష్పలత, శర్వాణి, విష్ణుప్రియ, తదితర భక్తులు పాల్గొన్నారు.




# టిశాట్‌ను సందర్శించిన మహేష్ కుమార్ గౌడ్

## ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం ఉంటుందని హామీ

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి (ఎమ్మెల్సీ) సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ శనివారం టిసాట్ (తెలంగాణ శాటిలైట్ స్కిల్ అండ్ అకడమిక్స్)ను సందర్శించారు. టి సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు మహేష్ కుమార్‌గౌడ్ టిసాట్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సీఈవోని అభినందించారు. తొలిసారి టి సాట్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షులు కార్యాలయంలోని వివిధ విభాగాలను సీఈవోతో కలిసి పరిశీలించారు. టిసాట్ పనితీరుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా టిసాట్ నిలవాలని పీసీసీ ప్రెసిడెంట్ ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగా అవసరమై సహకారాన్ని అందించేందుకు సహకరి స్తానని మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. అనంతరం మహేష్‌కుమార్ గౌడ్‌ను సీఈవో వేణుగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు.



## కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు, సిఎంకు సంబంధంలేదు

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు సిఎం రేవంత్‌రెడ్డికి ఎలాంటి సంబంధంలేదని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటనలో తెలిపారు. నేను స్వయంగా కొండారెడ్డిపల్లికి వెళ్లి రాత్రి అక్కడ బసచేసి విషయాలు గ్రామస్తులతో చర్చించానని ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ ఇంటికి రోడ్ లేకుండా చేసారని ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవం అని ఆయన అన్నారు. గ్రామస్తుల కోరికమేరకు ప్రభుత్వ స్థలంలో పశువుల ఆసుపత్రి నిర్మించారని ఆయన తెలిపారు.

ఆయన ఇంటికి దారి కూడా వదిలేశారని అయినా కూడా వివాదం లేపుతున్నారని కెటిఆర్ అదే ఆరోపణలు చేడయం విడ్డూరం అని ఆయన అన్నారు. కొండారెడ్డి పల్లి సర్పంచ్ ఇంటికి దారిలేదని కెటిఆర్ నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధం అని సవాల్ విసిరారు. నేను ఆయన ఇంటికి దారి ఉందని చూపితే కెటిఆర్ శిక్షకు సిద్ధమా అని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధికోసం అబద్దాలు ప్రచారం చేస్తు న్నారని ఆరోపించారు.

వాస్తవాలు తెలుసుకో కుం డా ఆరోపణలు చేస్తున్న కెటిఆర్‌కు ప్రజలు బుద్ధి చెబతారుఅని ఆయన హెచ్చరించారు.రాజకీయ లబ్ధి కోసం అసత్యప్రచారాలు చేయడం కెటిఆర్ మానుకోవాలని హితవు చెప్పారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం హర్షణీయం : బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి

**చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త:** మహారాష్ట్రలో జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి 225 సీట్లతో అత్యంత భారీ మెజారిటీతో గెలవడం హర్షణీయమని చిలకలూరిపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో దేశంలో ప్రతి రాష్ట్రంలోభారతీయ జనతా పార్టీదే గెలుపు అని ఆశాభావాన్ని జయరామిరెడ్డి వ్యక్తం చేశారు.

## రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం


**బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త:** రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర గ్రామీణాధికారి,కమ్యూనికేషన్ శాఖ సహాయక మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.శనివారం గుంటూరులో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామపంచాయితీ ఖాతాలలో జమ చేయటం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధి కుంటిపడేలా చేసిందన్నారు.అన్ని గ్రామాల అబివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.రైతుల వద్ద ఉన్న పత్తిని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసి పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.తేమ శాతం వలన ధాన్యం రైతులకు ఇబ్బందులు లేకుండా సాధ్యమైనంత వరకు కోనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెన్రీక్రిస్టినా బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖార్ జైన్,జడ్పిసిఈవో జ్యోతి బసు,ఉమ్మడి గుంటూరు జిల్లా వివిధ శాఖల అధికారులు,శాసనసభ్యులు,మంత్రులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మరుగుదొడ్డి తప్పని సరిగా ఉండాలి : ఈవో పిఆర్‌డి భార్గవ్

**కొల్లిపర, నవంబరు 23 (ప్రభాతవార్త) :** ఇంటింటికి మరుగుదొడ్డి తప్పని సరిగా ఉండాలని లేని పక్షంలో వెంటనే దరఖాస్తు చేసుకుంటే



మంజూరు చేస్తామని ఈవోపిఆర్‌డి భార్గవ్ అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ పంచాయితీ కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారులు, లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12వేలు ఇస్తామని తెలియజేశారు. బహిరంగ మల విసర్జన చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సమావేశంలో మండల కో ఆర్డినేటర్ మర్రిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి అలంకనంద, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు ప్రభావంతో మహారాష్ట్రలో బిజెపి గెలుపు

## ప్రియాంక చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త:** మహారాష్ట్రలో డబ్బు ప్రభావంతో బీజేపీ గెలిచిందని ఇది మోడీ అమిత్‌షా గెలుపు కాదని అదానీ అంబానీ గెలుపని మాజీ ఎంపి హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో వయనాడ్ లో ప్రియాంకా గాంధీ అత్యధిక మెజార్టీ తో గెలిచిన సందర్భంగా ఆమె చిత్రపటానికి వి. హనుమంతరావు క్షీరాభిషేకం చేసి విజయోత్సవం నిర్వహించారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రియాంకా గాంధీ వయనాడ్ ఉపఎన్నికల్లో నాలుగు లక్షల మెజారిటీ తో గెలిచి ఇందిరా గాంధీ మనుమరాలుగా చరిత్ర సృష్టించింది అన్నారు. అక్కా, తమ్ముడు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస పార్టీనుంచి 16మంది ఎమ్మెల్యేలు గెలిచిన ప్పటికి ప్రియాంక విజయంతో యావత్ భారత దేశంలో ప్రియాంక గాంధీ తిరిగితే కాంగ్రెస్ అధికా రంలోకి వస్తదనే నమ్మకం ప్రజలలో కలిగింది. ప్రజలు కాంగ్రెస్‌ను ప్రియాంకను ఆదరిస్తున్నారు. ప్రియాంక గాంధీ వయానాడ్ లో అత్యధిక, రికార్డ్ స్థాయి మెజారిటీ తో విజయం సాధించడం పట్ల వి.హెచ్ హర్షం వ్యక్తం చేసినారు.మొదటిసారి చట్ట సభలలో అడుగుపెడుతున్న ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు వి.హనుమంతరావు తెలిపారు. ప్రియాంక గాంధీకి మంచి రాజకీయ భవి ష్యత్ ఉన్న నేత అని ఆమె మరిన్ని ఉన్నత పద వులు పొందాలని వి హెచ్ అన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో మోడీ అమిత్‌షాలు గెలవలేదని ఆదాని, అంబానీలు వారి డబ్బులు గెలిచాయని అన్నారు.




## గొప్ప స్వాతంత్ర్య ఉద్యమ గిరిజన నాయకుడు శ్రీబిర్సా

**కర్లపాలెం,నవంబర్23,ప్రభాతవార్త:** భారతదేశం కోసం పోరాటం చేసిన మహనీయులలో శ్రీబిర్సా ఒకరని కర్లపాలెం ఎంపిడివో ఏ శ్రీనివాసరావు అన్నారు.శనివారం కర్లపాలెం ప్రాధమిక పాఠశాలలో బిర్సా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అధ్యక్షత వహించగా ఎంపిడివో శ్రీనివాసరావు ఎంఈవో మనోరంజని ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్సా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల్లో ఆయన ఒకరని గొప్ప గిరిజన నాయకుడిని కొనియాడారు.ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ పాఠశాల విద్య ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈకార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

## ధూళిపాళ్ళ గ్రామంలో తెదేపా సభ్యత్వ నమోదు

**నత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ధూళిపాళ్ళ గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు శనివారం సభ్యత్వ నమోదును గుంటూరు నగర మాజీ మేయర్, యువ నాయకులు కన్నా నాగరాజు నిర్వహించారు. మండల, గ్రామ పార్టీ నాయకులతో కలిసి ఆయన సభ్యత్వాలను చేయించారు. రూ.100లతో పార్టీ సభ్యత్వం తీసుకొని రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబసభ్యులకు విద్య, వైద్య సహాయాన్ని పొందవచ్చని ఈ సందర్భంగా కన్నా నాగరాజు తెలియజేశారు.

## శాసనమండలి ఎన్నికల ఓటర్ల జాబిత ప్రచురణ

**బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త:** శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ ప్రచురణ చేశారు.శనివారం స్థానిక కలక్టరేట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు పరిధిలో బాపట్ల జిల్లాకు చెందిన 12మండలాల నుండి 20,387ఓట్లు నమోదు అయ్యాయన్నారు.అందులో 12833పురుష ఓట్లు ఉండగా,7500మంది మహిళా ఓటర్లు ఇతరులు మరో4గురు ఉన్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు నమోదు చేసిన ఓటర్లంతా లిస్ట్‌లో పేర్లును తెలుసుకోవచ్చునని అన్నారు.ప్రతి ఒక్కరూ శాసనమండలి ఎన్నికలకు నమోదు చేసుకున్న ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నీలోఫర్‌లో పసికందు అపహరణ

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి),నవంబరు 23ప్రభాతవార్త:** వైద్యంకోసం పసికందుతో నీలోఫర్ ఆసుపత్రి వస్తే ఒగుర్తు తెలియని మహిళ వైద్యం చేయిస్తానని నమ్మించి తీసుకుని ఉడాయించిన సంఘటన శనివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం జహీరాబాద్ ప్రాంతానికి చెందిన హసినా బేగం, గఫార్ దంపతులకు నెల రోజుల క్రితం పసికందుకు జన్మనించారు. పసికందు ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేకపోవడంతో అక్కడి వైద్యులు చికిత్స నిమిత్తం నీలోఫర్ తీసుకువెళ్లమని సూచించారు. ఈమేరకు శనివారం బాబును నీలోఫర్‌ఆసుపత్రిలో చూపించేందుకుగాను లైన్‌లో నిల్చుంది. గుర్తుతెలియని మహిళ వారి దగ్గరకు వచ్చి తనకు వైద్యులు పరిచయమని తాను బాబుకు వైద్యసేవలు చేయించుకుని తీసుకుని వస్తానని హాసినాబేగంతోపాటు,తల్లిని నమ్మించింది. ఆ గుర్తు తెలియని మహిళా మాయమాటలు నమ్మి వారు పసికందును ఇచ్చారు.మీరు ఇక్కడనే ఉండండి అని చెప్పి పసికందును తీసుకుని అక్కడ నుంచి వెళ్లిపోయింది.ఎంత సేపటికి ఆ మహిళా రాకపోవడంతో వారు నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయమై ఫిర్యాదు చేశారు. పోలీసులు కిడ్నాప్‌కు గురైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.కాగా బాధితురాలి హాసినా బేగం ఆసుపత్రి సెక్యూర్టీ వైఫల్యం మూలంగానే తమ బాబు అదృశ్యమైనట్లు వాపోయారు.పోలీసులు ఆసుపత్రిలోని సిసి కెమోరాల పుటేజ్‌లతోపాటు బయట పెట్టిన సిసి పుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

24-11pg10.qxd:24-11pg10.qxd 01/01/01 8:20 AM Page 1





## చైనా టూర్‌లో భారత్ జోడీ అదుర్స్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత పాల్గొంటున్న తొలి టోర్నమెంట్‌లో భారత్ స్టార్స్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ అదరగొడుతోంది. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఈ జంట దూసుకెళుతోంది. ప్రపంచ మూడో ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన కిమ్ అస్‌ట్రుప్-అండెర్స్ ర్యాగ్ రస్ముసేన్‌తో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ 21-16, 21-19తో గెలిచింది. 47 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ తొలి గేమ్‌లో స్పష్టమైన ఆధిపత్యం కనపరిచింది. ఒక్కసారి కూడా స్కోరును సమం కానివ్వలేదు. రెండో గేమ్‌లో మాత్రం గట్టిపోటీనే ఎదురైంది. డెన్మార్క్ జంట తీవ్రంగా పోరాడటంతో పలు మార్లు స్కోరు సమమైంది. చివర్లో స్కోరు 19-19 వద్ద సమంగా ఉన్నప్పుడు భారత్ జోడీ వరుసగా 2పాయింట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది.అలాగే పురుషుల సింగిల్స్ విభాగంలో భారతన నవంబర్ వన్ లక్ష్య సేన్‌కు నిరాశ ఎదురైంది ప్రపంచ 3వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన అండెర్స్ అంటోన్సన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 15-21తో ఓడిపోయాడు. 53 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్ తొలి గేమ్‌లో మూడుసార్లు ఆధిక్యంలోకి వెళ్లి దానిని వృథా చేసుకున్నాడు. రెండో గేమ్‌లో మాత్రం అంటోన్సన్‌దే పై చేయిగా నిలిచింది.

## ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ గెలుపు

### 179 పరుగుల భారీ తేడాతో మేఘాలయ ఓటమి

**ఢిల్లీ:** దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు మేఘాలయను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో భారీగా 179 పరుగుల తేడాతో హైదరాబాద్ జట్టు గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ తిలక్ వర్మ మరో అరుదైన ఘనత సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో ప్రత్యర్థి జట్టు మేఘాలయపై రెచ్చిపోయాడు. ఇటీవలె దక్షిణాఫ్రికా రెండు సెంచరీలు బాదిన అతడు మరో శతకం చేశాడు. దీంతో టీ20ల్లో వరుసగా మూడు సెంచరీలు సాధించిన తొలి బ్యాటర్‌గా తిలక్ రికార్డు సృష్టించాడు. హైదరాబాద్ కెప్టెన్‌గా బరిలోకి దిగిన అతడు ప్రత్యర్థి జట్టు మేఘాలయపై 67 బంతుల్లోనే 14 ఫోర్లు, 10 సిక్స్‌లతో 151 పరుగులు సాధించాడు. ఈ టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోరర్ శ్రేయస్ అయ్యర్ 147 పరుగులను తిలక్ అధిగమించాడు. టీ20 ల్లో 150+ స్కోరు చేసిన తొలి భారత్ బ్యాటర్‌గానూ నిలిచాడు. తిలక్ వర్మ రాణించడంతో హైదరాబాద్ జట్టు 4 వికెట్లు నష్టానికి 248 పరుగులు చేసింది. మరో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 55 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించాడు. రాహుల్ బుద్ధి 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. అనంతరం లక్ష్య ఛేదనలో మేఘాలయ 69 పరుగులకే కుప్పకూలింది. అనికేత్‌రెడ్డి 4/11, తన్మయ్ త్యాగరాజన్ 3/15 దెబ్బకు కుదేలైంది. దీంతో హైదరాబాద్ 179 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.







## ఐసిసి టోర్నమెంట్‌కు నో

### పాక్ పర్యటనకు భారత్ వ్యతిరేకత

### ఇతర దేశాల్లో ఆటకై గతంలోనూ పలు టీమ్స్ నిరాకరణ

**ఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహించే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ పాల్గొనే విషయమై ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. అయితే పాక్‌లో పర్యటించేందుకు భారత్ ఇప్పటికే నో చెప్పింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే వివిధ టోర్నమెంట్లలో ఆయా దేశాల్లో పర్యటించేందుకు గతంలోనూ పలు క్రికెట్ జట్లు నో చెప్పాయి. ఐసీసీ టోర్నమెంట్ల నిర్వహణ బాధ్యతలు సభ్య దేశాలకు ర్యాండమ్‌గా వస్తాయి. ఇలా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ టోర్నీ కోసం ఇండియన్ క్రికెట్ టీమ్‌ను పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించింది. ఇక వివిధ సందర్భాల్లో ఇలా మరో దేశంలో ఐసీసీ టోర్నమెంట్ ఆడేందుకు గతంలో కూడా చాలా దేశాల జట్లు నిరాకరించాయి. ఐసీసీ వన్డే వరల్డ్ కప్-1996కు భారత్, పాకిస్థాన్, శ్రీలంక ఆతిథ్యమిచ్చాయి. ఇందులో నాలుగు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. ఆస్ట్రేలియా, వెస్టిండీస్, జింబాబ్వే, కెన్యాతో మ్యాచ్‌లు జరగాలి. కానీ టోర్నమెంట్‌కు 14 రోజులు ముందు జనవరి 31న కొలంబోలోని సెంట్రల్ బ్యాంక్‌లో బంబు పేలుడు జరిగింది. భద్రతాకారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్లు శ్రీలంక వెళ్లేందుకు నిరాకరించాయి. అలాగే తమకు మ్యాచ్ పాయింట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. అయితే దీన్ని శ్రీలంక బోర్డు వ్యతిరేకించింది. దీనిపై ఓటింగ్ నిర్వహించగా, ఇందులో ఒకసారి ఐసీసీ, మరోసారి శ్రీలంక నిర్ణయాలకు మద్దతులభించింది. చివరకు రద్దయిన ఈ రెండు జట్ల మ్యాచ్‌లకు మొత్తం 4 పాయింట్లు సాధించిన లంక పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఆస్ట్రేలియాను ఓడించి ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. అలాగే ఐసీసీ వరల్డ్ కప్-2003లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఈ సారి టోర్నీకి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యా సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చాయి. అయితే అప్పట్లో జింబాబ్వేలో రాజకీయ హింస చెలరేగింది. దీంతో హారారేలో ఆడేందుకు ఇంగ్లాండ్ టీమ్ నిరాకరించింది. మ్యాచ్ క్యానిల్స్ అవ్వడంతో నష్టపోయిన జింబాబ్వేకు పూర్తి పాయింట్లు ఇచ్చారు. దీంతో గ్రూప్ దశలో ఆ జట్లు మొత్తం 14 పాయింట్లు సాధించి సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. మరో వైపు ఇంగ్లండ్ జట్లు 12 పాయింట్లు మాత్రమే సాధించి టోర్నీ నుండి ఎలిమినేట్ అయింది.

ఇదే టోర్నమెంట్‌లో భద్రతా కారణాలతో న్యూజిలాండ్ కూడా నైరోబిలో కెన్యాతో మ్యాచ్ ఆడేందుకు నో చెప్పింది. దీంతో ఈ మ్యాచ్‌లో కూడా కెన్యాకు పాయింట్లు దక్కాయి. అయినప్పటికీ న్యూజిలాండ్ సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. ఇక ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2009కు ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చింది. అయితే జింబాబ్వే క్రికెటర్లకు బ్రిటన్ ప్రభుత్వం వీసాలు ఇచ్చేందుకు ఆంక్షలు పెట్టింది. దీంతో ఈ టోర్నీలో ఆడేందుకు జింబాబ్వే నిరాకరించింది.ఫలితంగా ఐర్లాండ్, నెదర్లాండ్స్ తర్వాత మూడవ అసోసియేట్‌దేశంగాఉన్న స్కాట్లాండ్ ఈ టోర్నమెంట్‌కి అర్హత సాధించింది.




## టేబుల్ టెన్నిస్‌లో స్నేహిత్‌కు కాంస్యం

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యుటీటీ) జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ, స్టార్ ప్లేయర్ సురావజ్జుల స్నేహిత్ కాంస్య పతకంతో మెరిశాడు. మోకాలి గాయం నుండి కోలుకుని మెడల్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. గాయం తరువాత బరిలోకి దిగిన తొలి టోర్నీలోనే అతడు సత్తా చాటాడు. హర్యానాలోని పంచకులతో జరిగిన ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్లో స్నేహిత్ 4-11 11-5, 11-7, 8-11, 10-12, 5-12తో పయాన్ జైన్ చేతిలో ఓడి చివరకు కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. తొలి గేమ్‌ను ప్రత్యర్థికి చేజార్చుకున్న స్నేహిత్ వరుసగా రెండు, మూడు గేముల్లో గెలిచి పోటీలోకి వచ్చాడు. అ తర్వాత వరుసగా మూడు గేములు చేజార్చుకుని ఫైనల్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.

## గవాస్కర్ ట్రోఫీలో 218 పరుగుల ఆధిక్యంలో టీమిండియా

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో భారత్ పట్టు బిగిస్తోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 216 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.. తొలి రోజు కెప్టెన్ జస్ప్రిత్ బుమ్రామా నిప్పులు చెలరేగడంతో ఆసిస్‌ను ఆలౌట్ ప్రమాదంలో నెట్టిన టీమిండియా రెండో రోజు సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లు తడబడిన చోట ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 90 పరుగులతో నాటౌట్‌గాను, కేఎల్ రాహుల్ 62 పరుగులతో నాటౌట్‌తో కుమ్మేశారు. ప్రపంచ స్థాయి పేస్ దళాన్ని అలవోకగా ఎదుర్కొన్న ఈ జోడీ అజేయ అర్థ శతకాలతో కంగారూ బౌలర్లను కంగారెత్తించింది. బంతి మరీ బౌన్స్ కాకపోవడంతో నింపాదిగా ఆడుతూ టీమిండియా ఆధిక్యానిన 200 దాటించారు. రెండో రోజు ఆట ముగిసే సరకి భారత్ జట్టు వికెట్ కోల్పోకుండా 172 పరుగులు చేసింది.

దాంతో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా బోణీ కొట్టే దిశగా సాగుతోంది. ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు న్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జస్ప్రిత్ 5/30, హర్షిత్ రానా 3/48ల ధాటకి తొలి సెషన్‌లోనే కుప్పకూలింది. దాంతో టమిండియాకు పరుగుల ఆధిక్యం లభించింది. అయితే ఆస్ట్రేలియా పేసర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఏ పొరపాటు చేయకుండా ఆడారు. ఓపెనర్ యశస్వి, రాహుల్ స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు వీళ్లు అదిరే ఆరంభానిచ్చారు. మొదటి రోజులా పిచ్ అనూహ్యంగా బౌన్స్ కాలేదు. దాంతో నఆస్ట్రేలియా పేస్ దళం ఏ మాత్రం ప్రబావం చూపలేకపోయింఇ. కాసేపు ఓపికగా డిఫెన్స్ ఆడిన ఈ ఇద్దరూ ఆ తర్వాత బ్యాట్ ఝుళిపించారు యశస్వి దూకుడు కనపరిచినా రాహుల్ మాత్రం తొందర పడ లేదు. కంగారూ కెప్టెన్ కమిన్స్ హ్యాహాలను దెబ్బకొడుతూ ఈ ఇద్దరు చకచక సింగిల్స్, డబుల్స్ తీశారు. లియాన్‌ను సైతం సమర్థవంతంగా ఎదుర్కొన్న రాహుల్, యశస్విల జోడీని విడదీసేందుకు కమిన్స్ ఎన్ని ఎత్తులు వేసిన ఫలించ లేదు. వీరిద్దరూ అర్ద శతకాలు బాదడంతో రెండో రోజు ఆట పూర్తియ్యే సరిగి టీమిండియా 218 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.







## అదానీకి తెలిసే జరిగాయని అమెరికా కోర్టులో వాదనలు

**వాషింగ్టన్, నవంబరు 23:** అదానీ లంచాల కుంభకోణంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో అదానీ కంపెనీలో టోటల్ ఎనర్జీ పెట్టుబడుల వ్యవహారంపై కూడా పెద్ద చర్చ కొనసాగుతోంది. గౌతమ్ అదానీసాగర్ అదానీలు భారత దేశంలోని అతిపెద్ద సోలార్‌పార్క్‌లో కొంతభాగాన్ని ఫ్రాన్స్‌కు చెందిన టోటల్ ఎనర్జిస్‌కు విక్రయించిన సంగతి తెలిసిందే. పెట్టుబడుల్లో భాగంగా అదానీకి చెందిన రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలో ఫ్రాన్స్ సంస్థ పెట్టుబడులు పెట్టే సమయానికి అదానీకి అమెరికాలో అనుమానాస్పద లంచాల గురించి దర్యాప్తు జరుగుతున్న సంగతి తెలుసని ప్రాసిక్యూటర్లు వెల్లడించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ చూసిన చట్టపరమైన పత్రాల్లో ఉన్నట్లు వెల్లడించింది. సదరు విదేశీసంస్థ ఖవ్డా సోలార్



వాటాను కొనుగోలు చేసినప్పుడు ఆరోపించిన లంచం, మోసం స్కీమ్‌పై యూఎస్ అధికారులు అదానీలను విచారిస్తున్నారని తమకు తెలుసా అనే దానిపై వివరణ కోసం శుక్రవారం చేసిన అభ్యర్థనకు టోటల్ ఎనర్జీస్ వెంటనే స్పందించ లేదు. సోలార్ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి 2024 మధ్యకాలంలో భారతీయ అధికారులకు వాగ్దానంచేసి, ఆ తర్వాత అక్రమచెల్లింపులు చేశారని, భారతీయ వ్యాపారవేత్త గౌతమ్‌అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీతో పాటు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కి చెందిన మాజీ సీఈవో సహా 8మందిపై యుఎస్ ప్రాసిక్యూటర్లు అభియోగాలుమోపారు. సెప్టెంబర్ 2024లో ఖవ్డా సోలార్ పార్క్‌లో 1.15 గిగావాట్ల సోలార్ ఇన్‌స్టాలేషన్‌లలో 50 వాటా కోసం అదానీ గ్రీన్ ఎనర్జీతో జాయింట్ వెంచర్‌లో టోటల్ ఎనర్జీస్ 444మిలియన్ డాలర్లు చెల్లించింది. వాస్తవానికి ఇది లంచం ఆరోపణలకు కేంద్రంగాఉన్న ప్రాజెక్ట్.అయితే ప్రస్తుతం కొనసాగుతున్న క్రిమినల్‌కేసులో ఫ్రెంచ్ ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ పేరులేదు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై అదానీ గ్రూప్ ఆరోపణలను పూర్తి నిరాధారమైనవిగా పేర్కొంది. నేరారోపణల ప్రకారం ఎఫ్‌బిఐ ప్రత్యేక ఏజెంట్లు అదానీ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ సాగర్‌అదానీకి సెర్చ్‌వారెంట్, గ్రాండ్ జ్యూరీ సబ్ పోనాతో మార్చి 2023లో సేవలందించారు.

## సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్

**కోల్‌కతా, నవంబరు 23:** ఇటీవల కొత్తగా ఈటీఎస్‌ల పెట్టుబడులు ఆకట్టుకుంటున్నాయి. దీంతో యేడాది కాలంగా ఇటిఎఫ్ నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) విలువ నాలుగు రెట్లు ఎగిసింది. వెరసి గత నెల వెండి ఇటిఎఫ్‌ల ఏయూఎం రూ. 12,331 కోట్లను తాకింది. 2023 అక్టోబర్‌లో ఈ విలువ కేవలం రూ.2,845 కోట్లుగా నమోదైంది. ఇన్వెస్టర్లు సిల్వర్‌ను దేశీయంగా పెరుగుదలతో పాటు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులకు హెడ్జింగ్‌గా భావించడం ఇందుకు జతకలిసినట్లు రేటింగ్ సంస్థ పేర్కొంది. ఈ వివరాల ప్రకారం, సిల్వర్ ఇటిఎఫ్‌లకు 2022లో తెరతీశారు. వీటి అందుబాటు, పారదర్శకతల కారణంగా రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి వీటికి డిమాండ్ పెరుగుతోంది. దీంతో సిల్వర్ ఇటిఎఫ్ ఫోలియోల సంఖ్య 215 శాతం జంప్ చేసి 4:47 లక్షలకు చేరింది. 2023 అక్టోబర్‌లో ఇది 1.42 లక్షలు మాత్రమే. ఈ కాలంలో నికర పెట్టుబడులు 24శాతం ఎగశాయి. రూ.643 కోట్లను చేరాయి. మరోపక్క మార్కెట్లో 2023 ఏప్రిల్‌లో 8 వెండి ఇటిఎఫ్‌లు నమోదుకాగా, 2024 ఆగస్టు 12కు పెరిగిన ఇక్రా అనలిటిక్స్ మార్కెట్ డేటా హెడ్, సీనియర్ వీపీ అశ్వినీ కుమార్ వెల్లడించారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులు కొనసాగుతుండడంతో సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్ కొనసాగుతున్నట్లు కుమార్



అంచనావేశారు. సులభంగా స్టోర్ చేయగలగడం, తగినంత లిక్విడిటీ, చౌక వ్యయాలు వంటి అంశాలు సిల్వర్ ఇటిఎఫ్‌లకు ఆకర్షణను పెంచుతున్నాయి. ఫిజికల్ కొనుగోళ్లకు జీఎస్టీ వర్తించే సంగతి తెలిసిందే. స్టాక్ ఎక్స్‌చేంజీలలో లిస్ట్ కావడంతో పెట్టుబడులకు లిక్విడిటీ కూడా ఉంటుంది. యూనిట్ల రూపంలో సులభంగా లావాదేవీలు చేపట్టవచ్చని కుమార్ తెలియజేశారు. ఇతరత్రా పెట్టుబడులు ఉత్తమ రిటర్నులను కూడా అందజేస్తాయి. నెలరోజుల్లో 7.6శాతం, 3నెలల్లో 16 శాతం, 6 నెలలు పరిగణిస్తే 20.25 శాతం సగటున రాబడినిచ్చాయి. ఏడాది కాలాన్ని తీసుకుంటే 32.5 శాతం రిటర్నులు అందించాయి. ఇదేకాలంలో గోల్డ్‌ఇటిఎఫ్ రాబడులతో తరచుగా ఇవి అధికం కావడం విశేషం.

## స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం..

**ముంబై, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపిస్తాయా లేదా, చూపిస్తే వచ్చే సోమవారం స్టాక్‌మార్కెట్ తీరు ఎలా ఉంటుంది. గతంలో ఎలా ఉందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం తగ్గుతుందా, పెరగనుందా.. ఈ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్‌లో చాలా సర్వేలు బీజేపీ నేతృత్వంలోని కూటమి గెలుస్తుందని చెప్పాయి. ఈ క్రమంలో వెలువడిన ఫలితాలలో బీజేపీకూటమి మెజారిటీ 145 స్థానాల కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే ఈ ఎన్నికల ఫలితాల ప్రభావం వచ్చే సోమవారం స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపుతుందా.. చూపితే ఎలా ఉంటుందనే వివరాలను ఇక్కడ తెలుసుకుందాం. దీనికి ముందు పలు ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ కూటమి గెలుస్తుందని చెప్పడంతో శుక్రవారం స్టాక్‌మార్కెట్లు పుంజు కున్నాయి. స్టాక్ మార్కెట్లు 7వారాల క్షీణత తర్వాత అద్భుతమైన పునరాగమనం చేశాయి. దీనికి ముందు అదానీ లంచం కేసు కూడా స్టాక్‌మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ నేతృత్వంలోని మహాకూటమి విజయం సాధిస్తే స్టాక్‌మార్కెట్లు ఇంకా పుంజుకుంటాయని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. కానీ మరికొంతమంది మాత్రం తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీలో హంగ్ ఏర్పడే అవకాశం ఉంటే స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకులకు లోను కావచ్చని నిపుణులు చెబుతున్నారు. బీజేపీ విజయం మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరుస్తుందని అంటున్నారు. మరి కొంత మంది మాత్రం స్టాక్ మార్కెట్ ప్రభావాన్ని అతిగా అంచనా వేయవద్దని హెచ్చరిస్తున్నారు. అయితే గతంలో ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్లు ఎలా ప్రభావితం అయ్యాయనే విశేషాలను కూడా ఇప్పుడు చుద్దాం. గతంలో స్టాక్ మార్కెట్ తీరు మహారాష్ట్ర ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్ పనితీరు గతంలో ఎలా ఉందంటే, 2004-2009 సమయంలో నిఫ్టీ 165.43 స్థాయికి చేరుకుంది. (2009-2014)లో 53, (2014-2019)లో 45.31, (2019-2024)లో 119.85 పెరిగింది. ఇదే సమయంలో సెన్సెక్స్ 197.04, 59.75, 45.44, 93.62 వృద్ధి చెందింది. ఇది ఆర్థిక వృద్ధి, సంక్షోభాల నుంచి కోలుకోవడం, కోవిడ్19 వంటి సవాళ్ల సమయంలో హెచ్చుతగ్గులకు లోనైంది.



## వచ్చే యేడాది నుంచే టెలికం కొత్త రూల్స్


**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రభుత్వం టెలికాం నిబంధనలను ఎప్పటికప్పుడు మారుస్తుంది. టెలికాం చట్టంలో కొన్ని కొత్త నిబంధనలు చోటు చేసుకున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ సహా దేశంలోని అన్ని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లను ప్రభావితం చేసే ఒక ప్రధాన నియమమార్పు జనవరి 1, 2025 నుండి అమలులోకి రాబోతోంది. రైట్‌ఆఫ్ వే పర్మిట్ రూల్ జనవరి1 నుంచి అమలులోకి వస్తుంది. అన్ని రాష్ట్రాలు దీనిని అనుసరించాలని ఆదేశించింది. ఆప్టికల్ ఫైబర్ లైన్లు, టెలికాం టవర్ల సంస్థాపనను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) సెక్రటరీ నీరజ్ మిట్టల్ ఒక లేఖలో, రో పాలసీలలో రాబోయే మార్పుల గురించి సంబంధిత అధికారులకు తెలియ జేయాలని రాష్ట్రాలను కోరారు. కొత్తఆర్‌ఒడబ్ల్యూ నియమాలు దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని పెంచుతాయని, భారతదేశం అంతటా 5జి టెక్నాలజీని వేగంగా రోల్ అవుట్ చేయడానికి కూడా దోహద పడుతుందని మిట్టల్ చెప్పారు. నవంబర్ 30లోగా సమాధానం ఇవ్వాలి. ఇది ఆప్టికల్ ఫైబర్, టెలికాం టవర్లను ఏర్పాటు చేయడంలో వేగవంతం చేయనుంది. టెలికాం ఆపరేటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కూడా దీని నుండి చాలా సహాయం పొందబోతున్నారు. ఈ విషయమై అన్ని రాష్ట్రాల కార్యదర్శులకు డీఓటీ సెక్రటరీ నీరజ్ మిట్టల్ లేఖ రాశారు. నవంబరు 30 లోగా ప్రతి ఒక్కరూ భరోసా కల్పించాలని. జనవరి 1 నుంచి రో పోర్టల్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని తెలిపారు.కొత్త రూల్ జనవరి 2025 నుండి అమలులోకి రావాలని, ప్రస్తుతం ఉన్న రో రూల్ ఇక్కడితో ఆగాలని లేఖలో పేర్కొన్నారు. అంటే ఇప్పుడు కొత్త రూల్ అమల్లోకి రానుంది. కొత్త రూల్ వచ్చిన తర్వాత, రాష్ట్రాలకు మరింత అధికారం ఇవ్వనుంది. తద్వారా ఈ విషయంపై అధికారానికి స్పష్టత ఇవ్వవచ్చు. రో రూల్ అంటే ఏమిటి? ఆర్‌ఒడబ్ల్యూ నియమం అనేది ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తిపై మొబైల్ టవర్లు, ఇతర టెలికాం స్థాపన కోసం ప్రమాణాలను తప్పనిసరి చేసే సూచనల సమితి. ప్రజా భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తుంది. అందుకే ఈ నియమాన్ని ఆస్తి యజమానులు, టెలికాం ప్రొవైడర్లు ఇద్దరూ తప్పనిసరిగా అనుసరించాలి. ప్రాపర్టీ యజమానులు, టెలికాం ప్రొవైడర్లు రో నియమాలను మాత్రమే అనుసరిస్తారు. ఎందుకంటే దీని కింద ప్రజల భద్రత, పారదర్శకతకు చాలా ప్రాముఖ్యతఇస్తుంది. జనవరి1, 2025 నుండి కొత్త నియమం రాబోతోంది.



## వాణిజ్యం

## ప్రపంచ కుబేరుడిగా 'మస్క్'

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంలో ఎలాన్ మాస్క్ (ఎలోన్ మస్క్) కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ కారణంగానే ఆయన సంపద కూడా భారీగా పెరుగుతోంది. తాజాగా 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో కనిపిస్తున్నాయి. ఎన్నికల రోజు నుంచి టెస్లా స్టాక్ 40 శాతం పెరగ్గా, శుక్రవారం ఒక్కరోజే 3.8 శాతం పెరిగింది. దీనితో మాస్క్ సంపద 320 బిలియన్ డాలర్ల మార్కును దాటేశారు. ప్రస్తుతం ఆయన 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో ప్రపంచ కుబేరుడిగా చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌తో సన్నిహిత సంబంధాల కారణంగానే మాస్క్ సంపద భారీగా పెరిగినట్లు నిపుణులు వెల్లడిస్తున్నారు. అదేక్రమంలో ట్రంప్ తన కార్యవర్గంలో మసక్కు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇది కూడా ఓ కారణంగా చూస్తున్నారు. ఇక, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మస్క్ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనతో కలిసి ప్రచార వేదికలపై పాటు పెద్ద మొత్తంలో విరాళాలు కూడా ఉన్నాయి. ఎన్నికల్లో ట్రంప్ విజయం



సాధించాక మసక్కు ఆయన కార్యవర్గంలో కీలక బాధ్యతలు అప్పగించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) సంయుక్త సారథులుగా మాస్క్, వివేక్ రామస్వామిలను నియమించారు.

## బిట్‌కాయిన్ ఆల్‌టైమ్ రికార్డు

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం విదితమే. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ విలువ క్రమక్రమంగా పెరుగుతోంది. ఫస్ట్ టైం 99వేల డాలర్లు దాటి రికార్డు సృష్టించింది. త్వరలోనే బిట్‌కాయిన్ విలువ లక్ష డాలర్లకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాగా క్రిప్టో కరెన్సీల విషయంలో ట్రంప్ వైఖరి పాజిటివ్‌గా ఉండొచ్చనే అంచనాలే ఈ కాయిన్ వాల్యూ పెరగడానికి కారణమని విశ్లేషిస్తున్నారు. గత రెండు వారాల్లో బిట్ కాయిన్ విలువ 40శాతం పెరిగింది. 2022లో 17వేల డాలర్లుగా ఉన్న క్రిప్టో కరెన్సీ వాల్యూ ఆ తర్వాత రెండేళ్లలో లక్ష డాలర్ల రికార్డుకు చేరువవ్వడం విశేషం. మరోవైపు మునుపెన్నడూ లేని విధంగా బిట్‌కాయిన్ వాల్యూ పెరగడంతో సెంట్రల్ బ్యాంకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. క్రిప్టో కరెన్సీ విలువ ఇలానే పెరిగితే పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదముందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps